ఆంధ్రప్రభ
Estd. 1938
Journalism first!
తూర్పు గోదావరి
EAST GODAVARI
గురువారం 7, ఫిబ్రవరి 2019
16 పేజీలు



నిపుణులపై వల

- బురద జల్లేందుకు పోటాపోటీ
- సోషల్‌మీడియా వేదికగా ప్రచారాస్త్రాలు
- ఇప్పటికే సై అంటున్న అభ్యర్థులు

(కాకినాడ, ఆంధ్రప్రభ ప్రతినిధి) :

సోషల్ మీడియా నిపుణులకు గిరాకీ పెరిగింది. వీరి కోసం రాజకీయ పార్టీల ప్రతినిధుల్తో పాటు ఎన్నికల్లో పోటీకి ఆసక్తిగా ఉన్న అభ్యర్థులు కూడా వెంపర్లాడుతున్నారు. గతంలో అభ్యర్థులు, పార్టీలు బలమైన పిఆర్‌ఓ వ్యవస్థను ఏర్పాటు చేసుకునేవి. కానీ ఈ సారి అందుకు భిన్నంగా శక్తివంతమైన సోషల్ మీడియా కోసం ఆరాటపడుతున్నాయి. సోషల్ మీడియా ద్వారా నియోజకవర్గాల పరిధిలో వీలైనంత మందికి తమ అభిప్రాయాలు, ఆలోచనలు, ఆకాంక్షల్ని చేరవేయడం ద్వారా వార్ని తమకు అనుకూలంగా తిప్పుకోవచ్చని పోటీదార్లు అభిలషిస్తున్నారు. చివరియత్నంగా ఓట్ల కొనుగోలుయత్నం ఎలాగూ ఉండనే ఉంది. గత సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి జాతీయస్థాయిలో సోషల్ మీడియా ద్వారా ఎక్కువ లబ్ధిపొందింది. అప్పట్నుంచి దేశంలో జరిగిన ప్రతి ఎన్నికలోనూ సోషల్ మీడియా పాత్ర విస్తృతమైంది. 2019సాధారణ ఎన్నికల్లో ఇదే ప్రచారంలో కీలకపాత్ర పోషించనుంది. ఇందుకనుగుణంగా ఇప్పట్నుంచే పార్టీల ప్రతినిధులు సోషల్ మీడియాను అనుసరిస్తున్నారు. ట్విట్టర్, ఫేస్‌బుక్, వాట్సప్, షేర్‌ఇట్ గ్రూప్‌లేర్పాటు చేసుకుంటున్నారు. కొందరైతే ఛాట్ ఇన్‌లో కూడా గ్రూపులు పెట్టేశారు. వీటి నిర్వహణ కోసం సమర్థుల్ని ఎంచుకుంటున్నారు. కొందరైతే ఇప్పటికే హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో సాఫ్ట్‌వేర్ రంగంలో నిపుణులుగా పనిచేసిన వ్యక్తుల్ని జిల్లాకు రప్పిస్తున్నారు. వారి ద్వారా తమకు సంబంధించిన సమాచారాన్ని సూటిగా బలంగా జనం మెదళ్ళలోకి చొప్పించాలన్నది వీరి యత్నం. అలాగే ప్రత్యర్థుల

- మిగతా 2లో..

మరోసారి మీరే రావాలి

- ముత్తాకు వైశ్యుల సంఘీభావం 16

గోదావరిలో ఎన్నికల సమరం

- తూర్పున సినీ రాజకీయం
- కొందరు హిట్టయ్యారు
- ఇంకొందరు ఫ్లాపయ్యారు
- మరికొందరు పోటీపడుతున్నారు 8



జనసేనలోకి విశ్రాంత డిఐజి

(కాకినాడ, ఆంధ్రప్రభ ప్రతినిధి) :

ఏలూరు రేంజ్ విశ్రాంత డిఐజి తంబళ్ళపల్లి రవికుమార్‌మూర్తి బుధవారం పవన్‌కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఆయన్తో పాటు ఆయన సతీమణి రమాదేవి కూడా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ పదవీ విరమణ అనేది ఉద్యోగానికే తప్ప ప్రజాసేవకు కాదన్నారు. నిరంతరం ప్రజాశ్రేయస్సును ఆకాంక్షించే ప వన్ బాటలో నడిచేందుకే పార్టీలో చేరానన్నారు. తన విశ్రాంత జీవితమంతా పవన్ ఆశయ సాధనకే అంకితమని చెప్పారు. బలమైన సిద్ధాంతాల్తో పార్టీని నిర్మించి ప్రజల్లోకొచ్చిన పవన్ భావజాలం తమను ఆకట్టుకుందన్నారు. విజన్ మేనిఫెస్టోలోని అంశాలు బడుగు, బలహీనవర్గాలు, పేదలకు మేలు చేస్తాయన్నారు.

- మిగతా 2లో..

పవన్ వెంట పర్యావరణవేత్త

- జనసేనలో చేరిన పెంటపాటి

(కాకినాడ, ఆంధ్రప్రభ ప్రతినిధి) :

జిల్లాకు చెందిన ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, ఆర్థికవేత్త, పర్యావరణవేత్త పెంటపాటి పుల్లారావు జనసేనలో చేరారు. బుధవారం పార్టీ హైదరాబాద్ కార్యాలయంలో పవన్ సమక్షంలో ఆయన జనసేన తీర్థం పుచ్చుకున్నారు. విదేశాల్లో ఉన్నత విద్యాభ్యాసం చేసిన పుల్లారావు దేశంలో పర్యావరణ పరిరక్షణ కోసం

- మిగతా 2లో..



మొదటిపేజీ తరువాయి..

జనసేనలోకి విశ్రాంత డిఐజి

ఐపిఎస్ అధికారిగా ఎన్నో బాధ్యతలు నిర్వర్తించానన్నారు. ప్రజలకు మరింతమెరుగైన సేవలు చేసేందుకు సిద్ధపడ్డానన్నారు. ఆయన భార్య రమాదేవి మాట్లాడుతూ సమాజం మార్పును కోరుకుంటోంది.. అది జనసేన ద్వారానే సాధ్యమన్నారు. పవన్ ఆదర్శవంతమైన నాయకత్వంలో నిరంతరం పని చేస్తామన్నారు.

బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా దేవాదుల

అమలాపురం, ప్రభ న్యూస్ : బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా అమలాపురం పేరమ్మ అగ్రహారానికి చెందిన దేవాదుల సూర్యానారాయణమూర్తి నియమితులయ్యారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కన్నా లక్ష్మీ నారాయణ ఉత్తర్వుల మేరకు బిజెపి జిల్లా అధ్యక్షులు వై మాలకొం డయ్య ఆధ్వర్యంలో మూర్తికి నియామకపు పత్రాలు అందిస్తున్నారు. మూర్తి పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించి ఆయనకు ఈ పదవి ఇప్పించారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన బిజెపి రాష్ట్ర కిసా న్ మోర్చా అధ్యక్షులు వేటుకూరి సూర్యనారాయణరాజు, అధికార ప్రతి నిధి నల్లా పవన్, బిజెపి జిల్లా అధ్యక్షులు వై మాలకొండయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నేషా హుస్సేన్‌లకు మూర్తి కృతజ్ఞతలు తెలిపారు. ఈయన నియామకం పట్ల ఆకుల వీరబాబు, సంసాని రత్నకుమార్, కాటా బాలయ్య, జంగా రాజేంద్రకుమార్, శొరపల్లి పద్మినీకుమారి, చిట్టూరి రాజేశ్వరి పలువురు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

వేంకన్న హుండీ ఆదాయం రూ.29లక్షలు

ఆత్రేయపురం, ప్రభన్యూస్ : కోనసీమ తిరుమలగా పేరు గాంచిన శ్రీ వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారికి 29లక్షల హుండీ ఆదాయం లభించింది. బుధవారం ఆలయ హుండీల్ని లెక్కించగా 28 రోజులకు గాను 22,18,711లు, అన్న ప్రసాద హుండీ నుండి 7,78,112లు లభించాయి. అలాగే 19 గ్రాముల 280 మిల్లి గ్రాముల బంగారం, 351 గ్రాముల 790 మిల్లీగ్రాములు వెండి వచ్చినది. శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి హుండీలు 84 రోజులకు లెక్కించగా రూ.3,15,852లు వచ్చింది. ఈ కార్యక్రమములో రాజమహేంద్రవరం తనిఖీదారు ఉదయబాబు నాయుడు, అప్పనపల్లి శ్రీబాల బాలాజీ స్వామి వారి దేవస్థానం ఏసీ పి.బాబూరావు,రాజమండ్రి కోటిలింగాల ఆలయం ఈఓ. సిహెచ్ వియస్ సుబ్రహ్మణ్యం ఆలయ చైర్మన్ కరుటూరి నరసింహారావు, ధర్మకర్తలు, గ్రామస్తులు, పోలీసులు, స్థానిక విలేఖరుల పాల్గొన్నట్లు ఏవో ముదునూరు సత్యనారాయణ రాజు తెలిపారు.

టిడిపి సైకిల్ ర్యాలీ



కాట్రేనికోన, ప్రభ న్యూస్ : ప్రధాన మంత్రి మోడీ వ్యవహరిస్తున్న తీరు పట్ల బుధవారం టిడిపి నాయకులు, కార్యకర్తలు బైక్, సైకిల్ ర్యాలీలు నిర్వహించారు. ప్రధాన మంత్రి మోడీ ఇతర పార్టీలపై కక్షసాధింపు ధోరణితో వ్యవహరిస్తున్నారని, ప్రజాస్వామ్యం పెనుప్రమాదంలో పడిపోయిందని జడ్పీటిసి నాగిడి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నడిపల్లి సుబ్బారావు, బందారు ఏసు, జంగా శ్రీనివాసరావు, పిల్లి సురేష్, వాసంశెట్టి రాజేశ్వరరావు, విత్తనాల బుజ్జి, ఏ శ్రీను, దండుప్రోలు సత్యం, సూదా బాబూరావు, ఆకాశం శ్రీను, టివి బాబాయ్ తదితరులు పాల్గొన్నారు.

రాజరాజేశ్వరిస్వామివారి కళ్యాణ మహోత్సవాలు ప్రారంభం

యానాం ప్రభన్యూస్ : స్థానిక శివాలయంలోని రాజరాజేశ్వరి స్వామి వారి ఆలయంలో కళ్యాణ మహోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈకళ్యాణ మహోత్సవాలు ఫిబ్రవరి 24 వతేదీ వరకు జరగనున్నాయి. ఈసందర్భంగా అలయకమిటీ ఆధ్వర్యంలో అర్చకులు స్వామి వారిని ప్రత్యేకంగా అలకరించి విశేష పూజలునిర్వహించారు. సాయంత్రం వంకాయల భీమరాజు కుటుంబసభ్యులు ఉత్సవదారులుగా ఉన్న పుష్పక వాహనంపై స్వామివారిని ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షుడు కాపగంటి ఉమాశంకర్ ఉపాధ్యక్షుడు గంధం శంకరరావు,కార్యదర్శి నాగేశ్వరరావు,కోశాధికారి కాదా వెంకటేశ్వరరావు, మెంబర్ కొంకుపూడి గాంధీతో పాటు ఉత్సవదారులు తదితరులుపాల్గొన్నా రు.

నిపుణులపై వల

వైఫల్యాలు, అవినీతి, అక్రమాలను కూడా అంతే బలంగా ప్రజల్లోకి ప్రచారం పెట్టడం ద్వారా వారిపై తాము పైచేయి సాధించాలన్నది వీరి ఆలోచన. గతంలో పార్టీలు ఇలాంటి నిపుణుల్ని నియమించుకున్నాయి. కానీ ఇప్పుడు పార్టీల్తో పాటు అభ్యర్థులు కూడా విడివిడిగా సోషల్ మీడియా నిపుణుల్ని నియమించుకుంటున్నారు.

ఇంకా ఎన్నికల షెడ్యూల్ విడుదల కాకుండానే ప్రధాన పార్టీలసీట్లు ఆశిస్తున్న అభ్యర్థులంతా సోషల్ మీడియా గ్రూపుల ద్వారా తమకనుకూల ప్రచారాన్ని గుంపగుత్తగా చేసేస్తున్నారు. తమ గొప్పల్ని విస్తృతంగా ప్రచారం చేసుకుంటున్నారు. గతంలో తాము చేసినవి, చేయనివి కలిపి ప్రజల్లోకి చొప్పించేస్తున్నారు. అంతటితో కొందరు ఊరుకోవడం లేదు. ఇలాతాము సోషల్ మీడియా ద్వారా చేస్తున్న ప్రచారం ఎంతమందికి చేరుతుంది. అందులో ఎందరు వాటిని విశ్వసిస్తున్నారు. తిరిగి వాటిని ఎంతమందికి షేర్ లేదా రీ ట్వీట్‌లు చేస్తున్నారు. ఇందులో ఎందరు ఈ ప్రచారాన్ని యావగించుకుంటున్నారు. లేదా దీన్ని నమ్మడం లేదన్న అంశాల్ని కూలంకుషంగా అధ్యయనం చేసేందుకు కొన్ని సర్వే కంపెనీల్ని ఆశ్రయించారు. తెలంగాణా అసెంబ్లీ ఎన్నికల్లో పని చేసిన కొన్ని సంస్థలు ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో తమ సేవలందించేందుకు ఇక్కడికొచ్చేశాయి. వీటి నిపుణుల్ని ఎన్నికలయ్యేంతవరకు కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించుకోవడంలో అభ్యర్థులు పోటీలు పడుతున్నారు. ఇందుకోసం లక్షలు వెచ్చించేందుక్కూడా వీరు సిద్ధపడుతున్నారు.

ఈ సారి ఎన్నికల్లో ప్రజల్ని నేరుగా ఆకర్షించడం కంటే సోషల్ మీడియా ద్వారా ఇష్టానుసారంగా హామీలు గుప్పించి ప్రత్యర్థిపై విమర్శల వర్షం కురిపించి జనాన్ని తమకనుకూలంగా ఆకర్షించి ఆపై నోట్లతో ఓట్లు కొనుగోలు చేసేందుకే వీరంతా ప్రాకులాడుతున్నారు. సోషల్ మీడియా నియంత్రణకు స్పష్టమైన చట్టాల్లేవు. ఇందులో చేసే పోస్టింగ్‌లలోని విశ్వసనీయతనుకొలిచే కొలమానాల్లేవు. తప్పుడు ప్రచారం, ఆరోపణలకు దిగినా కొరడా ఝుళిపించే యంత్రాంగం లేదు. దీంతో ఇష్టారాజ్యంగా తప్పులు కుప్పలుగా హామీలు గుప్పించేయొచ్చు. ప్రత్యర్థుల్ని బదనాం చేయొచ్చన్న ఆలోచన వీరిలో కనిపిస్తోంది. ఇలాంటి పనుల్లో సిద్ధహస్తుల్ని ఇప్పటికే చేరదీస్తున్నారు. దీంతో ఈ సారి ఎన్నికలు వ్యక్తిగత హామీలుగా కంటే కూడా సోషల్ మీడియా నిపుణులు జల్లే బురదతో నిండిపోయే ప్రమాదమేర్పడింది.

పవన్ వెంట పర్యావరణవేత్త

విశేష కృషి చేశారు. పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయాలంటూ పోరాటాలు నిర్వహించారు. అడవుల పరిరక్షణ విధానాల్ని సూత్రీకరించారు. ఆయన భావజాలం, ఆలోచనలు, పవన్‌కళ్యాణ్‌ను విపరీతంగా ఆకర్షించాయి. కొద్దిరోజుల క్రితమే ఆయన్ను పార్టీలోకి ఆహ్వానించారు. బుధవారం పార్టీలో చేరిన పుల్లారావు మేథావులు, విద్యావేత్తలు మౌనం వీడి రాజకీయాల్లోకి రావాలంటూ పిలుపిచ్చారు. జనసేన ద్వారా మాత్రమే రాజకీయాల్లో కొత్త రక్తం ఎక్కుతుందన్నారు. చీడపట్టిన రాజకీయ వ్యవస్థను జనసేన ద్వారా మార్చాలని సూచించారు. ఒకప్పుడు వామపక్షాలు మాత్రమే నిబద్ధతతో కూడిన పోరాటాలు చేసేవన్నారు. ఇప్పుడు ఆ బాధ్యతను కూడా జనసేనే చేపట్టిందన్నారు. పవన్ వెంట నడవడం గర్వంగా భావిస్తున్నానన్నారు.

పిఎసి సభ్యునిగా పుల్లారావు : జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యునిగా పుల్లారావును నియమిస్తున్నట్లు పవన్ ప్రకటించారు. ఇందుకు పుల్లారావు తన సమ్మతి వ్యక్తం చేశారు. రాజకీయాల్లో డబ్బు ప్రభావాన్ని రూపుమాపడమే తమ లక్ష్యంగా చెప్పారు. తెలుగు ప్రజలకు సరికొత్త రాజకీయాల్ని పరిచయం చేస్తామన్నారు. రాజకీయాలు కొందరికే పరిమితం కాదన్నారు. మేథావులు రాజకీయాల్లో భాగస్వాములు కావాలన్నారు. పవన్ తపన తనను విపరీతంగా ఆకర్షించిందన్నారు. దేశంలో ఎన్నో రాజకీయ పార్టీలు, నాయకులున్నా పవన్ వారందరికీ భిన్నమని చెప్పారు. కోట్లాదిమంది అభిమానులున్న పవన్ స్వయంగా తనను పార్టీలోకి ఆహ్వానించిన విధానం ఆకట్టుకుందన్నారు.



ఎన్నికల ముందు చంద్రబాబు జిమ్మికులు

వైకాపా కో-ఆర్డినేటర్ విశ్వరూప్

ఉప్పలగుప్తం, ప్రభ న్యూస్ : ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు జిమ్మికులు ప్రదర్శిస్తున్నారని వైకాపా కో-ఆర్డినేటర్ పినిపే విశ్వరూప్ ఆరోపించారు. చెల్లని చెక్కులు ఇచ్చి చంద్రబాబు డ్వాక్రా మహిళలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఉప్పలగుప్తం మండలంలో బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో అధికారం కోసం ఆడపడుచులకు పసుపు, కుంకుమల క్రింద చెక్కులు అందజేసి మహిళా గ్రూపులను వలలో వేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

మహిళా గ్రూపులకు పూర్తిగా వడ్డీ మాఫీ చేస్తానని చెప్పిన చంద్రబాబు పూర్తిస్థాయి మాఫీ చేయకుండా మోసం చేసి ఇప్పుడు మారని చెక్కులు ఇస్తున్నారన్నారు. ఎన్నికలు అయిన తరువాత ఆ చెక్కులు చెల్లకుండా పోతాయన్నారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి రూ.2వేలు ఫించన్ ఇస్తానని ప్రకటించడంతో ఎన్నికల ముందు ఫించన్లు పెంచారన్నారు. వైఎస్ రాజశేఖర్ హయాంలో 70లక్షల మందికి ఫించన్లు ఇస్తే అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం 30లక్షలకు కుదించేసారని విశ్వరూప్ మండిపడ్డారు. మహిళలు మోసపోకుండా వైసిపిని గెలిపించి జగన్‌ను ముఖ్యమంత్రిని చేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసిపి రైతు విభాగం అధ్యక్షులు జున్నూరి వెంకటేశ్వరరావు, చిక్కం బాలయ్య, మహిళా నాయకురాలు వంగా గిరిజా, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఎలుకల మందు పంపిణీ సదస్సులు

అమలాపురం రూరల్, ప్రభ న్యూస్ : ఈ నెల 7వ తేదీన 13వ తేదీ వరకు సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎన్‌వివి సత్యనారాయణ తెలిపారు. 7న సమనస, వన్నెచింతలపూడి, తాండవపల్లి, చిందాడగరువు, 8న సవరప్పాలెం, ఈదరపల్లి, కామనగరువు, భట్నవిల్లి, 11న ఇమ్మిడివరప్పాడు, రోళ్ళపాలెం, పేరూరు, ఇందుపల్లి, 12న ఏ.వేమవరం, ఏ.వేమవరప్పాడు, బండారులంక, ఇందుపల్లి, 13న జనుపల్లి, నల్లమిల్లి, నడిపూడి, పాలగుమ్మి గ్రామాల్లో ఎలుకల మందు పంపిణీ సదస్సులు జరుగుతాయని ఆయన చెప్పారు. ఆయా గ్రామ పంచాయితీల వద్ద జరిగే పంపిణీ కార్యక్రమం వద్ద ఎంపిపి యెరుబండి వెంకటేశ్వరరావు, ఆత్మ ఛైర్మన్ లింగోలు పెదకాపు పాల్గొని రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు.

మోదీ పర్యటన నిరసిస్తూ టీడీపీ బైక్ ర్యాలీ

కొత్తపల్లి ప్రభన్యూస్ : విభజన హామీలు నెరవేర్చకుండా ప్రధాని మోదీ ఆంధ్ర ప్రదేశ్ లోపర్యటించేందుకు వస్తున్న ందుకు నిరసనగా కొత్తపల్లి మండల టీడీపీ ఆద్వర్యంలో బుధవారం భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. తొలిత మండలంలో వివిధ గ్రామాల టీడీపీ కార్యకర్తలు మోటార సైకిళ్ళపై ఉప్పాడ బీచ్ రోడ్డుకుచేరారు. ఆనంతరం ఉప్పాడ నుండి ర్యాలీగా వాకతిప్ప కుతుకుడు మిల్లి గ్రామాల మీదుగా కొత్తపల్లి చేరారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ం ప్రభుత్వం చేస్తున్న అణచివేత దోరణిని వివరిస్తూ మోటార్ సైకిల్ ర్యాలీ చేపట్టా రు. మండల టీడీపీ అ ధ్యక్షులు అనిశెట్టి సత్యానందరెడ్డి, జెడ్ పిటిసి బత్తుల చైతన్య రాజేష్ కుమార్,జిల్లా టీడీపీ కార్యదర్శి రావుమాధవరావు ,మాజీ సర్పం చులు కరారి రాజబాబు, ఎంపీటీసీ లుగాది రాజబాబు, గుండ్ర జగ్గారావు, పీపీ సన్నిబాబు, వైరాజకుమార్ తదితరులుపాల్గొన్నారు.



యువతి మాయం.. తల్లిదండ్రులు ఫిర్యాదు

అమలాపురం, (ప్రభ న్యూస్ ప్రతినిధి) : అమలాపురం పట్టణం ముస్లిం వీధికి చెందిన ముస్లీం యువతి రెండు రోజులుగా కనిపించడం లేదు. ఈ విషయాన్ని పట్టణ పోలీసులకు ఆమె తల్లిదండ్రులు బుధవారం ఫిర్యాదు చేశారు. ఇంటర్ వరకు చదివిన తమ కుమార్తె మధ్యలో చదువు మానేసిందని, తరుచూ ఒక అబ్బాయితో మాట్లాడుతుండేదని ఆమె తల్లి ఫిర్యాదులో పేర్కొంది. రెండు రోజులుగా వారి ఇరువురు కనిపించడం లేదని ఆమె తెలిపింది. సన్నగా ఉండే ఆమె ఎత్తు 5.4 అంగుళాలు, గుండ్రని ముఖం కలిగి ఉంటుందని పేర్కొంది. పట్టణ సిఐ సిహెచ్ శ్రీరామకోటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



అధికవడ్డీలు చీటీలు పేరిట కుచ్చుటోపీ

రూ.1.5 కోట్లుతో పరారైన నిందితులు

పది మందిపై కేసు నమోదు

(పిఠాపురం, ప్రభన్యూస్) చీటీలు, అధిక వడ్డీలు, వ్యాపారంలో పెట్టుబడులు పెడతామని నమ్మించి సాధారణ ప్రజలకు కుచ్చు టోపీ పెట్టిన పాదగయ ట్రస్టుబోర్డు మాజీ సభ్యుడు కస్తూరి అప్పారావు అతని కుమారులు గణేష్ నరేష్, రమేష్ మరో ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్ఐ పి శోభన్ కుమార్ తెలిపారు. పట్టణంలోని మిరపకాయల వీధికి చెందిన అప్పారావు, అతని కుమారులు మిరపకాయల వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఇతర ప్రాంతాల నుంచి నమ్మకంపై మిరపకాయలు తెచ్చి విక్రయిస్తున్నారు. అదే విధంగా రిజిస్టర్ కాని చీటీలు సైతం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో చీటీలు పేరుతో పట్టణం, మండలంలోని పలు గ్రామాల్లో ఖాతాదారుల నుంచి వీరు భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేశారు. వ్యాపారం నిమిత్తం అధిక వడ్డీలు ఇస్తామని నమ్మబలికి లక్షలాది రూపాయలు అప్పులు చేశారు. వీటిని తీర్చకుండా, చీటీలు కట్టిన వారికి సమాధానం చెప్పకుండా అప్పారావు అతని కుటుంబ సభ్యులు పరారైనట్లు అదే వీధికి చెందిన అరిగెల వెంకట రమణ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పారావు కుటుంబ సభ్యులు సుమారు 70 మందికి కుచ్చు టోపీ పెట్టిసుమారు రూ.1.5కోట్లుకు పైగా సొమ్ము కైవసం చేసుకున్నారని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మొత్తంతో తమ బంధువుల పేరిట ఆస్తులు కొనుగోలు చేశారని, వారి అకౌంట్లకు నగదు ట్రాన్స్‌ఫర్ చేశారని వివరించారు. ప్రజలను మోసగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదుపై నిందితులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ శోభన్ కుమార్ తెలిపారు. వీరిలో అప్పారావు కుమారుడు రమేష్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచామన్నారు. మిగిలిన వారిని సైతం త్వరలోనే అరెస్టు చేస్తామని కేసు దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

అయినవిల్లి ఎస్ఐగా సురేష్



అయినవిల్లి, ప్రభన్యూస్ : అయినవిల్లి మండల ఎస్ఐగా పివివిఎస్ఎన్ సురేష్ బుధవారం భాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ షేక్ జానీ బాషా బదిలీపై కాకినాడ విఆర్ కు వెల్లారు. ఇప్పటి వరకు కృష్ణాజిల్లా నందిగామలో ఎస్ఐగా విధులు నిర్వహించిన ఎస్ఐ సురేష్ బదిలీపై అయినవిల్లి ఎస్ఐ గా వచ్చారు గతంలో ఎస్ఐ సురేష్ కూచిపూడి, తిరువూరులో ఎస్ఐగా విధులు నిర్వహించారు.

నకిలీ ధృవపత్రాలతో మోసంచేసిన వారిపై కేసు

అమలాపురం, ప్రభ న్యూస్ : నకిలీ ధృవీకరణ పత్రాలతో మోసం చేసి వస్తువులను తీసుకుని వెళ్ళిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సిఐ సిహెచ్ శ్రీరామకోటేశ్వరరావు తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణా రాష్ట్రం మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన గంగుల మహేందర్‌రెడ్డి బిటెక్ వరకు చదువుకుని 2016 నుండి అమలాపురంలో బజాజ్ ఫైనాన్స్ కంపెనీలో అసిస్టెంట్ మేనేజర్‌గా, రిస్క్ కంటెన్‌మెంట్ యూనిట్‌లో పని చేస్తున్నాడు. అమలాపురం పరిసరాల్లో ఉన్న ఎలక్ట్రానిక్ గూడ్స్, ఫర్నీచర్, మొబైల్ షాపుల్లో ఉన్న వస్తువులను కొనుగోలు చేసిన వారిని సంప్రదించి వారికి సంబంధించిన ఐడి ప్రూఫ్స్ తీసుకుని వారి ఆఫీస్ వెబ్‌సైట్‌లో పెట్టి అనంతరం వస్తువులకు డౌన్‌పేమెంట్ కట్టించుకుని డెలివరీ చేసి మిగిలిన సొమ్మును ఇఎంఐ రూపంలో కట్టించుకుంటారు. అయితే జనవరి 4వ తేదీ నుండి 23వ తేదీకి మధ్యలో భవేష్ కుమార్, మహ్మద్ అజీత్ అలీ, పిల్లి వెంకటరావు అనువార్లు ఐడి ప్రూఫ్స్ ఇచ్చి సుమారు రూ.1.06లక్షల విలువైన 6 వస్తువులను తీసుకుని వెళ్ళారు. అయితే తరువాత సదరు ఫైల్సును పరిశీలించగా అవి నకిలీవని, వారు ఫైనాన్స్ బ్రాంచ్‌కు నకిలీ ధృవీకరణ పత్రాలు ఇచ్చి మోసం చేసినట్లు గుర్తించారు. బజాజ్ ఫైనాన్స్ కంపెనీకి 84,430లు నష్టం కలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలని కంపెనీ అసిస్టెంట్ మేనేజర్ అమలాపురం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ శ్రీరామకోటేశ్వరరావు తెలిపారు.

అక్రమ మట్టి త్రవ్వకాల్లో 2 జేసీబీలు సీజ్

రావులపాలెం, ప్రభన్యూస్ : ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు నిర్వహిస్తున్న 2 జేసీబీలను సీజ్ చేసినట్లు ఎస్సై సి.హెచ్.విద్యాసాగర్ తెలిపారు.ఊబలంక శివారు తోకలంక గ్రామంలో బుధవారం 2 జేసీబీలు సీజ్ చేసినట్లు అనసూరి సూర్యనారాయణ, తోరాటి శ్రీను ఇద్దరి వ్యక్తిలపై కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మాదిగలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి

జెఎసి ఆధ్వర్యంలో ర్యాలీ

రాజమహేంద్రవరం, ప్రభన్యూస్ ప్రతినిధి : జిల్లాలలో మూడు రిజర్వేషన్ క్యాటగిరిలో దళితులకు ఒక అసెంబ్లీ, ఒక పార్లమెంటు స్థానాన్ని మాదిగలకు కేటాయించాలని మాదిగ రాజకీయ రిజర్వేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు దొండపాటి భక్తకగవ డిమాండ్ చేశారు కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక చర్చి గేట్ వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి జాంపేట, ఆజాద్ చౌక్, దేవి చౌక్ మీదుగా గోకవరం బస్ స్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరింది ర్యాలీలో మాదిగలకు జిల్లాలోని రిజర్వేషన్ కల్పించాలని నినాదాలు చేశారు అనంతరం కగవ మాట్లాడుతూ స్వాతంత్ర అనంతరం 72 సంవత్సరాల పాటు జిల్లాలోని మూడు అసెంబ్లీ స్థానాలు, ఒకపార్లమెంటు స్థానంలో మాలలకి అన్ని పార్టీ అవకాశాలు కల్పిస్తున్నాయి దుయ్య బట్టారు వచ్చే ఎన్నికల్లో అధికారతెలుగుదేశం పార్టీ, వైసిపి పార్టీ, బిజెపి ,జనసేన పార్టీలు మాదిగలకు రాజకీయ అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఏవో ని కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు మాజీ ఎమ్మెల్యే జొన్నకూటి బాబాజీరావు, కొల్లి సాల్మన్, పౌ రోజు చిరంజీవి, చాపల క ష్ణారావు, చింతపర్తి నాగేశ్వరరావు, చిర్ల శ్యామ్, వి సుబ్బారావు, డి అప్పారావు, గెడ్డం వెంకటరత్నం, పాల్గొన్నారు.

బీఎంరావు సతీమణి మృతికి సంతాపం

(పిఠాపురం, ప్రభన్యూస్) పిఠాపురం అభ్యుదయ ఫౌండేషన్ ఛైర్మన్ స్థానిక సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం అధ్యక్షులు బాదం మాధవరావు సతీమణి బాదం చంద్రప్రభ మృతి పట్ల లైబ్రరీ పాలకమండలి సభ్యులు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె మృతికి సంతాపంగా గ్రంథాయానికి సెలవు ప్రకటించారు. గ్రంథాలయం ఉపాధ్యక్షులు మునగాల భరతుడు, కార్యదర్శి కొండేపూడి శంకరరావు, అడబాల హరి, బొర్రా నాగభూషణం, ఈగల త్రిమూర్తులు, మల్యాల శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.

రాజమండ్రి రీజనల్ కార్యదర్శిగా బొమ్మదేవర

కాకినాడ, ప్రభన్యూస్ ప్రతినిధి : జనసేన పార్టీ రాజమండ్రి పార్లమెంటరీ కమిటీ రీజనల్ కార్యదర్శిగా బొమ్మదేవర శ్రీధర్ (బన్ను)ను ఆ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ప్రకటించారు. కార్యదర్శిగా డాక్టర్ ఆకుల సత్యనారాయణను నియమించారు. కార్యనిర్వాహక కార్యదర్శులుగా అత్తి సత్యనారాయణ, కె హారిక, ఎవిఎన్ఎస్ రామచంద్రరావు, ఉపాధ్యక్షులుగా ఎర్నాగుల శ్రీనివాసరావు, కోశాధికారిగా సూరంపూడి పోలరాజు, అధికార ప్రతినిధులుగా ద్వారంపూడి సతీష్‌కుమార్ రాజు, జెవి సత్యనారాయణ, న్యాయవిభాగానికి ఇన్‌ఛార్జిగా తోరాటి వసంతరావులను నియమించారు. వీరితో పాటు కార్యనిర్వాహక సభ్యులుగా నామాల శ్రీవెంకట పద్మావతి, మన్యం సెంథిల్‌కుమారి, నంద్యాల లక్ష్మి, యండం ఇందిర, ఆకాశం వెంకట్రావు, సబ్బా రాజేష్‌ఖన్నా, అత్తిలి రాజు, వి సత్యనారాయణరెడ్డి, పిఎస్ఆర్ఎస్ కోటేశ్వరరావు, దాసరి గుర్నాధరావు, వర్కింగ్ కమిటీ సభ్యులుగా మన్యం శిరీష, టిఎన్ఎల్ఎన్ మూర్తి, వై శివకార్తీక్‌జయంత్, ఏడిద బాబి, కాలెపు సాయిలక్ష్మి, కాకర్ల నరసన్న, పి స్వామినాయుడు, మట్టపర్తి నాగరాజు, గంగాబు తిరుమలనాగ్, బొబ్బరాడ శ్రీనివాస్, ఎమ్ వెంకటేశ్వరరావు, మన్యం శ్రీను, చిట్టి బ్రహ్మం, తోటకూర కృపానందం, యానాల కొండయ్య, అద్దంకి చక్రధరరావు, బుద్దాల సూర్యనారాయణ, అమ్మాతరాయుడు, అనుమారెడ్డి ఆంజనేయులు, కంఠం గణేష్, అనిశెట్టి గంగరాజు, గంధం అయ్యప్ప, కటకం రామకృష్ణ వర్రే రమేష్, అరిగెల రాజు, వాకా నాగరాజు, చప్పటి శివకుమార్, చెట్టే సుభాషిణి, గెడ్డం శివరత్న గణపతి, ఆకుల భాస్కరరావు, గండ్రోతు పవన్ సోమరాజు, సయ్యద్‌సలీంలను నియమించారు.

బొమ్మదేవర శ్రీధర్‌కు నర్సాపురంతో పాటు రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గాల రీజనల్ కార్యదర్శి బాధ్యతలు అప్పగించారు. ఆయన భీమవరం ప్రాంతంలో యువతను కలుపుకుంటూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పార్టీలో తొలి నుంచి చురుకైన పాత్ర పోషిస్తున్నారు.

పసలేని రాష్ట్ర బడ్జెట్

సఖినేటిపల్లి ,ప్రభన్యూస్ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ బడ్జెట్ అంకెల గారడీ బడ్జెట్ అని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మాలే శ్రీనివాసనగేష్ అన్నారు. మండల బిజెపి అధ్యక్షుడు శివ రామకృష్ణంరాజు తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. బడ్జెట్ లో కొన్ని విభాగాలకు సరైన కేటాయింపులు లేవని ఎద్దేవా చేశారు. ఇది ఎన్నికల స్టంట్ బడ్జెట్ గా అభివర్ణించవచ్చు అని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను తమ పథకాలు గా చెప్పుకుని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందని ఆయన ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనేకసార్లు యూటర్న్ తీసుకుని అవినీతి పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీతో జత కట్టడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు పోతురాజు వెంకట కృష్ణారావు,నాయకులు తిరుమల వెంకటేశ్వరరావు,కటికిరెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాయిచెరువులో అగ్ని ప్రమాదం

కాట్రేనికోన, ప్రభ న్యూస్ : చెయ్యేరు గ్రామ పరిధిలోని కొమ్మాయి చెరువులో బుధవారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించడంతో స్థానికులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. ఈ ప్రమాదాన్ని అదుపు చేసేందుకు అక్కడికి చేరుకున్న ఫైర్ ఇంజన్ కూడా ప్రమాదంలో చిక్కుకుంది. ఇంజన్‌కు విద్యుత్ తీగలు తాకడంతో ఫైర్ ఇంజన్ ఆగిపోయింది. ఆ సమయంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో పెనుప్రమాదం తప్పడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

దేశం సీనియర్ నేత అల్లూరి మృతి



రావులపాలెం, ప్రభన్యూస్ : కొత్తపేట ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యులు,సీనియర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అల్లూరి వెంకట సత్యనారాయణ రాజు 65(సత్తిరాజు) మ తితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.బుధవారం తెల్లవారుజామున ఆయన ఆకస్మిక మరణవార్త ఒక్కసారిగా గ్రామ ప్రజలను కలచివేసింది.గ్రామంలో ప్రజలు బోరున విలపిస్తూ పార్థివదేహాన్ని సందర్శించి అశ్రునివాళులు అర్పించారు.ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.సామాన్య రైతు కుటుంబం అల్లూరి సీతారామరాజు, వెంకాయమ్మలకు మొదటి సంతానంగా జన్మించిన ఈయనకు భార్య సుబ్బలక్ష్మి ,కుమారులు వెంకట సత్యనారాయణ రాజు,రామక్ర ంరాజు ఉన్నారు. ఈయన రైతుగా వ్యవసాయం రంగంలో అత్యున్నత ఫలితాలు సాధిస్తూ వ్యవసాయరంగానికి ఆణిముత్యంగా నిలిచారు.ఈయన గ్రామంలో తొలుత తెలుగుదేశం పార్టీ సాధారణ కార్యకర్తగా రాజకీయ అరంగేట్రం చేసి గ్రామంలో క్రియాశీలక నాయకునిగా ఎదుగుతూ ప్రాదేశిక ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి భారీ ఆధిఖ్యంతో గెలుపొంది తన ఆదిపత్యాన్ని చాటుకున్నారు.అలాగే గ్రామ ఉపసర్పంచ్ గా పనిచేసారు.మూడు దశాబ్దాలుగా తిరుగులేని నాయకులుగా ప్రజల మన్ననలు అందుకొంటూ గ్రామాన్ని తెలుగుదేశం పార్టీకి కంచుకోటను నిర్మించారు.నిత్యం గ్రామాభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తు అహర్నిశలు శ్రమిస్తూ ఉన్నత స్థాయి ప్రజాప్రతినిధుల మన్ననలతో అనేక అభివృద్ధిపథకాలను తీసుకొచ్చి గ్రామాన్నిఅభివ ద్ధి వైపు పరుగులెత్తించి ప్రజల మన్ననలను పొందిన అపరచాణిక్యుడుగా చెరగని ముద్రవేసుకొన్నారు.ఈయన జిల్లా స్థాయిలో టీడీపీ క్రియాశీలక నాయకులు వ్యవహరిస్తూ కొత్తపేట ఏరియా ఆసుపత్రి సభ్యులు గాపనిచేస్తు అనేక నిరుపేద కుటుంబాల వారికి సేవలందిస్తున్న సత్తిరాజు ఇక లేరన్నారు అన్న అంశాన్ని జీర్ణించుకోలేక శోకసంద్రంలో మునిపోయారు. మరణవార్తతో గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలలు,హోటళ్ళు,వ్యాపార దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేసి తమ సంతాపాన్ని వ్యక్తం చేసారు.



కోనసీమ

అమలాపురం, ముమ్మిడివరం, ఐ.పోలవరం, కాట్రేనికోన, అయినవిల్లి, ఉప్పలగుప్తం, మామిడికుదురు, రాజోలు, సఖినేటిపల్లి, పి.గన్నవరం, అంబాజీపేట, కొత్తపేట, అల్లవరం



అమలాపురం ఎంపిడిఓగా చక్రధరరావు

అమలాపురం రూరల్, ప్రభ న్యూస్ : అమలాపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఉప్పలగుప్తం ఎంపిడిఓ పి చక్రధరరావు నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి నుండి బుధవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఎఫ్ఏసి హోదాలో పూర్తి బాధ్యతలను చక్రధరరావు అందుకున్నారు. ఇప్పటివరకు ఎఫ్ఏసి హోదాలో ఎంపిడిఓగా పని చేసిన జి శివరామకృష్ణయ్య యథావిధిగా తన ఇఓపిఆర్డీ బాధ్యతలను స్వీకరించారు. ఎఫ్ఏసి హోదాలో ఎంపిడిఓగా పని చేసిన శివరామకృష్ణయ్య ఎన్నికలు సమీపిస్తుండటంతో ఆ బాధ్యతల నుండి తప్పుకుంటున్నట్లు తెలుస్తోంది.

వైసిపితోనే బడుగుల సంక్షేమం

ముమ్మిడివరం, ప్రభ న్యూస్ : బడుగు, బలహీన వర్గాల సంక్షేమం వైసిపి ద్వారానే సాధ్యమవుతుందని ముమ్మిడివరం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పొన్నాడ సతీష్‌కుమార్ పేర్కొన్నారు. రావాలి జగన్.. కావాలి జగన్ కార్యక్రమంలో భాగంగా ముమ్మిడివరం మండలం కర్రివానిరేవు గ్రామంలో బుధవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటించారు. జగన్ నవరత్నాల గురించి ఇంటింటికి తిరిగి వివరించారు. ఎన్నికల ముందు తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన టిడిపి అభివృద్ధి, ప్రజా సంక్షేమం ప్రక్కన పెట్టి అధికారం కోసం ప్రాకులాడుతుందన్నారు. వైసిపి మేనిఫెస్టోలోని నవరత్నాలను కాపీకొట్టి ఎన్నికల ముందు హడావిడిగా అమలు చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పెయ్యల చిట్టిబాబు, పెన్మెత్స చిట్టిరాజు, డిల్లీ నారాయణ, గోదాశి నాగేశ్వరరావు, కుడుపూడి శ్రీమన్నారాయణ, కాశి బాల మునికుమారి, గోవింద్‌కుమార్, బొంతు సత్యశ్రీనివాస్, మానేపల్లి సత్యనారాయణ, కోలా బాబ్జి, కర్రిడి రాధాకృష్ణ బళ్ళ వెర్రబ్బాయి, చింతా నాగమునేంద్రరావు, ఎం వీరసూర్జం తదితరులు పాల్గొన్నారు.

జనసేన కార్యాలయంపై దాడి పట్ల నిరసన

అల్లవరం, ప్రభ న్యూస్ : గుంటూరులో జనసేన పార్టీ కార్యాలయంపై గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడటాన్ని నిరసిస్తూ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, కొమరగిరిపట్నం, బెండమూర్లంక సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. దోషులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని నల్లా రాము, కటికరెడ్డి బాబి, పిండి సురేష్, కటికరెడ్డి వీరబాబు, అడబాల సుధీర్, వై దొర, పలచోళ్ళ రాజా, యాళ్ళ రాధ, కృష్ణ ఉమా, గిరీషా, పుప్పాళ్ళ గణేష్, శివ, చేగొండి పెద్దిరాజు, పిండి నాని, ద్రైవాల దుర్గ తదితరులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించకపోవడంపై నిరసన



ముమ్మిడివరం, ప్రభ న్యూస్ : కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి సంబంధించి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ ముమ్మిడివరంలో టిడిపి నాయకులు బుధవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక కాశివానితూము సెంటర్ నుండి కొండాలమ్మ చింత సెంటర్ వరకు మోటార్‌సైకిళ్ళపై నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రధాని నరేంద్రమోడీ డౌన్.. డౌన్.. అంటూ ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఏఎంసి ఛైర్మన్ గొలకోటి దొరబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో ఉంగరాల వెంకటేశ్వరరావు, అద్దాని శ్రీనివాసరావు, దొమ్మేటి రమణకుమార్, పొత్తూరి విజయభాస్కర వర్మ, చిక్కాల అంజి, గొల్లపల్లి గోపి, గుబ్బల తాతబ్బాయి, నిమ్మితి చిరంజీవి, వాసంశెట్టి పట్టాభిరామయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

అభివృద్ధి బడ్జెట్ కాదు ....దోపిడీ బడ్జెట్

అంబాజీపేట, ప్రభన్యూస్ : ప్రభుత్వం మంగళవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అభివృద్ధి బడ్జెట్ కాదని, అది దోపిడీ బడ్జెట్ అని పి.గన్నవరం నియోజకవర్గ వైకాపా కో ఆర్డినేటర్ కొండేటి చిట్టి బాబు అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పేదల సంక్షేమానికి 500 కోట్లు ,చేనేత రంగానికి 222 కోట్లు, అన్నదాత సుఖీభవ పథకానికి ఐదు వేల కోట్లు కేటాయించి ముఖ్యమంత్రి చేతులు దులుపుకున్నారన్నారు. ఈ కేటాయింపులు ఏమాత్రం సరిపోవని అన్నారు. 2014 ఎన్నికల్లో అన్ని వర్గాల వారికి రుణమాఫీ చేస్తానని చంద్రబాబు వాగ్దానం చేసి మోసం చేశారని ఆయన పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన వ్యాఖ్యానించారు .వైఎస్ఆర్ స్వర్ణ యుగం మరలా జగన్ తోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు.

ఆటోలు ఇస్తామంటే.. వద్దంటారా....

బ్యాటరీ ఆటోలు మాకెందుకు బాబాయ్... లబ్ధిదారుల కోసం అధికారులు వెతుకులాట

అమలాపురం రూరల్, ప్రభ న్యూస్ : ఎన్ఎస్‌కెఎఫ్‌డిసి ద్వారా ఎస్సీలకు చేయూతనివ్వడమే తమ లక్ష్యం... వారికి సబ్సిడీతో కూడిన బ్యాటరీ ట్రక్ ఆటోలు అందిస్తాం.. వాటిని తీసుకుని మీ జీవితాల్లో వెలుగులు నింపుకోండంటూ ఎస్సీ కార్పొరేషన్ ప్రకటన విడుదల చేసింది. అయితే వాటిని తీసుకునేందుకు అభ్యర్థులెవరూ ముందుకు రావడం లేదు. బ్యాటరీలతో నడిచే ట్రక్ ఆటోలు మాకెందుకు బాబాయ్ అంటూ చేతులెత్తేస్తున్నారు. ఆటోలు ఇస్తామంటే వద్దంటారా అంటూ ఎస్సీ కార్పొరేషన్ అధికారులు మండల పరిషత్ కార్యాలయాల చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నారు. విధిలేని పరిస్థితుల్లో లబ్ధిదారుల కోసం అధికారులే వెతుకులాడుతున్నారు. సాధారణంగా రుణాల కోసం లబ్ధిదారులు ఎస్సీ కార్పొరేషన్ చుట్టు ఎగబడతారు. అయితే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో అధికారులే అభ్యర్థుల వద్దకు వెళ్ళి ఆటోలు తీసుకోండి బాబాయ్ అంటూ బ్రతిమిలాడే పరిస్థితికి వచ్చేశారు. ఈ పరిస్థితి అమలాపురం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం కనిపించింది. ఎన్ఎస్‌కెఎఫ్‌డిసి ద్వారా ఒక్కొక్క గ్రామానికి ఒక్కొక్క ఆటో ఇచ్చేందుకు ఎస్సీ కార్పొరేషన్ ముందుకు వచ్చింది. రూ.2.30లక్షలు విలువ



చేసే బ్యాటరీ ఆటోను 50 శాతం సబ్సిడీతో అర్హులైన లబ్ధిదారులకు అందిస్తాం... ఇందులో ఎస్సీ కార్పొరేషన్ రూ.1.15లక్షలు సబ్సిడీ ఇస్తుందని, మిగిలిన రూ.1.15 లక్షలు లబ్ధిదారుడి వాటాగా చెల్లిస్తే సరిపోతుందంటూ ప్రచారం చేస్తున్నారు. సగానికి సగం సబ్సిడీతో ఆటోను అందిస్తాం.. రండి బాబూ.. రండి.. దయచేయండంటూ ఎస్సీ కార్పొరేషన్ అధికారులు తిరుగుతున్నా వాటిని తీసుకునేందుకు లబ్ధిదారులెవరూ సుముఖత చూపడం లేదు. చివరకు ఆ అధికారులు మండల పరిషత్ అధికారులను సంప్రదించడంతో వారు కూడా ఏమి చేయలేక చేతులెత్తేశారు. ప్రభుత్వం తరపున సబ్సిడీ వస్తుందంటే చాలు ఎగబడే ప్రజా ప్రతినిధులు సైతం వీటి జోలికి పోవడం లేదంటే పరిస్థితి అర్థమవుతోంది. ఎస్సీ కార్పొరేషన్‌కు చెందిన జూనియర్ అసిస్టెంట్ గోపాలకృష్ణ అమలాపురం మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి పవర్ ఆటో తీసుకునే వారి పేర్లు ఇవ్వాలంటూ ఇటు మండల పరిషత్ అధికారులను, అటు ప్రజా ప్రతినిధులను కోరారు. పవర్ ఆటోలు ఎందుకు తీసుకోవడం లేదో ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేస్తే కార్పొరేషన్ అందించే ఫలాలు లబ్ధిదారులకు అందుతాయని పలువురు పేర్కొంటున్నారు.

నైపుణ్యతను వెలికితీస్తే ఉజ్వల భవిష్యత్



అమలాపురం రూరల్, ప్రభ న్యూస్ : విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యతను వెలికితీస్తే ఉజ్వల భవిష్యత్ సాధ్యమవుతుందని, అందుకు తగ్గట్టుగా విద్యార్థులు నైపుణ్యతపై దృష్టి సారించాలని లైఫ్ స్కిల్స్ కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామ్ రిసోర్స్ పర్సన్స్ ఎస్ దుర్గయ్య, ఎం చినబాబులు ఉద్బోధించారు. ఆర్ఎంఎస్ఏ సమగ్ర శిక్షణా కార్యక్రమంలో భాగంగా అమలాపురం రూరల్ మండలం వన్నెచింతలపూడి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన విద్యార్థుల అవగాహన సదస్సుకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి విజయకుమారి అధ్యక్షత వహించారు. ఆర్ఎంఎస్ఏ నుండి వచ్చిన రిసోర్స్ పర్సన్లు దుర్గయ్య, చినబాబులు విద్యార్థులను చైతన్య పరిచారు. విద్యార్థులు చదువుతో పాటు వారిలో దాగిఉన్న నైపుణ్యతను ప్రదర్శించాలన్నారు. 10వ తరగతి విద్యార్థులు నైపుణ్యతపై మరింత అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతతో కూడిన నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు కూడా తమవంతు కృషి చేస్తే వారు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని రిసోర్స్ పర్సన్లు సూచించారు. పాఠశాల హెచ్ఎం విజయకుమారి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు విద్యాశాఖ ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ జివివి సత్యనారాయణ, ఉపాధ్యాయులు సుబ్బారావు, భమిడిపాటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల అభ్యున్నతి జన సేనకే సాధ్యం



అయినవిల్లి, ప్రభన్యూస్ : సమాజంలో ఉన్న పేద ప్రజల అభ్యున్నతికి కోసమే జనసేన పార్టీ ఆవిర్భవించిందని జనసైనికురాలు యన్నపు లలిత అన్నారు. మండలంలోని నేదునూరు జమీందారీ పేటలో పేదరికం తో బాధపడుతున్న ఇసుకపట్ల మన్నియ్య కుటుంబాన్ని ఆమె పరామర్శించి 25 కేజీల బియ్యం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనసేన పార్టీ పేద ప్రజల అభ్యున్నతి కోసమే పవన్ కళ్యాణ్ స్థాపించారని సమసమాజ స్థాపన జనసేన పార్టీ తోనే సాధ్యం అవుతుందని ఆమె అన్నారు.రాబోయే ఎన్నికలలోగాజు గ్లాస్ గుర్తు పై ఓటు వేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఇసుకపట్ల కొండమ్మ,గండేపల్లి జాన్ ,యన్నపు రాజరత్నం తదితరులు పాల్గొన్నారు.

పిఎంపి, ఆర్ఎంపిల మహాసభను విజయవంతం చేయాలి

ఎండి రఫీ పిలుపు

ముమ్మిడివరం, ప్రభ న్యూస్ : విశాఖ పట్నంలో నిర్వహించే తూర్పు గోదావరి జిల్లా, ఉత్తరాంధ్ర మూడు జిల్లాల ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్ల మహాసభకు అంతా తరలివచ్చి విజయవంతం చేయాలని ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి రఫీ పిలుపునిచ్చారు. ముమ్మిడివరం రోటరీ కళ్యాణ మండపంలో కుంచనపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రఫీ పాల్గొని మాట్లాడారు. ఆర్ఎంపి, పిఎంపి వైద్యుల సమస్యలను చర్చించి భవిష్యత్ ప్రణాళికను రూపొందించేందుకు మార్చి 17వ తేదీన ఈ మహాసభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని రోగులకు వైద్య సేవలు అందిస్తున్న తమకు ప్రభుత్వం ప్రత్యేక రాయితీలు కల్పించాలని డిమాండ్ చేశారు. వేదికపై ఫెడరేషన్‌లో స్థానం సాధించిన ఎండి రఫీ, ప్రధాన కార్యదర్శి కె బాబూరావులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వి ఫణి, చిన్నారావు, ఆర్ నాయుడు, సుబ్రహ్మణ్యం, జగతా రమేష్‌బాబు, కె బాబ్జి, ఏ శ్రీనివాస్, ఎస్ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.



రఫీ, బాబూరావులను సత్కరిస్తున్న నాయకులు

విద్యార్థులు మానవహారం

రాజోలు, ప్రభన్యూస్ : 30 వ రోడ్డు భద్రత వారోత్సవాలు సందర్భంగా 3 వ రోజు కార్యక్రమంలో భాగంగా బుధవారం రాజోలు ఎస్ఐ ఎమ్ నాగరాజు ఆధ్వర్యంలో తాటిపాక నాలుగురోడ్ల జంక్షన్లో భాష్యం విద్యార్థులతో రోడ్డు భద్రత నియమాల గురించి వాహన చోదకులకు వాహన నియమాల గురుంచి ఆక్సిడెంట్ వలన జరుగు నష్టాలు గురించి అవగాహన కల్పించారు.అనంతరం మానవహారం గా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమంలో, భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్స్ జి. గణేష్, ఎమ్. లక్ష్మీ, పోలీసు సిబ్బంది. ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అవినాష్‌కు బోళ్ల అభినందనలు



రాజోలు, ప్రభన్యూస్ : రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు గా బాధ్యత లు స్వీకరించిన అవినాష్ కు బుధవారం రాజోలు గ్రామానికి చెందిన జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ల వెంకట రమణ అభినందనలు తెలిపారు. యువ నాయకులు అవినాష్ సారధ్యంలో తెలుగు దేశం పార్టీ మరిన్ని విజయాలు సాధిస్తుందని బోళ్ల వెంకట రమణఆశాభావం వ్యక్తం చేసారు.

పాఠశాలకు ఓఎన్‌జిసి ఆర్థిక సాయం

రాజోలు, ప్రభన్యూస్ : స్థానిక మండల వనరుల కేంద్రం రాజోలు నందు బుధవారం ఓ ఎన్ జి సి రాజమండ్రి వారు శివకోటి గ్రామములో ఉన్న మండల ప్రజా పరిషత్ ప్రాధమిక మెయిన్ పాఠశాలకు మంజూరైన 4 లక్షల 21 ఆవేల రూపాయల చెక్కును ఆ పాఠశాల ప్రధానో ̍పాధ్యాయురాలు అడబాల వెంకటలక్ష్మికి మండల విద్యాశాకాధికారి జొన్నలగడ్డ గోపాలకృష్ణ చేతులుమీదుగా అందిచారు. ఈ చెక్కును ఓఎన్‌జిసి ఆ పాఠశాల అభివృద్ధికి కావలసిన వాటర్ ట్యాంకు, మోటార్, ఆట సామాగ్రి, లాప్ ట్యాప్, జారుడు బల్ల, వంట సామాగ్రీ, కంప్యూటర్ మొదలైన వాటిని కొనుగోలు చేయుట నిమిత్తం అందజేయడం జరిగింది. పాఠశాలల అభివృద్ధికి ఓఎన్‌జిసి పాఠాశాలకు ఆర్థిక సహాయం అందించినందుకు మండల విద్యాశాకాధికారి జొన్నలగడ్డ, హెచ్ఎమ్ అడబాల వెంకటలక్ష్మీ,విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

క్రమశిక్షణతో విద్యను అభ్యశించాలి



అమలాపురం, ప్రభ న్యూస్ : విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యశించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ ఏవి సూర్యనారాయణరాజు అన్నారు. ప్రముఖ న్యాయవాది యాలంగి రమేష్ కుమారుడు యాలంగి సుమిత్ రామారావు జ్ఞాపకార్ధం బుధవారం అమలాపురం మహాత్మాగాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సూర్యనారాయణరాజు మాట్లాడుతూ ఉత్తమ చదువుతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. తన కుమారుడి పేరిట యాలంగి రమేష్ సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో అభినందనీయ మన్నారు. అనంతరం విద్యార్థులకు డిక్షనరీలతో పాటు పుస్తకాలను అంది ంచారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పినిపే విశ్వరూప్, మున్సిపల్ ఛైర్మన్ యాళ్ళ నాగసతీష్, హైకోర్టు న్యాయవాది ముషిణి రామకృష్ణారావు, ఆర్డీఓ బి వెంకటరమణ, తహశీల్దార్ బి బేబిజ్ఞానాంబ, ప్రధానోపాధ్యాయులు బిఆర్ కామేశ్వరరావు, తాలుకా ఎస్ఐ ఎం గజేంద్రకుమార్, నల్లా చిట్టిబాబు, న్యాయవాదులు కడియాల సత్యనారాయణమూర్తి, ముషిణి శివప్రసాద్, యడ్ల ఆదినారాయణ, ఎలిజిబెత్ రాణి, బివివిఎస్ రంగారావు, నేదునూరి సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

ఎలుకల మందు పంపిణీ సదస్సులు

అమలాపురం రూరల్, ప్రభ న్యూస్ :
ఈ నెల 7వ తేదీన 13వ తేదీ వరకు సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎన్‌వివి సత్యనారాయణ తెలిపారు. 7న సమనస, వన్నెచింతలపూడి, తాండవపల్లి, చిందాడగరువు, 8న సవరప్పాలెం, ఈదరపల్లి, కామనగరువు, భట్నవిల్లి, 11న ఇమ్మిడివరప్పాడు, రోళ్ళపాలెం, పేరూరు, ఇందుపల్లి, 12న ఏ.వేమవరం, ఏ.వేమవరప్పాడు, బండారులంక, ఇందుపల్లి, 13న జనుపల్లి, నల్లమిల్లి, నడిపూడి, పాలగుమ్మి గ్రామాల్లో ఎలుకల మందు పంపిణీ సదస్సులు జరుగుతాయని ఆయన చెప్పారు. ఆయా గ్రామ పంచాయితీల వద్ద జరిగే పంపిణీ కార్యక్రమం వద్ద ఎంపిపి యెరుబండి వెంకటేశ్వరరావు, ఆత్మ ఛైర్మన్ లింగోలు పెదకాపు పాల్గొని రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు.

నరసన్న హుండీ లెక్కింపు

సఖినేటిపల్లి, ప్రభన్యూస్ :
అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమం బుధవారం ఆలయ ప్రాంగణంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మాచిరాజు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. ప్రధాన హుండీ ఆదాయం రూ.21,25,328, అన్నదాన హుండీ ఆదాయం 62,442 గుర్రాలక్కమ్మ హుండీ ఆదాయం 13,627 మొత్తం కలిసి 22,61,457 వచ్చినట్లు ఆలయ ఏసీ మచిరాజు లక్ష్మీనారాయణ తెలిపారు. అదే విధంగా హైదరబాద్ కు చెందిన సాయిరాం,ప్రణీత దంపతులు వారి కుమార్తె పేరుమీద లక్ష రూపాయలు అన్నదానం నిమిత్తం ఆలయ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వాసు ,ఉత్సవ కమిటీ ఛైర్మన్ వనమాలి స్వామి,ఆలయఏసీ మాచిరాజు లక్ష్మీనారాయణ,ఆలయ సూపర్డెంట్ ఆలయ ప్రధానార్చకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

మోడీ పాలనకు చరమగీతం పాడదాం



పి.గన్నవరం, ప్రభ న్యూస్ : విభజన తర్వాత లోటు బడ్జెట్‌లో కొట్టుమిట్టాడుతున్న నవ్యాంధ్ర ప్రదేశ్ ను అన్నింటా ఆదుకుంటామని హామీ ఇచ్చిన మోడీ ప్రభుత్వం నేడు ప్రత్యేక హెూదా ఇవ్వకుండా అన్యాయం చేసిందని ,మోడీ పాలన తెలుగు ప్రజలు తప్పకుండా చరమగీతం పడతారని జిల్లా టీడీపీ అధ్యక్షుడు నామన రాంబాబు పేర్కొన్నారు . ఆయన బుధవారం జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు పులపర్తి రవిబాబు ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు . ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు టిడిపి కార్యాలయం వద్ద నుండి పి గన్నవరం త్రి రోడ్ జంక్షన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు .ఈ సంద ర్భంగా నామన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం హయం లోనే రాష్ట్రం అభివృద్ధి చెందింది అని ,ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాభివృద్ధికి నిరంతరం శ్రామిస్తున్నారని , రాష్ట్రం ఆర్దికం గా వెనుకబడిన ఉన్న , చంద్రబాబు కృషి వల్ల అభివృద్ధి లో మాత్రం ముందజ ఉందని తెలిపారు . రాష్ట్రాన్ని ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం తెలుగు ప్రజలను అన్నివిధాలా మోసాగిస్తున్నారని ఆరోపించారు . ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాధ్ బాబు ,ఎంపీటీసీ నక్కా సత్యనారాయణ ,నాయకులు కొండా రెడ్డి , యం సాయి ,కట్టా అబ్బు ,చిల్లే శ్రీను గుత్తుల రామ కోటేశ్వరరావు ,, యాండ్రా దొరబాబు ,యల్లమెల్లి నాగేంద్ర ,నక్కా సునీల్ , సుంకర నాయుడు ,గుత్తుల దాసు పప్పుల కర్ణ ,కుంపట్ల నాయుడు ,పాల్గొన్నారు

ఆర్యవైశ్య మహిళా మండలి భవనం ప్రారంభం



అమలాపురం, ప్రభ న్యూస్ : అమలాపురం ఆర్యవైశ్య మహిళా మండలి భవనాన్ని జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం పూర్వపు అధ్యక్షురాలు, వాసవీ క్లబ్ జోనల్ ఛైర్‌పర్సన్ యెండూరి రాఘవ బుధవారం ప్రారంభించారు. శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి వైశ్యసంఘ నిధులతో ఆధునీకరించిన ఈ భవనానికి ప్రారంభోత్సవం చేసారు. ఈ సందర్బంగా వాసవీ కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘ గౌరవ అధ్యక్షులు యెండూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ కొంత కాలం క్రితం మహిళా సంఘం మహిళా మండలి భవనం శిధిలావస్థకు చేరుకుంటుందని, బాగు చేయించాలని కోరగా భవన నిర్మాణానికి రూ.3లక్షలకు పైబడి ఖర్చు అవుతుందని, వైశ్య సంఘ నిధులతో ఆధునీకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు పచ్చిపులుసు పద్మ, కార్యదర్శి నంబూరి లక్ష్మి, కోశాధికారి నందిపాటి నాగలక్ష్మి, నంబూరి తేజా కుమారి, కాళ్ళకూరి సరిత, పచ్చిగోళ్ళ రత్నమాల, వరదా కస్తూరీలతో పాటు వైశ్యసంఘ అధ్యక్షులు నంబూరి మూర్తిబాబు, కార్యదర్శి వరదా సూరిబాబు, కోశాధికారి తటవర్తి బంగారం, గౌరవ అధ్యక్షులు యెండూరి నాగేశ్వరరావు, వంకాయల కాశి, కాళ్ళకూరి బుజ్జి, శ్రీఖాకోళ్ళపు వీరబాబు, అప్పన వీరన్న తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల వారికి కార్పొరేషన్ల ద్వారా రుణాలు

..బిసి కార్పొరేషన్ ఇడి జ్యోతి

అంబాజీపేట, ప్రభన్యూస్ : జిల్లాలో అన్ని సామాజిక వర్గాల వారికి వివిధ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేసినట్లు బీసీ కార్పొరేషన్ ఇడి ఎం జ్యోతి తెలిపారు. బుధవారం ఆమె అంబాజీపేట ఎండిఓ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కాపు కార్పొరేషన్ ద్వారా 28 వేల 125 మందికి 18 3.92 కోట్లు రుణాలు మంజూరు చేశామన్నారు. 8437 మంది బి.సి.లకు 57.95 కోట్లు మంజూరు చేశామన్నారు. అంతేకాకుండా 4054 మంది బి.సి. లకు 26282 యూనిట్స్ రాయితీపై పంపిణీ చేశామన్నారు. అంతేకాకుండా బీసీల లోని ఉపకులాల కూడా యూనిట్లు రాయితీపై అందజేసి మరికొంత మందికి రుణాలు అందచేసామన్నారు.ఈ సమావేశంలో ఎండిఓ టి.ఎస్. విశ్వనాథ్,ఎం.పి.పి. దాసరి సత్యనారాయణ, జడ్పిటిసి బి. పెదబాబు పి.హెచ్.సి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మేడిది చిన్న, సుంకర బాలాజీ ,తదితరులు పాల్గొన్నారు.

బార్‌కౌన్సిల్ సభ్యుడు బైపాకు ఘన సన్మానం



రాజోలు, ప్రభన్యూస్ : ఏపీ స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యునిగా ఇటీవలే విజయం సాదించిన న్యాయవాది బైపా అరుణ్ కుమార్ ను రాజోలు బార్ అసోసియేషన్ బుధవారం ఘనంగా సన్మా నించింది.ఈ సందర్బంగా బైపా మాట్లాడుతూ వెల్ఫేర్ ఫండ్ 8 లక్షలు ప్రకటనతో ఇప్పటికే విజయం సాధించామని కొద్దీ రోజుల్లో న్యాయవాదులు మెడికల్ హెల్త్ కార్డ్ లు మంజూరు అయ్యే దిశలో ప్రయత్నాలు జరుగుతున్నాయి అన్నారు. న్యాయవాదులు ప్రాధమిక సమస్యలు పై ఈ నెల 16 న జరిగే బార్ కౌన్సిల్ సమావేశంలో చర్చకు తీసుకువస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి రాపాక స్వామి, న్యాయవాదులు పొన్నాడా హనుమంతరావు, సూర్యారావు, డి భాస్కర్,కే.శోభలత ,పద్మ,స్టాలిన్,లోక్ రాజు,పి.వెంకట రామకృష్ణ, డి.వి.కె.ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

వాసవిమాత ఆత్మహుతి దినం

కొత్తపేట ప్రభన్యూస్ : కొత్తపేటలో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి ఆత్మ హుతి దినంను ఘనంగా నిర్వ హించారు.బుధవారం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసులు శ్రీరామ చంద్ర శర్మ ఆధ్వర్యంలో అమ్మావారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈసందర్భంగా ఆర్య వైశ్య మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహిం చారు.తొలుత అమ్మవారిని ప్రత్యేక అలంకార ణ చేశారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.

పని అడిగిన వారికి ఉపాధి



అల్లవరం, ప్రభ న్యూస్ : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకంలో పని అడిగిన వారందరికి ఉపాధి కల్పిస్తామని ఏపిఓ నాగవరప్రసాద్ తెలిపారు. సామంతకుర్రు, ఎస్. పల్లిపాలెం, గుండెపూడి గ్రామాల్లో పంట బోదెలు, డ్రైయిన్లు పూడిక తీత పనులను ఉపాధి కూలీలు పని చేస్తున్నారు. మస్తర్లను ఏపిఓ వరప్రసాద్ బుధవారం పరిశీలించారు.పనులు అడిగిన వారం దరికి ఉపాధి కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్‌లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు బడుగు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

సఖినేటిపల్లి, ప్రభన్యూస్ : వెన్నుపూస సమస్యతో బాధపడుతున్న రామేశ్వరం గ్రామానికి చెందిన దిరిశాల నాగేంద్ర అనే బాలునికి వసుధ ఫౌండేషన 5వేల రూపాయల్ని ఆర్థిక సాయంగా అందించింది. వైద్యులు పద్నాలుగు పదిహేనేళ్ళ వయస్సులో ఆపరేషన్ చేయాలని చెప్పటంతో ఈమధ్యనే ధపదపాలుగా ఆపరేషన్ చేయించారు.. పేద కుటుంబం కావటంతో ఆ బాలుని తల్లి తండ్రులు వసుధ ఫౌండేషన్ స్థానిక ప్రతినిధులు జంపన బుజ్జి రాజు, బోనం రాజుల ద్వారా ఫౌండేషన్ ఛైర్మన్ మంతెన వెంకటరామరాజును ఆశ్రయించారు. స్పందించిన మంతెన ట్రస్ట్ తరపున నాగేంద్ర ఈ సాయాన్నందించారుప. ఈ కార్యక్రమంలో చల్లా గని,బొర్రా ప్రసాద్, బళ్ళ నాగబాబు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించాలి

అంబాజీపేట, ప్రభన్యూస్ : పి. గన్నవరం నియోజకవర్గంలో యునైటెడ్ చర్చి పాస్టర్స్ అసోసియేషసిన్ ఆధ్వర్యంలో నిర్మించబోయే క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తగిన స్థలం కేటాయించాలని అంబాజీపేట మండల యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరింది. అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు సామాజిక కార్యక్రమాలు చేసేందుకు భవనం ఎంతో అవసరమని గతం నుండి తాము కోరుతున్నామని అయితే ఇంత వరకు తమ కోరిక నెరవేర లేదన్నారు.స్థలాన్ని అంబాజీపేట లో ఉన్న వారపు పశువుల సంత వద్ద,కూరగాయల మార్కెట్టువద్ద లేదా గంగలకుర్రు మలుపులో ఉన్న మేరీ మాత ఆలయం పక్కన కేటాయించాలని అసోసియేషన్ సభ్యులు కోరారు.ఈ మేరకు వినతిపత్రాన్ని బుధవారం డిప్యూటీ తహసీల్దార్ ఏ. వి.ప్రసాద్,ఎంపీడీఓ టి.ఎస్.విశ్వనాథ్ ,ఎంపీపీ డి.వి.వి.సత్యనారాయణ కు అందచేశారు.



పరిపాలనాధికారి పుదుచ్చేరి పయనం

యానాం ప్రభన్యూస్ : యానాంప్రాంతీయ పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు పుదుచ్చేరి పయనమై వెళ్లారు. యానాంఅభివృద్ధి పనులకు సంబంధించి పుదుచ్చేరిలో జరిగే సమీక్షా సమావేశంలో పాల్గొనేందుకు దవులూరి బుధవారం సాయంత్రం నుంచి పుదుచ్చేరి పయనమై వెళ్లారు. మూడురోజులు పుదుచ్చేరిలో పర్యటన ముగించుకుని యానాం రానున్నారు.



పిఠాపురం

పిఠాపురం, పిఠాపురం రూరల్, గొల్లప్రోలు, యు.కొత్తపల్లి

వాసవీ కన్యకా పరమేశ్వరికి ప్రత్యేక పూజలు



(పిఠాపురం, ప్రభన్యూస్): పిఠాపురం వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ తిథిని పురస్కరించుకుని బుధవారం స్థానిక రాజా కోట సమీపంలోని ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. కుంకుమార్చన, పుష్పార్చన నిర్వహించారు. వాసవీ మహిళా సమాజం అమ్మవారి పురాణం పారాయణం చేశారు. సాయంత్రం 102 ప్రమిదలతో దీపారాధన నిర్వహించారు. అమ్మవారి పల్లకీ సేవలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వాసవీ కన్యకా పరమేశ్వరి వైశ్యభక్త సమాజం ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు.

12న మహాశివరాత్రి జాగరణ మహోత్సవం

యానాంప్రభన్యూస్ : ఆయ్యన్న నగర్ లోని స్వధర్మ ప్రచారకేంద్రం ఆధ్వర్యంలో వేదపాఠశాలల ప్రారంభోత్సవంతో పాటు 6న జాగరణ మహోత్సవాలను ఈనెల 12 వతేదీ మంగళవారం వైభవంగా జరుగు నున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఆయ్యన్ననగర్ లోని రాదాకృష్ణనగర్ గ జేష్ వారి తోటలో జరిగే ఈఉత్సవాలలో స్వామి పరిపూర్ణానంద పుదుచ్చేరిఆరోగ్యశాఖమంత్రి మల్లాడికృష్ణారావు ఉదయ లక్ష్మిదంపతులు హజారుకానున్నారు. పరమశివుడి విగ్రహ ప్రతిష్ట గణపతిపూజ లక్ష బిల్వార్చన,మృత్యుంజయహోమం కాలభైరవ స్వామి యాగం ,హోమం జరుగుతాయన్నా రు. నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

సైన్సు సంబరాలకు పిఠాపురం విద్యార్థులు



(పిఠాపురం, ప్రభన్యూస్): ఈనెల 9 నుంచి 11 వరకూ పెద్దాపురంలో నిర్వహిస్తున్న చెకుముకి రాష్ట్ర స్థాయి సంబరాలకు పిఠాపురం విద్యార్థులు పెద్ద సంఖ్యలో హజరవుతున్నట్లు జన విజ్ఞాన వేదిక నాయకులు తెలిపారు. ఈ మేరకు స్థానిక లయన్స్ కళ్యాణమండపం ఆవరణలో సైన్స్ సంబరాల పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. సంబరాలకు సైన్స్ ప్రచారకులు, వేలాది మంది విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. పోస్టరు ఆవిష్కరణ కార్యక్రమంలో జేవీవీ జిల్లా ఉపాధ్యక్షులు నక్కా సూర్యనారాయణ, జిల్లాకార్యదర్శి జి.రామకృష్ణ, పిఠాపురం జెవివి గౌరవ అధ్యక్షులు వి.ఎస్.రెడ్డి నాయకులు గుర్రాల చక్రయ్య, జెవివి యూత్ విభాగం నాయకుడు వై.విజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

సూర్యబలిజ కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

ఐ.పోలవరంప్రభన్యూస్ : రాష్ట్రంలో వెనుకబడి న తరగతుల్లో అధిక జనాభ కల్గి వున్న సూర్య బలిజ కులస్తులకు ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ సిఎం చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవటం పట్ల రాష్ట్ర సూర్యబలిజసంఘం అధ్యక్షులు దాసరి కేశవులు హర్షం వ్యక్తంచేశారు. బిసి సంక్షేమ శాఖకు సిఎం చంద్రబాబు నాయుడు కు ప్రత్యేక కార్యదర్శికి ఉత్తర్వులు జారీ చేయడం అభినంద నీయమన్నారు. సూర్య బలిజ కమ్యూనిటీకి సరైన న్యాయం కోసంగుర్తింపు తెచ్చిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, రాష్ట్ర బిసి మంత్రి కింజారాపు అచ్చెన్న నాయుడు లకు సూర్యబలిజ సంఘం ప్రతినిధిలు జివికె మోహన్ రావు,కోటిపల్లి రత్నమాల, మద్దులరాము, చిత్తజల్లు సత్యనారాయణ,కెవి రత్నం, కాలే వెంకట రమణమూర్తి, , రమేష్ , కాలేగణేష్ , సరిదే సత్య పల్లంరాజు, కాశే ఆది పట్టాభిరామయ్య, పైడి ముక్కల ఆనంద్ లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బిసి డి నుంచి ఏగ్రూప్ కు సూర్య బలిజలను మార్పు చేయలని సూర్య బలిజ సంఘం కోరింది. రాష్ట్రంలోకొత్తగ ఏర్పాటు చేసిన సూర్య బలిజ ఫైనాన్స్ కార్పొరేషన్ కుఅధిక నిదులు కేటాయింపు చేసిఆర్థిక పథకాల అమలులోఅత్యధిక ప్రాధన్య ఇవ్వాలని సిఎం అధికారులును ఆదేశించిడం పట్ల సూర్య బలిజ కులస్తులు వచ్చేఎన్నికల్లో టిడిపి ప్రభుత్వానికే అండగా వుండి ఓట్లు వేసి బుణం తీర్చుకుంటామ ని యూత్ అధ్యక్షులుకె.విరత్నం తెలిపారు.

నిరుపేదలకు రెడ్డికులస్తులకు సాయం చేయండి

...డా॥కోనాల తమ్మిరెడ్డి ....అట్టహాసంగా రెడ్డి సంక్షేమ సంఘం ప్రమాణస్వీకారం



పెదపూడి, ప్రభన్యూస్ : రెడ్డి కులస్తులలో నిరుపేదలకు సాయం చేసే ఉద్దేశ్యంతోనే గొల్లలమామిడాడ రెడ్డి సంక్షేమ సంఘం సహయకార్యక్రమాలను నిర్వహించాలని, పేదలను అన్నివిధాలా ఆదుకునేందుకే రెడ్డి సంఘం కార్యక్రమాలు ఉండాలని సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవ సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న డా॥ కోనాలతమ్మిరెడ్డి సూచించారు. గొల్లలమామిడాడ జిఆర్ఎస్‌వి ఫ్యామిలీ హెల్త్ క్లబ్ ప్రాంగణంలో బుధవారం సంఘ సభ్యుల ప్రమాణస్వీకారం జరిగింది. ఈ సందర్భంగా తమ్మిరెడ్డి మాట్లాడుతూ రెడ్డి కులస్తులలోని లేనివారికి సహాయం చేసే విధంగా గొల్లలమామిడాడ రెడ్డి సంక్షేమసంఘం కృషి చేయాలని అలాగే గ్రామాభివృద్ధికి కూడా సహాయసహకారాలు అందించాలని, ఒక్క రెడ్డి కులస్తులకే కాక గ్రామంలో కులాలు , మతాలు, వర్గాలను కలుపుకుంటూ పోతూ అందరికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు.రెడ్డి సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షులు కర్రి త్రినాధరెడ్డి, మాజీజెడ్‌పిటిసి సత్తి భగవాన్‌రెడ్డిలు మాట్లాడుతూ రెడ్డి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటుతో గ్రామంలోని రెడ్డి కులస్తులలో చైతన్యం వచ్చిందని, నేడు రెడ్డి కులస్తులు అంతా ఏకమై సంక్షేమసంఘం ఏర్పాటు చేసుకోవడం చాలా ఆనందదాయకమన్నారు. ద్వారంపూడి ప్రభాకరరెడ్డి(హంస),ద్వారంపూడి వెంకటరెడ్డి(చింతపండు)మాట్లాడుతూ గ్రామంలోని రెడ్డి కులస్తులలోని విద్యార్థులకు సహయమందించేందుకు ముందుంటానని హామీ ఇచ్చారు. సంక్షేమసంఘం అధ్యక్షుడు సబ్బెళ్ళరామచంద్రారెడ్డి(రామలక్ష్మణులు) అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ద్వారంపూడి రామకృష్ణారెడ్డి(డిఆర్‌కెరెడ్డి) సంఘం అభివృద్ధికి లక్ష రూపాయల్ని, నల్లమిల్లి అనంతకృష్ణారెడ్డి 20 వేలు ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. రెడ్డి కులస్తులలో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థినిలు కర్రిలక్ష్మీమౌనిక, వీరలక్ష్మి, సాయిలకు ఒక్కొక్కరికీ రూ॥ 10వేలు చొప్పున ఆర్థిక సాయాన్నందించారు. కార్యక్రమంలో ద్వారంపూడి శ్రీనివాసరెడ్డి (మాస్టారు), పడాల సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి కర్రివీర్రెడ్డి, అధికారప్రతినిధి కె లక్ష్మీనారాయణరెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు నల్లమిల్లి కాంతమ్మ, మహిళా కార్యదర్శి గొలుగూరి కల్పనారెడ్డి,పిసుధారెడ్డి, జ్యోతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలవరంతోనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి

..ఆర్యాపురం బ్యాంక్ చైర్మన్ చల్లా



రాజమహేంద్రవరం, ప్రభన్యూస్ ప్రతినిధి : బహుళార్థసాధక ప్రాజెక్టు పోలవరం నిర్మాణంతోనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందని ఆర్యాపురం బ్యాంక్ చైర్మన్ చల్లా శంక రరావు అన్నారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలనే ధృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి స్వయంగా ఆయన పనులను పర్యవేక్షిస్తూ ప్రగతిని వేగవంతం చేయిస్తున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టు సందర్శన కోసం స్థానిక 21వ వార్డు నుండి కార్పొరేటర్ కొమ్మ శ్రీనివాసరావు నాయకత్వంలో 9 బస్సుల్లో ప్రజానీకం బయలుదేరారు. ఈ బస్సు లకు ఆర్యాపురం బ్యాంక్ చైర్మన్ చల్లా శంకరరావు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్న తీరు పరిశీలిస్తే రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పడుతున్న కష్టం అందరికి తెలుస్తుందన్నారు.

రాష్ట్రాభివృద్ధికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ప్రత్యక్ష నిదర్శనమన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం నుండి నిధులు సకాలంలో రాకపోయినా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అష్టకష్టాలకోర్చి నిర్మాణం చేస్తున్నారన్నారు. ఆర్యాపురం బ్యాంక్ డైరెక్టర్లు సూరంపూడి శ్రీహరి, పోలాకి పరమేష్, నాయకులు నల్లం శ్రీను, కురగంటి సతీష్, మళ్ల వెంకట్రాజు, నిమ్మలపూడి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అడుగు పెట్టే అర్హత మోడీకి లేదు : మధు

రాజమహేంద్రవరం, ప్రభన్యూస్ ప్రతినిధి : ప్రత్యేక హెూదా, విభజన హామీలు అమలు చేయకుండా ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చేసిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి రాష్ట్రంలో పర్యటించే అర్హత లేదని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పేర్కొన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో వామపక్షా ల ఆధ్వర్యంలో బుధవారం ఉదయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హెూదా వస్తే రాష్ట్రం బాగుపడుతుందని, నిరుద్యోగుల జీవితాల్లో ఉపాధి అవకాశాల ద్వారా వెలుగులు నింపుతామని భరోసా ఇచ్చిన మోడీ ఏం చేశారని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేస్తామని, ఢిల్లీకి తలదన్నే విధంగా అమరావతి రాజధాని నిర్మిస్తామని ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం లో విఫలమైన మోడీని రాష్ట్రంలో అడుగు పెట్టనివ్వబోమని మధు హెచ్చరించారు. అందుకే గో బ్యాక్ నరేంద్రమోడీ అంటూ ఈనెల 9 వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఆందోళన చేయాలని పిలుపునిచ్చారు. 10 వ తేదీన చలో గుంటూరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి అరుణ్, నగర సహాయ కార్యదర్శులు తోకల ప్రసాద్, వంగమూడి కొండల రావు, సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ కార్యదర్శి కే . జోజి, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఏవి రమణ, ప్రభాకర్ రావు, సిపిఎం నగర కార్యదర్శి పోలిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మురమళ్లలో బ్రహ్మణ మోక్ష భూమికి భూమి పూజలు



ఐ.పోలవరంప్రభన్యూస్ : పావన వృద్ధ గౌతమి నదీతీరం మైన మురమళ్ల క్షేత్రంలో రమణయ్య సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం మోక్ష భూమి నిర్మా ణాన్ని భూమిపూజకార్యక్రమంఅత్యం శాస్త్రీయంగా సంప్రదా యంగా జరిగింది. స్థలదాత లు పుల్లా పంతుల శర్మ, బంగారయ్య శర్మ,పుల్లాపంతుల సుబ్రహ్మణ్యశర్మ చేతులమీదుగా భూమి పూడ కుటెంకాయలు కొట్టారు .దాతలు సహయసహకారంతో సుమారు 20లక్షలవ్యయంతో ఈనిర్మాణం చేపట్టడం జరుగుతుంది. సత్ బ్రహ్మణ సంఘం బ్రహ్మణ సామాజిక వర్గం నిత్యవిధులు దహన సంస్కారాలు నిర్వర్తించుకునే వీలుగా రూపకల్పం చేస్తున్నాట్లు సంఘం ప్రతినిది నాగాభట్ల రవిప్రసాద్ శర్మ ,ఏడుకొండలు తెలిపారు. గతంలో బ్రహ్మణ సామాజిక వర్గాని కీ ఎవ్వరైనా మృతిచెందితే కార్యక్రమాల నిర్వహణ అత్యంత దుర్భరంగా వుండేది లోతట్టు ప్రాం తం నదీ పరీవాహర ప్రాంతం కావటం వల్ల వరదలుభారీ వర్షాలు కుఆప్రాంతం తరుచు ముంపుకు గురియ్యేది. ఇకపై ఇటువంటి ఇబ్బందులు లేకుండా ఉండే విధంగా అన్నివిధాల వెసులు బాటుగా వుండే విధంగా మోక్ష భూమి నిర్మాణం టెక్నికల్ నాలెడ్జ్ తో మోడల్ గా కైలాస్ భూమిని తలదన్నే రీతీలో ఇక్కడ నిర్మాణం బ్రహ్మణ సామాజిక వర్గం చురుగ్గా చేపడుతుంది. జిల్లాలో నేకాదు రాష్ట్రంలో ఏప్రాంతం వారైనా ఇక్కడ కార్యక్రమాలు నిర్వహించుకునే వీలు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే మోక్షభూమి నిర్మాణాన్ని విరివిగా విరాళాలు అందించాలని బ్రహ్మణ సంఘం ప్రతినిధులు ఆకెళ్ల సుబ్రహ్మణ్యంశర్మ, దువ్వూరి వీరవెంకట సుబ్బారావు, గాదే శ్యామల రావు, పెటేటి శ్యామల కుమార్ , నాగాభట్లరమేష్ , ఆకెళ్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.



కాకినాడ డివిజన్

కాకినాడ రూరల్, కరప, తాళ్ళరేవు, కాజులూరు, గొల్లప్రోలు, పెదపూడి, యు.కొత్తపల్లి సామర్లకోట

టిడిపి నుంచి వైకాపాలో చేరికలు

కరప, ప్రభన్యూస్ : కరప మండలం వేళంగి గ్రామం కు చెందిన తెలుగుదేశం జన్మభూమి కమిటీ సభ్యులు జవ్వాది రాంబాబు,కొప్పిశెట్టి గోవిందు,పితాని వీర్రాజు,వనుం అప్పారావు,తదితర నాయకులు ఖండవల్లి సత్యనారాయణ, సానా శ్రీను ఆధ్వర్యంలో వై కా పా లో చేరారు.వారికి పార్టీ కాకినాడ పార్లమెంటు అధ్యక్షులు కురసాల కన్నబాబు కండువాలు వేసి పార్టీ లో చేర్చుకున్నారు. వైఎస్సార్ కుటుంబం లోకి వారిని స్వాగతించారు. కరప మండలం లోని 23 గ్రామాల నుంచి వై కా పా లో చేరికలు రోజు రోజుకు పెరుగుతున్నాయి అని అధికార పార్టీ బలహీన పడుతోంది అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామకమిటీ అధ్యక్షుడు జీలకర్ర దుర్గారావు,పాండ్రంకి వెంకన్న,పిల్లివీరబాబు,అవుగడ్డి సత్యనారాయణ, పంపన సూరిబాబు,గొల్లపల్లి ప్రసాదరావు,మారేళ్ల వెంకట రమణ,చోడిశెట్టి చంటి,ఒంటెద్దు వీరబాబు,భోగిరెడ్డి సూర్యనారాయణ,వెలుగుబంటిసుబ్బారావు,కర్రి చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠలో కన్నబాబు



కరప, ప్రభన్యూస్ : మండల పరిధిలోని వేళంగి కొత్తపేట గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో శ్రీ సీతారామ, శ్రీ ఆంజనేయస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం బుధవారం ఘనమ్ గా జరిగింది.ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంటు జిల్లా అధ్యక్షులు కురసాల కన్నబాబు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు.ప్రజలు ఆధ్యాత్మికత వైపు వెళ్లడం శుభపరిణామం అన్నారు. ఆలయ పూజలు వల్ల అందరిలో ఐకమత్యం, శాంతి కలుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఖండవల్లి సత్యనారాయణ, జీలకర్ర దుర్గారావు, పాండ్రంకి వెంకన్న,సానా శ్రీను,వనుం రాంబాబు,నీలపల్లి సూర్యనారాయణ, కొప్పిశెట్టి గోవిందు,పిల్లి వీరబాబు,పంపన సూరిబాబు,గొల్లపల్లి ప్రసాదరావు,మారేళ్ల వెంకటరమణ, చోడిశెట్టి రాంబాబు,ఒంటెద్దు వీరబాబు, కర్రి చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

బూత్ కన్వీనర్లకు శిక్షణ

కరప, ప్రభన్యూస్ : తెలుగు దేశం పార్టీ బూత్ స్థాయి నుంచి ఓటర్లకు దగ్గరయ్యే ప్రయత్నాలు మొదలెట్టింది. ఇందులో భాగంగా పార్టీ సేవా మిత్రా, బూత్ కన్వీనర్, ఏరియా కోఆర్డినేటర్ వ్యవస్థలు నెల కొల్పింది. బుధవారం కరప లో బూత్ కన్వీనర్లు, ఏరియా కోఆర్డినేటర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. వీరందరికీ పార్టీ తరపున సిమ్ కార్డు తో కూడిన సెల్ ఫోన్ లు ఇవ్వడంతో సేవా మిత్రా యాప్ ఎలా డౌన్లోడ్ చేయాలి, ఎలా వినియోగించాలి, అందులో ఓటర్ల వివరాలు, ఇప్పటికే గుర్తించిన టిడిపి, ప్రతిపక్షా ల ఓటర్లు వివరాలు ,తటస్తుల ఓట్లు ఉండడం తో తటస్థులను ఆకర్షించేందుకు నిత్యం వారిని కలవాలని శిక్షణ కోఆర్డినేటర్లుగా రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి విచ్చేసిన ప్రతినిధులు ఎన్ వాసు యాదవ్, ఎం శివ ప్రసాద్, పి ఆనంద్, సిహెచ్ సాయి కృష్ణ, బి యశ్వంత్‌లు వెల్లడించారు.యాప్‌ని ఎలావినియోగించాలి, జరిగే కార్య క్రమాలు ఎలా అప్లోడ్ చేయాలి, పార్టీ కార్యక్రమాల్లో ఎలా భాగస్వామ్యం తీసుకోవాలి, సేవ మిత్రల నుంచి ఏరియా కోఆర్డినేటర్ వరకు చేయవలసిన విధులు, దీనికి పార్టీ తరపున ఇచ్చే ర్యాంకింగులు గురించి వివరించారు. ప్రతిరోజు ఉదయం ఏడున్నర గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహిస్తున్న కాన్ఫరెన్స్ వివరాలు కూడా ఇందులో పాల్గొన్న వారికి తెలిసే విధంగా ఫార్మేట్ రూపంలో పెడుతున్నామని వెల్లడించారు. మరో 75 రోజులు ఎన్నికలకు గడువు ఉన్నందున సైనికుల్లా పనిచేయాలని సూచించారు. మండల పార్టీ అధ్యక్షుడు దేవు వెంకన్న, ఏరియా కోఆర్డినేటర్ సాంబశివరావు వివరాలు అందజేశారు. సమావేశంలో నాయకులు పీజీ సత్య నారాయణ, బుంగ సింహాద్రి, నక్క నాగేశ్వరరావు, వెంకటలక్ష్మి, గుబ్బల ప్రసాద్ ,అడపా వీరభద్రరావు, పంపన సత్య, నరాల రామకృష్ణ, నల్లా అన్నవరం, వై విష్ణు, ఎం ఏ స్వామి, జగ్గారావు, వాసంశెట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఎ.ఎఫ్.ఐ. , యు.టి.ఎఫ్ ఆద్వర్యంలో ప్రజ్ఞావికాస పరిక్షలు

శంఖవరం ప్రభన్యూస్ : పదోవతరగతి పరిక్షల్లో విద్యార్థుల్లో భయాన్ని పోగోట్టేందుకు మండలంలోని పదవ తరగతి విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆద్వర్యంలో ప్రజ్ఞావికాసపరిక్షలు నిర్వహించారు. స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం నిర్వహించిన పరిక్షల్లో 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు .ప్రశ్నాపత్రాన్ని మండల విద్యాశాఖాదికారి రమణ విడుదల చేసారు.ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ ఈ సంవత్సరం మార్చి నెలలో జరగబోయే పదవ తరగతి పరిక్షల్లో విద్యార్థులు అదికశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రజ్ఞావికాసపరిక్షలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.ఇలాంటి పరిక్షల ద్వారా వారిలో ప్రతిభను వెలికితీయడానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రతి విద్యార్థి ఉత్తమపలితాలు సాదించడానికి ముందస్తు మార్గాన్ని చూపుతాయన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల కార్యదర్శి పార్దసారది, ఎస్ఎఫ్ఐ మండల అద్యక్షుడు దేవిశ్రీప్రసాద్ , ఎస్ఎఫ్ఐ నాయకులు బి.శివరాజ్, ఆనంద్, వెంకటరమణ, నాగేంద్ర, వరహాలు,శ్రీహరి తదితరులుపాల్గొన్నారు.

పరుగో .. పరుగు

.దేహ దారుఢ్య పరీక్షలకు రంగం సిద్దం .. నేటినుంచి ప్రారంభం

కాకినాడ క్రై ంప్రభన్యూస్ : పోలీసు ఉద్యోగాల భర్తీ ప్రక్రియకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. అందులోభాగంగాఇటీవల విడుదలైన కానిస్టేబుల్స్ ప్రాథమిక పరీక్షను పూర్తి చేసి శరీర దారుఢ్య పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది . కాకినాడ పోలీస్ పెరేడ్ గ్రౌండ్ జిల్లా పోలీస్ కార్యాలయం లోఏర్పాట్లుపూర్తి చేసింది. 7నుంచి జరిగే శరీర దారుఢ్య పరీక్షల్లో తమ సత్తాచూపాల్సి ఉంది .యూనిఫాం ఉద్యోగాలు ఏదైనా సరే నిబద్ధతో పరీక్షలకు సన్నద్ధమవ్వాలిపరుగుతో పాటు నిర్వహించే లాంగ్ జంప్ లోనూ అ భ్యర్థులు ప్రతిభ చూపించాల్సి ఉంది. సివిల్ కానిస్టేబుల్స్ పురుషులు, స్త్రీలు, ,ఎఆర్ ,ఎపిఎస్ పి ,వార్డర్ ,ఫైర్ మెన్ పోస్టులకు సంబందించి ఉద్యోగాల భర్తీకి ఈపోటీలను నిర్వహిస్తున్నా రు. జిల్లాలో 20వేలమందికి పైగా అభ్యర్దులు కానిస్టేబుల్ పరీక్షలో పోటిపడగా 10వేల మంది అభ్యర్దులు రెండో దశ దేహదారుఢ్య పోటీలకు ఎంపిక య్యారు. ఈనెల 7నుంచి 16వతేదీ వరకు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో ఈపరీక్షలు నిర్వహించనున్నా రు. మొదటి అభ్యర్థుల విద్యార్థత ధ్రువ పత్రాలు పరిశీలించి నఅనంతరం ఛాతి , ఎత్తు కొలతలను తీసుకుంటారు. అనంతరం మొదటి 1600మీటర్లు పరుగుపందెం, అనంరం లాంగ్‌జంప్ , 100మీటర్ల పరుగుపందెం నిర్వహించి తుది పరీక్షలకు ఎంపిక చేయనున్నారు.

మెలకువలుపాటించాలి

అభ్యర్థులకు ఫిజికల్ ఫిట్ నెస్ పరీక్షలు 16 తేదీ వరకు జరుగుతుండటంతో అభ్యర్దులు చాలాజాగ్రత్తగా సాధన చేయాలి ,గాయాల పాలవ్వకుండా సరైన విధానంలో మైదానంలో సాధన చేయాలి. సూర్యోదయంఅయ్యేలోపు పరుగు పూర్తిచేయాలి, రహదారిపై పరుగు తీయడం చాలాప్రమాదం శరీర దారుఢ్య పరీక్షలకు వెళ్లే సమయానికి శరీరాన్ని ఉత్సాహంగా తయారు చేయాలి, లాంగ్ జాంప్ సాధన చేసిటప్పుడు అభ్యర్దులు ఎక్కువగా ప్రమాదాల బారిన పడే అవకాశంఉంది. పరీక్షలలో పాల్గొనే సమయానికి అభ్యర్దులు ఆరోగ్యంగా ఉండాలి.

జాగ్రత్తలు పాటించాలి..

దేహదారుఢ్య పరీక్షలకు వెళ్ళినప్పుడు ఉదయం నుంచి సాయంత్రం వరకు పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుంది. అభ్యర్థులు ఎక్కువ మంది ఉంటారు కనుక ఎప్పుడు పిలుస్తారో తెలియక ఉదయంనుంచి ఏం తినకుండా అలాగే ఉండిపోతారు. ఇదిచాలా ప్రమాదకరం ఉదయాన్నే ఏదైనా అల్పాహారం తీసుకోవాలి. అనంతరం పాలుకొబ్బరి నీళ్లు లాంటివి దగ్గర ఉంచుకోవాలి ఉదయాన్నే ఏం తినకుండా ఈవెంట్స్ కు వెళ్లే అభ్యర్దులు చాలాఇబ్బందులు ఎదుర్కొంటారు. వంద మీటర్లు 15సెకండ్లుపురుషులు, స్త్రీలు 18సెంకడ్లుస,1600మీటర్లు పురుషులు 8నిమిషాలు, మహిళాలు 10నిమిషాలులాంగ్ జంప్ పురుషులు 3.60మీటర్లు, స్త్రీలు 2.75మీటర్లు సాదించాలి.

పక్కగా అభ్యర్దులు ఎంపిక ..జిల్లాఎస్ పి

కానిస్టేబుల్ అభ్యర్థుల ఎంపిక పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు జిల్లాఎస్ పి విశాల్ గున్ని తెలిపారు.పరుగు పోటీలు , దేహదారుఢ్య పరీక్షలతో పాటు ప్రతి ఈవెంట్ సీసీ కెమెరాలుపొందుపరచడం జరుగుతుందన్నా రు. ఎఎస్ పినుంచి కానిస్టేబుల్ స్దాయి వరకు విధులు నిర్వహించడం జరుగుతుందన్నా రు.

బాబూ..నిన్ను నమ్మం



కరప, ప్రభన్యూస్ : మండల పరిధి లోని కూరాడ గ్రామంలోవై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో బాబూ..నిన్ను నమ్మం కార్యక్రమం నిర్వ హించారు .పార్టీ కాకినాడ పార్లమెంటు అధ్యక్షులు కురసాల కన్నబాబు ఆద్వర్యంలో ఇది జరిగింది. చంద్రబాబు జిమ్మిక్కులకు పాల్పడుతూ కల్లబొల్లి వాగ్దానాలు చేస్తున్నారు అని ఆరోపించారు.గత ఎన్నికల్లో ఇచ్చినఏ హామీ ని అమలు చేయకుండా తిరిగి కొత్త హామీలు ప్రకటిస్తూ ప్రజలను బురిడీ కొట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.బాబు ను జనం నమ్మే స్థితిలో లేరని అందుకె బాబు నిన్ను నమ్మం పేరిట తమ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమంలు నిర్వహిస్తూ ప్రజలకు వాస్తవాలు చెబుతున్నాఈన్నారు. జగన్ అధికారం లోకి వస్తే పింఛన్ రూ 3 వేలు ఇస్తామని ప్రకటించారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కర్నాసుల సీతారామాంజనేయులు, రావుల ప్రసాద్,వెలుగుబంట్ల సత్తియ్య కాపు,వెలుగుబంట్ల నారయ్య,గ్రామకమిటీ అధ్యక్షుడు వాసంశెట్టి కొండ,చిన్నం వెంకటేశ్వరరావు,వాసంశెట్టి సాయి,వాసంశెట్టి నాని,కొప్పిశెట్టి గంగరాజు,గుత్తుల బాలాజీ,వెలుగుబంట్ల రమేష్,కడియం సూర్యనారాయణ, పంపన హరి,రెడ్డి దుర్గారావు,రెడ్డి సూర్యనారాయణ, వెలుగుబంట్ల శ్రీనివాసు,గరగ రాజు,దుగ్గన సూరిబాబు,రావుల సత్యారావు, తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణుల పట్ల సీఎం చిత్తశుద్ధికి బడ్జెట్ కేటాయింపు నిదర్శనం

కరప, ప్రభన్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు బ్రాహ్మణ పక్షపాతి అని పేద బ్రాహ్మణుల పట్ల ఆయనకు విశేష ఆదరాభిమానాలు ఉన్నాయని బ్రాహ్మణ కార్పొరేషన్ జిల్లా ఆర్గనైజర్లు పేర్కొన్నారు. 2019..20 ఓటాన్ అకౌంట్ బడ్జెట్ లో బ్రాహ్మణ కార్పొరేషన్ కు రూ 100 కోట్లు కేటాయించిన సందర్భంగా బుధవారం కరప శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో బ్రాహ్మణ నాయకులు సమావేశమయ్యారు. కార్పొరేషన్ జిల్లా ఆర్గనైజర్లు రాణి శ్రీనివాస్, డీ హెచ్ వి సాంబశివ రావులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు బ్రాహ్మణ సామాజిక వర్గం రుణపడి ఉందన్నారు. అత్యధికంగా రూ 100 కోట్లు ఈ బడ్జెట్లో లో బ్రాహ్మణుల కోసం కేటాయించారని వారు వెల్లడించారు. ఈ నిధుల వల్ల భారతి, కశ్యప, గరుడ, వశిష్ట, వేదవ్యాస తదితర పథకాలకు నిధుల కొరత ఉండదన్నారు. ఈ నెల 5, 6, 7 తేదీలలో కశ్యప పథకానికి పింఛన్ల కోసం కొత్తగా దరఖాస్తులు తీసుకుంటున్నారని ఇక అవి మంజూరు ఇచ్చేందుకు నిధుల కొరత ఉండదని వారు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, దేవాదాయ మంత్రి కేఈ కృష్ణమూర్తి, ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్పలకు కృతజ్ఞతలు తెలిపారు. బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనంద సూర్య, ఎండి డాక్టర్ మొవ్వ పద్మ ల నేత త్వంలో కార్పొరేషన్ అభివృద్ధి పథంలో పయనిస్తోంది అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పేరిట వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు పెద్దింటి గోపాలకృష్ణ, అల్లంరాజు బాబి, వరాహ నరసింహ మూర్తి ,వడ్డాది సత్తిబాబు, విలపర్తి చంటి, సి హెచ్ వి రమణ మూర్తి, అనంతాచార్యులు, దుర్గాప్రసాద్, గోపి, మణికంఠ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

గొల్లలమామిడాడ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షునిగా రామలక్ష్మణులు

పెదపూడి, ప్రభన్యూస్ : గొల్లలమామిడాడ రెడ్డి సంక్షేమసంఘం అధ్యక్షునిగా సబ్బెళ్ళ రామచంద్రారెడ్డి(రామలక్ష్మణులు)నుఎన్నుకున్నారు. గొల్లలమామిడాడలో బుధవారం జిల్లా రెడ్డి సంక్షేమసంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా సబ్బెళ్ళ రామచంద్రారెడ్డి (రామలక్ష్మణులు) ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా డా॥ కోనాల తమ్మిరెడ్డితో పాటు మిగిలిన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.







గోదావరిలో ఎన్నికల సమరం

తూర్పున సినీ రాజకీయం..
కొందరు హిట్టయ్యారు..
ఇంకొందరు ఫ్లాపయ్యారు..
మరికొందరు పోటీపడుతున్నారు

ప్రకృతి అందాలకు ప్రసిద్ధిగాంచిన గోదావరి జిల్లాల్లో తెలుగు సినీపరిశ్రమకు విడదీయరాని అనుబంధం ఉంది. ఈ గోదావరి అందాలు ఎన్నో సినిమాల్లో తెరకెక్కాయి. అదే మాదిరిగా సినీప్రముఖులు రాజకీయాల్లోనూ కీలకపాత్ర పోషిస్తూ వస్తున్నారు. రాజకీయాలకు, సినీపరిశ్రమకు అనుబంధం ఈనాటిది కాదు. ముఖ్యంగా ఎన్‌టి.రామారావు టీడీపీని ఆవిర్భవించినప్పటినుంచి అనేకమంది సినీ ప్రముఖులు రాజకీయాల్లోకి వచ్చారు. తూర్పుగోదావరి జిల్లాలో కూడా అదే మాదిరిగా రాజకీయాల్లోకి వచ్చి కొందరు హిట్ కాగా మరికొందరు అట్టర్‌ఫ్లాపయ్యారు. ఇంకొందరు సినీ ప్రముఖులు రాజకీయ భవిష్యత్‌ను పరీక్షించుకునేందుకు పోటీపడుతున్నారు. వారి వివరాలను ఓసారి పరిశీలిద్దాం..

రావు గోపాలరావు నాంది

మనిషి అన్నాక కూతంత కళాపోషణ ఉండాలి.. అని చాటిచెప్పిన ప్రముఖ నటుడు రావుగోపాలరావుకు ఎన్‌టి.రామారావు రాజ్యసభ సీటుకు ఎంపిక చేసారు. కాకినాడ సమీపంలోని గంగనాపల్లికి చెందిన రావుగోపాలరావు 1986 ఏప్రిల్ 3నుంచి 1992 ఏప్రిల్ 2వరకు టీడీపీనుంచి రాజ్యసభ సభ్యునిగా వ్యవహరించారు. ఎన్‌టి.రామారావుకు ఆయనతో ఉన్న సాన్నిహిత్యంతో ఈ కీలకపదవిని అప్పగించారు.

గెలిచి ఓడిన జమున

సినీరంగంలో సత్యభామాగా ఓ వెలుగు వెలిగిన జమున జిల్లాలో గెలిచి ఓడారు. 1989 ఎన్నికల్లో అప్పటి రాజమహేంద్రవరం పార్లమెంట్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసారు. జిల్లాలో పార్లమెంట్ తొలిమహిళ అభ్యర్థి కావడం, అప్పటి ముఖ్యమంత్రి ఎన్‌టి.రామారావును తనదైన శైలిలో విమర్శించడం మహిళాలోకాన్నే కాక నియోజకవర్గ ప్రజలను కూడా విశేషంగా ఆకట్టుకున్నారు. అందుకనే అప్పటి టీడీపీ అభ్యర్థి చుంద్రు శ్రీహరిరావుపై 53.63శాతం ఓట్లతో విజయం సాధించారు. కానీ ఆమె ఆ పదవిలో రెండేళ్ళు మాత్రమే కొనసాగారు. 1991లో మధ్యంతర ఎన్నికలు రావడంతో జమున కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగారు. అయితే మండపేటకు చెందిన టీడీపీ అభ్యర్థి కేవిఆర్.చౌదరి 51.54శాతం ఓట్లతో విజయం సాధించారు. ఆ తర్వాత మళ్ళీ జమున రాజమహేంద్రవరంవైపు కన్నెత్తి చూడలేదు.

ఓడి గెలిచిన మురళీమోహన్

సినీరంగంలో వారాలబ్బాయిగా గుర్తింపు పొందిన మాగంటి మురళీమోహన్ రాజమహేంద్రవరం పార్లమెంట్ నుంచి ఓడి గెలిచారు. పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు ప్రాంతానికి చెందిన మురళీమోహన్ 2009లో టీడీపీ అభ్యర్థిగా పోటీచేసారు. అప్పుడు టీడీపీ, కాంగ్రెస్‌తోపాటు చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ బరిలో ఉంది. మురళీమోహన్ సినీనటుడుగా ఆదరించాలనుకున్నా మరోపక్క చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ ఆయనను వెంటాడింది. గెలుపు అంచులవరకు వచ్చి మాటల మాంత్రికుడుగా ప్రసిద్ధిచెందిన కాంగ్రెస్ అభ్యర్థి ఉండవల్లి అరుణకుమార్‌పై స్వల్పఓట్ల తేడాతో ఓటమి చెందారు. మొత్తం 10,18,762ఓట్లు పోలవ్వగా అరుణకుమార్‌కు 3,57,449ఓట్లు రాగా మురళీమోహన్‌కు 3,55,302ఓట్లు వచ్చాయి. అయితే ఇదే స్థానంనుంచి పోటీచేసిన మరో సినీ హీరో కృష్ణంరాజుకు 2,53,437ఓట్లు వచ్చాయి. ఈ ఎన్నికల విచిత్రం ఏంటంటే జిల్లా పరిధిలోని రాజమహేంద్రవరం రూరల్, రాజానగరం, పశ్చిమగోదావరి జిల్లా నిడదవోలు, గోపాలపురం, కొవ్వూరు అసెంబ్లీ స్థానాల్లో టీడీపీ విజయఢంకా మోగించింది. కానీ ఒక్క అనపర్తి నియోజకవర్గంలోనే ఉండవిల్లికి 76,839ఓట్లు రాగా మురళీమోహన్‌కు 36,274ఓట్లు వచ్చాయి. దీంతో ఆయనకు ఓటమి తప్పలేదు. కానీ 2014 ఎన్నికలు వచ్చేసరికి ప్రజలను విశేషంగా ఆకట్టుకుని బ్రహ్మాండమైన మెజార్టీతో గెలుపొందారు. వైకాపా అభ్యర్థి బొడ్డు వెంకటరమణచౌదరిపై మురళీమోహన్ 1,68,833ఓట్ల ఆధిక్యంతో గెలుపొంది సత్తా చాటుకున్నారు.

బాబూమోహన్ పాయే..

తెలుగు సినీ ప్రేక్షకులను హాస్యంతో అలరించిన బాబూమోహన్‌ను జిల్లా ప్రజలు ఆదరించలేదు. 1996లో కాంగ్రెస్‌పార్టీకి ఏకైక ఎమ్మెల్యేగా ఉన్న బత్తిన సుబ్బారావు(ముమ్మిడివరం) మృతిచెందడంతో ఉపఎన్నికలు వచ్చాయి. తెలంగాణా ప్రాంతానికి చెందిన బాబూమోహన్ ఎన్‌టీఆర్ టీడీపీ అభ్యర్థిగా అక్కడి ప్రజలు ఓడించారు. అయినప్పటికీ ఏదోరకంగా తన సినీగ్లామర్‌తో గెలవాలని అదే సంవత్సరం వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్‌టీఆర్ టీడీపీ అభ్యర్థిగా పోటీచేసారు. అయినప్పటికీ కోనసీమ ప్రజలు ఆయనను ఓడించారు. కేవలం 22.6శాతం(1,43,178) ఓట్లు మాత్రమే వచ్చాయి. అయితే బాబూమోహన్ బరిలో ఉండడంవల్ల టీడీపీ అభ్యర్థి జీఎంసి.బాలయోగి ఓటమి చెందాల్సి వచ్చింది. కాంగ్రెస్ అభ్యర్థి కేవీఎస్ఆర్.మూర్తి విజయఢంకా మోగించారు. ఎన్‌టీఆర్ టీడీపీ గుర్తు సింహం ఎక్కి అసెంబ్లీ, పార్లమెంట్‌కు వెళ్ళాలనే బాబూమోహన్ ఆశయం నెరవేరలేదు. ఆ తర్వాత మళ్ళీ ఆయన జిల్లా రాజకీయాల జోలికి వెళ్ళకుండా సొంత నియోజకవర్గంలో పోటీచేసి టీడీపీ, టీఆర్ఎస్ పార్టీల్లో విజయఢంకా మోగించి మంత్రి అయ్యారు.

జయప్రదం అవ్వలేదు..

టాలీవుడ్, బాలీవుడ్‌ల్లో సినీతారగా ఓ వెలుగు వెలిగిన రాజమహేంద్రవరంకు చెందిన జయప్రద జిల్లా రాజకీయాల్లో రాణించలేదనే చెప్పాలి. 1998లో టీడీపీ టిక్కెట్‌కు ప్రయత్నించగా విశాఖకు చెందిన ఎంవిఎస్.మూర్తి తన్నుకుపోయారు. 13నెలల వ్యవధిలో వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో టిక్కెట్ జయప్రదదేనని అందరూ భావించినప్పటికీ టీడీపీ, బీజేపీ పొత్తులో భాగంగా బీజేపీకి చెందిన ఎస్‌బిపిబికే.సత్యనారాయణ రావు(చంటిదొర)కు కేటాయించారు. కానీ ఆ తర్వాత రాజమహేంద్రవరం కేంద్రంగా ఆమెకు రాజ్యసభకు టీడీపీ పంపించింది. దీంతో ఆమె జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించారు. అయితే ఆ తర్వాత రాష్ట్ర రాజకీయాలు వదిలి ఉత్తరప్రదేశ్ రామ్‌పూర్ నియోజకవర్గంనుంచి 2004లో సమాజ్‌వాద్‌పార్టీనుంచి 85వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అయితే ప్రస్తుతం వైకాపాలో చేరి రాజమహేంద్రవరం పార్లమెంట్ నుంచి పోటీచేస్తారనే విస్తృతప్రచారం జరుగుతోంది. ఇప్పటికే దీనికి సంబంధించి జగన్‌ను కలిసినట్లు తెలుస్తోంది.


రావు గోపాలరావు, జమున, మురళీమోహన్, బాబూమోహన్, జయప్రద


మార్గాని భరత్, ఆలీ, హేమ, కృష్ణంరాజు, జివి.సుధాకర్‌నాయుడు

సినిమానుంచి రాజకీయాల్లోకి..

ఓయ్.. నిన్నే.. సినీ హీరో రాజమహేంద్రవరంకు చెందిన మార్గాని భరత్ గత ఎన్నికల్లో టీడీపీ రూరల్ టిక్కెట్‌ను ఆశించారు. ఆయన తండ్రి మార్గాని నాగేశ్వరరావు సుదీర్ఘకాలంగా రాజకీయాల్లో ఉన్నారు. రెవెన్యూమంత్రి, ఉపముఖ్యమంత్రి కేఇ.కృష్ణమూర్తికి వీరికి సన్నిహిత సంబంధం ఉంది. అయినప్పటికీ రాజకీయాలు కలిసిరావాలని భరత్ సినీరంగంపై దృష్టిపెట్టారు. పలు సినిమాలను తెరకెక్కించేందుకు సన్నద్ధమవుతుండగా వైకాపా అధినేత జగన్మోహన్‌రెడ్డి భరత్‌ను పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన రోజునే పార్లమెంట్ నియోజకవర్గ పగ్గాలను అప్పగించారు. ఆయన ఏ మేరకు రాజకీయాల్లో రాణిస్తారనేది వేచి చూడాల్సిందే.

కాకినాడలో రెబల్‌స్టార్

సినీ పరిశ్రమలో రెబల్‌స్టార్‌గా ప్రసిద్ధికెక్కిన కృష్ణంరాజుకు జిల్లా రాజకీయాల్లో గెలుపోటములు తప్పలేదు. కేంద్ర బీజేపీ అధ్యక్షులు వాజ్‌పాయ్ హయాంలో జరిగిన 1998 పార్లమెంట్ ఎన్నికల్లో కాకినాడ పార్లమెంట్ అభ్యర్థిగా ఎలాంటి పొత్తులు లేకుండా పోటీచేసి ఈయన విజయం సాధించారు. అయితే 1999లో వచ్చిన ఎన్నికల్లో కృష్ణంరాజుకు కాకినాడ టిక్కెట్ దక్కలేదు. దీంతో సొంత నియోజకవర్గమైన పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం నుంచి పోటీచేసారు. తిరిగి పదేళ్ళ తర్వాత రాజమహేంద్రవరం పార్లమెంట్ పిఆర్‌పి అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఈయనపై టీడీపీ అభ్యర్థిగా మరో సినీప్రముఖుడు మురళీమోహన్ ఉండడంతో మధ్యలో కాంగ్రెస్ అభ్యర్థి ఉండవిల్లి అరుణకుమార్ స్వల్ప ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

పాపం హేమ

తెలుగు ప్రేక్షకుల కుటుంబసభ్యురాలిగా గుర్తింపు పొందిన హేమ గత ఎన్నికల్లో ఘోరపరాజయం చూడాల్సి వచ్చింది. రాజోలుకు చెందిన ఈమె టీడీపీ కంచుకోట అయిన మండపేటలో జైసమైఖ్యాంధ్రా అభ్యర్థిగా పోటీచేసారు. ఆమెకు ఆ నియోజకవర్గంలో కనీసం పార్టీ కార్యాలయం ఏర్పాటుచేసుకోవడానికి ఇల్లు కూడా అవకాశం ఇవ్వలేదు. హోటల్‌లోనే ఉండి ప్రచారం చేసుకోవాల్సి వచ్చింది. కానీ ఆమె ఎక్కడికెళ్ళినా వేలాది అభిమానులు చూడడానికి తరలివచ్చారు. ఆమెతో కలిసి వేలసంఖ్యలో ఫొటోలు తీయించుకున్నారు. తీరా ఎన్నికల ఫలితాలొస్తే 900ఓట్లు రావడం గగనమైపోయింది. సినీరంగంలో ఎంతో నవ్వుతూ నవ్విస్తూ ఉండే హేమ తిరిగి మండపేట నియోజకవర్గంలోకి రావడం కాదు కదా అసలు రాజకీయాల ఊసే ఎత్తడంలేదు.

ఆలీ సంగతేంటి..?

నవ్వుల రారాజుగా పేరొందిన రాజమహేంద్రవరంకు చెందిన ఆలీ రాజకీయ భవిష్యత్ ఏంటో అర్థంకావడంలేదు. 2009, 2014 ఎన్నికల్లో కూడా ఆయన పోటీ చేయడానికి ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. కానీ ఈసారి ఎలాగైనా పోటీచేయాలని ప్రధానమైన టీడీపీ, వైకాపా, జనసేన పార్టీలతో చర్చలు జరుపుతుండడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. జనసేనపార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌కు అత్యంత ఆప్తుడైన ఆలీ ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబును, ప్రతిపక్షనేత జగన్మోహన్‌రెడ్డిని కూడా కలిసారు. ముస్లీం సామాజికవర్గానికి చెందిన ఆయన వారి సామాజికవర్గం బలంగా ఉన్న నియోజకవర్గాల్లో ఎక్కడ చూసినా పోటీకి సిద్ధమేనని మూడుపార్టీలతో సంప్రదింపులు చేస్తుండడం తీవ్రచర్చనీయాంశంగా మారింది. మరి ఈయన రాజకీయ భవిష్యత్ ఎలా ఉంటుందనేది వేచి చూడాల్సిందే.

రాజకీయం కలిసి రాని జీవి

తెలుగు సినీరంగంలో విలన్ పాత్రతో ఆకట్టుకునే యెరుబండి సుధాకర్‌నాయుడు(జీవీ)కు రాజకీయం కలిసిరాలేదు. ఆలమూరు మండలం బడుగువానిలంకకు చెందిన ఈయన గత ఎన్నికల్లో విశాఖ జిల్లా గాజువాక కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీచేసి ఆ పార్టీ వ్యతిరేకత గాల్లో కొట్టుకుపోయారు. అప్పట్నుంచి అనేక కాపు ఉద్యమాల్లో కీలకంగా వ్యవహరిస్తూ వస్తున్నారు. ఇటీవల వంగవీటి మోహన్‌రంగా బయోపిక్ తీయడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అవకాశం వస్తే రాబోయే ఎన్నికల్లో పోటీ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. అయితే చివరికి ఏమవుతుందనేది వేచి చూడాల్సిందే.

(కొండ్రెడ్డి శ్రీనివాస్, ఆంధ్రప్రభ)

నవరత్నాలు నవ్యాంధ్రప్రదేశ్‌కు మార్గదర్శకాలు

కొత్తపేట, ప్రభన్యూస్ : నవ్యాంధ్రప్రదేశ్ కు నవరత్నాలు మార్గదర్శకంగా నిలుస్తాయని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. బుధవారం స్థానిక పొట్టిశ్రీరా ములు వీధిలో ఆధునీకంగా నిర్మించిన నియో జకవర్గ వైకాపా పార్టీ కేంద్ర కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం అట్ట హాసంగా నిర్వహించారు.మాజీ మంత్రి,ఎమ్మెల్సీ పిల్లి సుభాష్ చంద్రబోస్ నూతన కార్యాల యంను,ఆఫీస్ రూమ్ ను జ క్కంపూడి రాజా ప్రారంభించా రు. ఈసందర్భంగా స్థానిక వైకా పా ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆ ధ్వర్యంలో రావాలి జగన్‌కావాలి జగన్ కార్యక్రమన్ని మాజీ ఎమ్మెల్యే,వైకాపా నాయకులు కూడి పూడి చిట్టాబ్బాయి ప్రారం భించారు.నూతన కేంద్ర కార్యా లయం నుంచి మెయిన్ రోడ్డు, పూరవీధులు గుండా భారీ ర్యా లి ప్రదర్శించారు.ఈసందర్భంగా వైకాపా శ్రేణులు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో నవరత్నాల కాపీ పాలన సాగుతోందన్నారు.చంద్రబాబుకు జగన్‌ఫోబియా వచ్చిందని దుయ్యబట్టారు. 40ఏళ్ల వయస్సుముందు 40ఏళ్ల అనుభవం మొకరిల్లిందన్నారు. అన్నిరంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వైకాపా తో సాధ్య పడుతుందన్నారు. రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి గొల్లపల్లి డేవిడ్‌రాజు,జిల్లా సేవాదల్ చైర్మన్ మార్గాన గాంగధర్,జక్కంపూడి గణేష్,జడ్పి ప్రతిపక్షనేత సాకా ప్రసన్న కుమార్, జడ్పిటిసి మద్దూరి సుబ్బలక్ష్మి,రావులపాలెం ఎంపిపి కోట చెల్లయ్య,కర్రి పాపా రాయుడు,బండారు సత్తిరాజు,మండలకన్వీనర్లు ముత్యాల వీరభద్రరావు పాల్గొన్నారు.



రామాలయ ప్రారంభంలో జనసైనికులు

కరప,ప్రభన్యూస్: మండల పరిధిలోని వేళంగిలో నూతన రామాలయ ప్రతిష్టా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన కీలక నాయకులు హాజరు అయ్యారు. ప్రత్యేక పూజలు చేసారు. ఆపార్టీ ముఖ్య నాయకులు జ్యోతుల వెంకటేశ్వరరావు, డా చప్పిడి వెంకటేశ్వరరావు, శాకా శ్రీనివాస్,బొండా సూర్యారావు, తదితరులు పాల్గొన్నారు.పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఆధ్యాత్మికత వల్ల సమాజంలో శాంతి సౌఖ్యాలు వెల్లివిరుస్తాయని ఈసందర్భంగా వారు పేర్కొన్నారు. ఆలయ ప్రతిష్టా, పూర్ణాహుతి కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు స్దానిక కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

ఘనంగా చింతాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

ప్రత్యేక పూజలు చేసిన హోమ్‌మంత్రి రాజప్ప



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మంత్రి చినరాజప్ప

పెద్దాపురం, ప్రభన్యూస్ : పెద్దాపురం మండలం సిరివాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ చింతాలమ్మ అమ్మవారి ఆలయాన్ని, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఉపముఖ్యమంత్రి మరియు హెూం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హెూం మంత్రి చినరాజప్ప మాట్లాడుతూ హిందూ సాంప్రదాయాలలో గ్రామ దేవతను పూజించే ఆచారం అనాదిగా వస్తుందని అలాగే ప్రతి గ్రామానికి ఒక గ్రామ దేవత ఉండడం హిందూ సాంప్రదాయానికి నిదర్శనమని ఆయన అన్నారు. అనంతరం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన పసుపు-కుంకుమ, వృద్ధాప్య ఫించన్ల పంపిణి కార్యక్రమంలో మాట్లాడుతూ సిరివాడ గ్రామంలో ఎన్నడూ లేని విధంగా సిసిరోడ్ల నిర్మాణం, నూతనంగా గ్రామ పంచాయతీ భవనం, పార్కు, రోడ్డు విస్తరణ, తదితర అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని, అంతేకాకుండా వృద్ధాప్య ఫించన్లు రూ.1000 నుండి 2000 పెంచామని, పసుపు-కుంకుమ క్రింద రూ.10వేలు ఆర్ధిక సహాకారం మూడు విడతలుగా అందిస్తున్నామని, గత నాలుగున్నర సంవత్సరాలలో పెద్దాపురం నియోజకవర్గంలో అవసరాల మేరకు నూరుశాతం పనులు పూర్తిచేశామని హెూం మంత్రి చినరాజప్ప తెలిపారు. అనంతరం ఫించన్లు, పసుపు-కుంకుమ చెక్కులు లబ్దిదారులకు అందజేశారు. రూ.10 లక్షలతో నిర్మిస్తున్న కాపు కళ్యాణ మండపానికి మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట ఏఎంసి ఛైర్మన్ పాలకుర్తి శ్రీనుబాబు, టిడిపి జిల్లా నాయకులు కమ్మిల సుబ్బారావు, ఎంపిడిఓ పి.వసంతమాధవి, ఎపిఎం వేదకుమారి, ఆలయ పాలక మండలి సభ్యులు, గ్రామ నాయకులతో పాటు, చుట్టు ప్రక్కల పరిసర ప్రాంతాల భక్తులు వందలాది సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం నూతనంగా నిర్మించిన ఆలయం వద్ద ఆలయ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.



గల్లీ నుంచి ఢిల్లీకి..

జంతర్ మంతర్ వద్ద కరప యువతి నృత్యం





(కరప, ప్రభన్యూస్) దాదాపు దశాబ్దన్నర కాలం నుంచి ఆ బాలిక సాంప్రదాయక కళ పై దృష్టిపెట్టింది. ఆ కళలో ఆరితేరింది.గల్లీ నుంచి ఢిల్లీ వరకు తన నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకుంటోంది.అంతే కాదు ఈ కళను ప్రపంచ దేశాలకు చాటి చెప్పడమే తన లక్ష్యం అంటోంది.

కరప గ్రామానికి చెందిన దేవగుప్తాపు వీరభద్రరావు, నాగలక్ష్మిల మనుమరాలు సాయి లహరికి చదువుతో పాటు భారతీయ సాంప్రదాయ కళ అయిన కూచిపూడి పై మక్కువ పెరిగింది. హైదరాబాద్ మల్కాజిగిరి లోని మంజీరా డాన్స్ అకాడమీలో నాట్య గురువు రేణుకా ప్రభాకర్ వద్ద ఈ నాట్య కళలో ఆరితేరింది. కాగా బుధవారం ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద జరిగిన ఓ కార్యక్రమంలో ఆమెకు నాట్య ప్రదర్శనకు కాశిభట్ల సాయినాధ్ శర్మ అవకాశం కల్పించారు. గల్లీ నుంచి వెళ్లిన లహరి అక్కడ చేసిన నృత్యం ఢిల్లీ తెలుగు వారినే కాక అక్కడి వారిని మంత్రముగ్ధులు చేసింది. అంతా ఆమె నృత్య పద నర్తనలు చూసి ఔరా అంటూ ఆశ్చర్యపోయారు. ఢిల్లీ మహిళా పోలీసులు ఆమెను అభినందనల్తో ముంచెత్తారు. తెలుగు అసోసియేషన్ సత్కరించింది.అలాగే శ్రీకాకుళం కు చెందిన మంగళంపల్లి వరలక్ష్మి(35)తన కోలాటం ప్రదర్శించి అబ్బురపరిచారు.

15న వెంకన్న నూతన ఆలయంలో సంప్రోక్షణ

శిలామయ నూతన ఆలయముల పునఃప్రతిష్ఠ









అమలాపురం, (ప్రభ న్యూస్ ప్రతినిధి) : ఒకే ఒక్క భక్తుడు అమలాపురం వెంకన్నను అందంగా తీర్చిదిద్దుతున్నాడు. పాత ఆలయం స్థానే కొత్త ఆలయ నిర్మాణం చేపట్టాడు. కోట్లాది రూపాయల వ్యయాన్ని ఒంటి చేతో భరిస్తూ స్వామికి కానుకగా అందిస్తున్నాడు. అతనే అమలాపురం పట్టణానికి చెందిన భూసారపు సుబ్రహ్మణ్యం. శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామిని దాదాపుగా రూ.3.50కోట్లతో నిర్మిస్తున్నారు. పాత ఆలయంలో ఉన్న స్వయంభు వెంకటేశ్వరునికి మహాసంప్రోక్షణ చేసేందుకు ఈ నెల 9వ తేదీ నుండి 15వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అలాగే శిలామయ నూతన ఆలయంలో బీబీ నాంచారి, అలివేలు మంగ దేవత విగ్రహాలను పునఃప్రతిష్టిస్తున్నారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి ఛైర్మన్ కర్రి రామస్వామి బుధవారం ఆలయ ప్రాంగణంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఆలయ నిర్మాత దాత భూసారపు సుబ్రహ్మణ్యం, రామలక్ష్మి దంపతులు వారం రోజుల పాటు కార్యక్రమాలను నిర్వహిస్తారన్నారు. వీటితో పాటు విశ్వక్షేన, ఆంజనేయ, ద్వారపాలక, ధ్వజస్థంభం, బలిపీఠ, నూతన ఆలయంలో ప్రతిష్టిస్తారని దత్తుడు తెలిపారు. ఈ కార్యక్రమాలకు హోం శాఖా మంత్రి నిమ్మకాయల చినరాజప్పతో పాటు ఎంపి పండుల రవీంద్రబాబు, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావులు హాజరవుతారన్నారు. 10 నెలల్లో ఆలయాన్ని దాదాపు 90 శాతం పూర్తి చేసామన్నారు. వాడపర్రు సిద్ధాంతి సుదర్శనం వెంకట జన్నార్ధనాచార్యులు మాట్లాడుతూ ఈ వెంకన్న ఆలయానికి పురాతన చరిత్ర ఉందన్నారు. దాదాపు 1054 సంవత్సరంలో నారాయణ భట్టు ఈ ఆలయాన్ని నిర్మించారన్నారు. ఆ తరువాత ముస్లిం పాలకులు ఆలయాన్ని తొలగించేశారు. తరువాత 1730లో స్వామి పునఃప్రతిష్ట జరిగిందన్నారు. ఆ విధంగా శ్రీ వెంకన్న అప్పటి నుంచి భక్తుల కోర్కెలు తీరుస్తూ వెలుగొందుతున్నారని జన్నార్ధనాచార్యులు అన్నారు. 20 మంది రుత్వికులతో వారం రోజుల పాటు మహా సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. కళావాహిణి కార్యక్రమంలో ద్వారా స్వామి కళలను ఆయనకు పునఃప్రతిష్టిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ ఏసి వివివిఎస్ఎన్ మూర్తి, ధర్మకర్తల మండలి సభ్యులు కొమ్ముల నానాజీ, ఆచంట మూలాస్వామి, సంగినీడి గణేశ్వరరావు, కుంచే వెంకన్నబాబు, పేరూరి విజయలక్ష్మి, పెద్దింటి వెంకట సుదర్శనాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా లోవ ట్రస్ట్ బోర్డు ప్రమాణ స్వీకారోత్సవం

దేవస్థానాల పవిత్రతను ట్రస్ట్ బోర్డులు కాపాడాలి

(తుని, ప్రభన్యూస్) దేవస్థానంలో పవిత్రతను ట్రస్టుబోర్డులు కాపాడాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యనమల కృష్ణుడు పిలుపునిచ్చారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ తలుపులమ్మ లోవ దేవస్థానం ట్రస్ట్ బోర్డు బుధవారం అట్టహాసంగా పదవి ప్రమాణ స్వీకారం జరిగింది. నూతన ట్రస్ట్ బోర్డ్ సభ్యులుచే అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పోల్నాటి శేషగిరిరావు పదవీ ప్రమాణం చేయించారు. దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులుగా కె మల్లవరం గ్రామానికి చెందిన గాడి రాజబాబు, ఎస్.అన్నవరం గ్రామానికి చెందిన ఎ. వరహాలు, సీతయ్య పేట గ్రామానికి చెందిన బి గంగరాజు, వి.కొత్తూరు గ్రామానికి చెందిన జి సత్యనారాయణ, లోవ కొత్తూరు గ్రామానికి చెందిన సిహెచ్ బంగారమ్మ, ఎల్లయ్య పేట గ్రామానికి చెందిన ఎం చంటబ్బాయి, తొండంగి గ్రామానికి చెందిన జి సత్యనారాయణమూర్తి, భీమవరపు కోట గ్రామానికి చెందిన ఎస్. నరసింహారావు, సూరపురాజుపేట గ్రామానికి చెందిన పి.సూరిబాబు, తునికి చెందిన కె మురళీకృష్ణ ,తేటగుంట గ్రామానికి చెందిన కె విజయ్ ప్రకాష్, ఎక్స్ అఫిషియో మెంబర్ గా తలుపులమ్మ లోవ దేవస్థానం ఉద్యోగి డి.సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. సీనియర్ తెలుగుదేశం నాయకుడు కోటనందూరు మండలం కెఎ మల్లవరం గ్రామానికి చెందిన గాడి రాజ బాబు గతంలో కూడా రెండేళ్లపాటు లోవ దేవస్థానం ఛైర్మన్ గా సమర్థవంతమైన సేవలు అందించారు. ఈ సందర్భంగా యనమల కృష్ణుడు మాట్లాడుతూ దేవస్థానం అభివృద్ధికి పాలకమండలి సభ్యులు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. తలుపులమ్మ లోవ దేవస్థానాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. భక్తుల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని పాలకమండలి కి సూచించారు. దేవస్థానం ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన గాడి రాజబాబును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో తాండవ షుగర్ ఫ్యాక్టరీ ఛైర్మెన్ ఎస్ లోవరాజు, మున్సిపల్ ఛైర్మెన్ ఇనుగంటి సత్యనారాయణ, వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్ బాలాజీ, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి యనమల శివరామకృష్ణన్, పెంటకోట భాస్కర సత్యనారాయణ, రౌతులపూడి సర్పంచ్ భాస్కర బాబు తదితరులు పాల్గొన్నారు.





రాజమహేంద్రవరం సిటీ

రాజమహేంద్రవరం, సీతానగరం, గోకవరం, కోరుకొండ, రాజానగరం, రాజమండ్రి రూరల్

నిడిగట్ల మాజీ సర్పంచ్ వల్లభశెట్టి లక్ష్మి మృతి



కోరుకొండ, ప్రభన్యూస్ : కోరుకొండ మండలం నిడిగట్ల మాజీ సర్పంచ్ వల్లభశెట్టి లక్ష్మి బుధవారం మృతి చెందారు. ఆమె తెలుగుదేశం పార్టీలో వుండి, కోర్పు అచ్చిమాంబ ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో సర్పంచ్‌గా పనిచేశారు. ఒక దశలో బూరుగుపూడి ఎమ్మెల్యే సీటు రేసులో కూడా వుండి మహిళల కోటాలో టిడిపి అభ్యర్థిత్వం కోసం ప్రయత్నించారు. లక్ష్మి మృతి పట్ల వైఎస్సార్ పార్టీ సిజిసి మెంబరు జక్కంపూడి విజయలక్ష్మి , ఇతర వైఎస్సార్ పార్టీ నాయకులు తమ ప్రగాడ సంతాపం వ్యక్తం చేశారు. నిడిగట్ల గ్రామంలో లక్ష్మి తనయుడు వల్లభశెట్టి బాబ్జీని పరామర్శించారు. మండలంలోని పలువురు నాయకులు వల్లభశెట్టి కుటుంబాన్ని పరామర్శించారు.

ఆరోగ్య రాజమహేంద్రవరం లక్ష్యం

..గన్నిని సత్కరించిన మేయర్

రాజమహేంద్రవరం, ప్రభన్యూస్ ప్రతినిధి : ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, అందుకోసమే వాడవాడలా ఉచిత మెగా సంచార వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని జికె స్పందన చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ, గుడా చైర్మన్ గన్ని కృష్ణ అన్నారు. ట్రస్ట్, జిఎస్ఎల్ మెడికల్ కాలేజి హాస్పిటల్ సంయుక్తంగా చేపట్టిన సంచార వైద్య శిబిరంతో పాటు పార్లమెంట్ సభ్యులు మాగంటి మురళీమోహన్ తన ఎంపి నిధులతో రూపొందించిన క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల వాహనం ద్వారా వివి గార్డెన్స్ వద్ద నిర్వహించారు. అధునాతన వైద్య సౌకర్యాలతో కూడిన సంచార వైద్యశాలలో జిఎస్ఎల్ వైద్యులు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశఆరు. కంటి వైద్య పరీక్షలు చేయించుకున్న వారిలో కాటరాక్ట్ అవసరమైన వారికి జిఎస్ఎల్‌లో ఆపరేషన్లు చేస్తారు. ఈ సందర్భంగా గన్ని కృష్ణ మాట్లాడుతూ రాజకీయాలకు,పార్టీలకు అతీతంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, అందరూ సద్వినియోగపరచుకోవాలన్నారు. ఈ వైద్య శిబిరాన్ని నగర మేయర్ పంతం రజనీ శేషసాయి పరిశీలించి గన్ని కృష్ణను సత్కరించారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఆలోచించి వ్యయ ప్రయాసలు కోర్చి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కాశి నవీన్ కుమార్, తెదేపా నగర ప్రధాన కార్యదర్శి రెడ్డి మణి, ఆదిరెడ్డి బుడ్డిగ రాధా, కార్పొరేటర్లు రెడ్డి పార్వతి, కోసూరి చండీప్రియ, తంగెళ్ళ బాబి,కేబుల్ రమణ, తెదేపా నాయకులు విశ్వనాథరాజు,, దంతులూరి వెంకటపతిరాజు,మళ్ళ వెంకట్రాజు, ఆదూరి రమేష్,సంసాని ప్రసాద్, బిక్కిన రవికిషోర్,హరి బెనర్జీ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కెమిస్ట్రీలో మెండుగా ఉద్యోగావకాశాలు

..రెక్టార్ సురేష్ వర్మ

రాజానగరం, ప్రభన్యూస్ : రసాయన శాస్త్ర విభాగంలో ఉన్న విద్యార్థులకు మెండుగా ఉద్యోగావకాశాలు ఉన్నాయని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య పి.సురేష్ వర్మ అన్నారు. బుధవారం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో దివిస్ లాబరేటరీస్ క్యాంపస్ ప్లేస్మెంట్ నిర్వహించారు. జిల్లాల్లోని వివిధ కళాశాలలకు చెందిన ఫైనల్ ఇయర్ చదువుతున్న ఎమ్మెస్సీ అర్గానిక్ కెమిస్ట్రీ, మైక్రో బయోలజీ, ఎనలిటికల్ కెమిస్ట్రీ మరియు బిఎస్సీ కెమిస్ట్రీ, బి.ఫామ్సీ, ఎం.ఫామ్సీ, బిటెక్ కెమికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు హాజరైయ్యారు. వీరిలో సుమారు 200 మంది విద్యార్థులకు దివిస్ వారు వ్రాత పరీక్ష నిర్వహించారు. వ్రాత పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు విశాఖజిల్లాల్లోని దివిస్ లాబరేటరీస్ లో ఉద్యోగావకాశాలు కల్పించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో యూనివర్సిటి రెక్టార్ పి.సురేష్ వర్మ మాట్లాడుతూ రసాయన శాస్త్రం చదువుతున్న విద్యార్థులకు ఎక్కువ ఉద్యోగావకాశాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకొనే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటి ప్లేస్మెంట్ ఆఫీసర్ డా.బి.జగన్మోహనరెడ్డి, డా.కె.దీప్తి, యూనివర్సిటి ప్లెస్మెంట్ సెల్ అడ్వైజర్ డా.కె.రమనేశ్వరి, తదితరులు పాల్గొన్నారు

అభయాంనేయస్వామి విగ్రహ ప్రతిష్ట

కోరుకొండ, ప్రభన్యూస్ : కోరుకొండ దేవుని కోనేరు వద్ద నూతనంగా నిర్వహించిన ఆలయంలో బుధవారం అభయాంజనేయస్వామివారి విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. ఉదయం అగ్ని ప్రతిష్టాపన, మండప పునఃపూజ, అనంతరం విగ్రహ ప్రతిష్టా మహోత్సవం, స్వామివారి కళావాహన, కుంభం పోయుట తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి దర్శన కార్యక్రమం జరిగింది. ప్రతిష్టా మహోత్సవాలను పురష్కరించుకుని భారీ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. బట్టల మూటల వర్తక సంఘం, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టా మహోత్సవాలు నిర్వహించారు. అనంతరం కోరుకొండ, కాపవరం, పశ్చిమగానుగూడెం, జంభూపట్నం, శ్రీరంగపట్నం, రాఘవపురం, కోటి, బొల్లెద్దుపాలెం తదితర గ్రామాల నుండి భక్తులు ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆలయాన్ని దర్శించి పూజలు చేసిన వారిలో ఆలయ కమిటీతోపాటు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు మాదినీడి లక్ష్మణరావు, టిడిపి నాయకులు తెలగంశెట్టి శ్రీను, వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు పసుపులేటి బుల్లయ్యనాయుడు, షేక్ బిజిలానీ మధర్‌బీబీ బట్టల మూటల వర్తక సంఘం నాయకులు ఉన్నారు.

రహదారి అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

..కమిషనర్ సుమిత్‌కుమార్

రాజమహేంద్రవరం, ప్రభన్యూస్ ప్రతినిధి : రాజమహేంద్రవరం నగరంలో రహదారి అబివృద్ధి పనులు వగవంతంగా నిర్ణీతకాలంలో పూర్తి చెయ్యాలని కమిషనరు సుమిత్ కుమార్ ఆదేశించారు. కమిషనరు సుమిత్ కుమార్ బుదవారం నగరంలో జరుగు తున్న పలు పనులను పరిశీలించారు. జవహర్ లాల్ నెహ్రూ ప్రధాన రహదారిలో జరుగుతున్న రహదారి మరమ్మత్తుల పనులను పరిశీలించి డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్ ,తదితర సిబ్బందికి పలు సూచనలు చేసారు .9 లక్షల వ్యయంతో ఆనాల వెంకట అప్పారావు రోడ్ ,జవహర్ లాల్ నెహ్రూ రోడ్ నందు రహదారి మరమత్తులు



చేపడుతున్నట్లు ఆయన తెలియ చేసారు .ఇదిలావుండగా 5వ డివిజన్ నందు నందం గనిరాజు జంక్షన్ నుండి ఎస్ .కె .వి .టి .హై స్కూల్ వరకు ,ఇదే జంక్షన్ నుండి ఎం .ఆర్ .ఓ క్వార్టర్ వరకు ఉన్న రహదారిని పొడిగించే పనులకు బుదవారం శంకుస్థాపన జరిగింది .కార్పొరేటర్ తలారి ఉమాదేవి అబివద్ధి పనులకు శంకుస్థాపన చేసారు .10 లక్షల వ్యయంతో రహదారి పొడిగించే పనులను చేపట్టినట్లు సహాయక ఇంజనీర్ సుధాకర్ తెలియచేసారు .కాగా పనులు వేగవంతంగా ,నాణ్యతకు ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చెయ్యాలని కమిషనరు సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు .

అథ్లెటిక్స్ ట్రాక్ పనుల పరిశీలన : స్థానిక ఆర్ట్స్ కళాశాలలో 14 లక్షల 50 వేల రూపాయల అంచనాలతో నిర్మాణం అవుతున్న అథ్లెటిక్స్ ట్రాక్ పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలసి పర్యటించారు. పనుల ప్రగతిపై కమిషనరు సుమిత్ కుమార్ ఈ సందర్భంగా సమీక్షించారు .సాప్ డైరెక్టర్ యర్రా వేణుగోపాల రావు తదితరులు ఈ సమీక్షలో పాల్గొన్నారు

నన్నయలో ప్రయాగ్ 2కె19 సందడి

రాజానగరం, ప్రభన్యూస్ : ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో కామర్స్ అండ్ మేనేజ్ మెంట్ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి మేనేజ్.మెంట్ ఫెస్ట్ ప్రయాగ్ 2కె19ను బుధవారం యూనివర్సిటి రెక్టార్ ఆచార్య పి.సురేష్ వర్మ, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.టేకి లు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ డా.డి.జ్యోతిర్మయి అధ్యక్షత వహించగా అతిథులు జ్యోతిప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రయాగ్ 2కె19 డైరెక్టర్, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.టేకి మాట్లాడుతూ ఈ యూనివర్సిటిలో మేనేజ్ మెంట్ ఫెస్ట్ లు 2010 నుండి ప్రారంభమైనాయని ప్రతీ సంవత్సరం ఇటువంటి కార్యక్రమాలు జరపడంవలన విద్యార్థులలో ఉత్సాహాన్ని పెంపొందుందని అన్నారు. జీవితంలో ప్రతీ విద్యార్థి ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు ఇవి దోహదపడతాయని తెలిపారు. తరువాత యూనివర్సిటి రెక్టార్ ఆచార్య పి.సురేష్ వర్మ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు జరపడం ద్వారా విద్యార్థులలో మేథోశక్తి పెంపొందించ వచ్చని మరియు కావల్సిన నైపుణ్యాలను మెరుగుపరచుకోవచ్చని ఈ కార్యక్రమానికి



విచ్చేసిన వివిధ కళాశాలల విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమానికి విశిష్టాతిదులు జి.ఎం.ఆర్ ఇన్ఫ్రార్చ్ జనరల్ మేనేజర్ (మానవ వనరుల శాఖ) ఎ.కనకరాజు మాట్లాడుతూ విద్యార్థులకు కష్టపడే మనస్థిత్వం కావల్సిన ఓర్పు ఉండడం వలన వారి యొక్క ధ్యేయాన్ని సులభంగా చేరవచ్చని మానవ వనరుల శాఖ అనేది ప్రతీ సంస్థకు కీలకం తమ సందేశంలో తెలిపారు. మరో విశిష్టాతిధి ఏ.ఆనందరావు మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని వాటికి తగినట్టుగా వారి నైపుణ్యాలను పెంచుకుంటే ఆ శాఖలో త్వరితగితన ఉద్యోగం సంపాధించడానికి సులభం అవుతుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఇంకా కొందరు ప్రముఖులు మాట్లాడారు. అనంతరం విద్యార్థుల చే సాయంత్రం ఫ్లాష్మాడాన్స్ చేయించారు.ఇది అందరిని ఆకట్టుకుంది.

మానవ హక్కులను పరిరక్షించాలి


..రెక్టార్ సురేష్ వర్మ

రాజానగరం, ప్రభన్యూస్ : మానవ హక్కులను పరిరక్షించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని, హక్కుల పరిరక్షణలో విద్యార్థులు ప్రధాన పాత్ర పోషించాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య పి.సురేష్ వర్మ అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 5 ఆధ్వర్యంలో మానవ హక్కుల పరిరక్షణ పై సెమినార్ నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా రెక్టార్ ఆచార్య పి.సురేష్ వర్మ, మానవ హక్కుల సంఘ అధ్యక్షుడు చిట్టిబాబు లు హాజరైయ్యారు. ఆచార్య పి.సురేష్ వర్మ కార్యక్రమాన్ని ప్రారంభించి మానవ హక్కుల పరిరక్షణ ద్వారానే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మన హక్కుల పరిరక్షణకు రాజ్యాంగం సూచించిన విధానాలను అవలంబిస్తూ అభివృద్ధి చెందిన ప్రజాస్వామ్యం దేశంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపల్ డా.డి.జ్యోతిర్మయి, ఎన్.ఎస్.ఎస్ కో.ఆర్డినేటర్ డా.ఎన్.కిరణ్ చంద్ర, ప్రోగ్రామ్ అధికారి డా.ఆర్.జానకీరావ్, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కోరుకొండలో పూర్వ విద్యార్థుల సేవలు


రూ 92 వేలతో సెకిల్ షెడ్ ప్రారంభం

కోరుకొండ, ప్రభన్యూస్ : చదువుకున్న పాఠశాలకు సేవ చేయాలన్న సంకల్పం 1985 - 86 పదవ తరగతి బ్యాచ్ కార్యరూరం దాల్చింది. కోరుకొండ శ్రీరాజబాబు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆబ్యాచ్ పూర్వ విద్యార్థులు గత ఏడాది తొలిసారిగా ఆత్మీయ కలయిక ద్వారా ఒక చోటకు చేరి చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్న సందర్భంలో వారి మదిలో ఈసంకల్పం చోటు చేసుకుంది. అందులో భాగంగా సుమారు వెయ్యి మంది విద్యార్థులున్న ఈఉన్నత పాఠశాలలో ఎక్కువ మంది విద్యార్థుల సైకిళ్లకు నీడలేకపోవడంతో సైకిల్ షెడ్ ఏర్పాటు చేయాలన్న ఆలోచన చేశారు. దీనితో విద్యార్థుల విరాళాలలతో 92 వేలరూపాయలు ఖర్చు చేసి హైస్కూల్ ఆవరణలో పటిష్టమైన సైకిల్ షెడ్ నిర్మించారు. ఈషెడ్‌ను అదే స్కూల్ ప్రధానోపాధ్యాయులు మడకం రామన్నదొర చేతుల మీదుగా బుధవారం సాయంత్రం ప్రారంభించారు. ఈసందర్భంగా రామన్నదొరను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించి, వెండి జ్ఞాపిక అందజేశారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు రామన్నదొర మాట్లాడుతూ, పూర్వ విద్యార్థులు చేసిన సేవలను ఆయన అభినందించారు. పటిష్టంగా షెడ్ నిర్మించారని ప్రశంసించారు. ఈకార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయ బృందంతోపాటు షెడ్



కోరుకొండ శ్రీరాజబాబు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థులు నిర్మించిన సైకిల్ షెడ్ దృశ్యం.

నిర్మించిన పూర్వ విద్యార్థులు కొల్లిపాటి త్రిమూర్తులు, బుద్ధా బాపూజీ, గొర్రెల రాజు, కంచెర్ల శ్రీను, చక్రధరవేణి, రాధిక, రాధాదేవి, భారతి, అన్నపూర్ణ, యార్లగడ్డ అశోక్‌కుమార్, వాకచర్ల సోమరాజు, మామిళ్లపల్లి హరేరామకృష్ణ, బొండాడ రవి, మాగాపు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



కాకినాడ సిటీ

కాకినాడ సిటీ, కాకినాడ కలెక్టరేట్, కాకినాడ కార్పొరేషన్

నేడు జన సేన భారీ పాదయాత్ర

రాజమహేంద్రవరం, ప్రభన్యూస్, ప్రతినిధి : పవన్ రావాలి...పాలన మారాలి నినాదంతో మరియు జనసేన పార్టీ సిద్ధాంతాలు, ప్రీ మేనిఫెస్టోలోని సంక్షేమ కార్యక్రమాల ప్రచారంతో ఈనెల 7వ తేదీ గురువారం రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న భారీ పాదయాత్రను జయప్రదం చేయాలని జనసేన నాయకులు, మాజీ ఎమ్మెల్సీ కందుల దుర్గేష్ తెలియజేశారు. గురువారం ఉదయం 9.30గంటలకు స్థానిక కోటిపల్లిబస్టాండ్ నుండి ఐఎల్‌టిడి జంక్షన్ వరకు సాగే ఈ పాదయాత్రలో జనసైనికులు, పెద్దయెత్తున పాల్గొని జయప్రదం చేయాలని దుర్గేష్ కోరారు.

లోక్ఆదాలత్‌లతో సత్వర న్యాయం

కాకినాడసిటీ ప్రభన్యూస్ : కక్షిదారులకుసత్వర న్యాయం అందించడానికి లోక్ ఆదాలత్ ఉపయోగపడుతున్నందున వాటిని సద్వినియోగపరచుకోవాలని న్యాయవాది యనమల రామం తెలిపారు. సర్పవరం జంక్షన్ లో సేవాధికార సంస్థ సభ్యులుఅడబాలరత్నప్రసాద్ రావు ఆధ్వర్యంలో జరిగినన్యాయ విజ్ఞాన సదస్సులోఆయన మాట్లాడుతూ లోక్ ఆదాలత్ అంటే ప్రజా న్యాయ పీఠ మని అందులో కేసు పరిష్కారమైతే శాశ్వత పరిష్కారమన్నా రు. ఇరువర్గాలు తమ సమస్యను మధ్య వర్తిత్వం ద్వారా పరిష్కరించుకునేందుకు చక్కటి అవకాశమన్నా రు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులు కూడా లోక్ ఆదాలత్ తో పరిష్కరమవుతున్నాయన్నా రు. సివిల్ కేసులతోబాటు రాజీ చేసుకోదగ్గ క్రిమినల్ కేసులు కూడా పరిష్కరమవుతాయన్నారు. లోక్ ఆదాలత్ లోకేసులు పరిష్కరించుకుంటే కోర్టుకు 9న జరుగనున్న లోక్ ఆదాలత్ న్ సద్వినియోగ ం పరిచుకోవాలని ఆయనకోరారు. కార్యక్రమంలోత్రిమూర్తులుతదితరులుపాల్గొన్నా రు.

10న ఎమ్మెల్సీ ఓట్లునమోదుకు ఆఖరితేది


కాకినాడకలెక్టరే ట్ ప్రభన్యూస్ : శాసనమండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించిన పట్టభద్రులు ఓట్లు నమోదు గడువు ఫిబ్రవరి 10వ తేదీన అనిడిఆర్ఓ సుబ్బలక్ష్మి తెలిపారు ఆమెచాంబర్‌లో రాజకీయ పార్టీలతో బుధవారం సమావేశం ఏర్పాటు చేసి వివరాలు తెలియ పరిచారు. 9వతేదీ శనివారం అయినా ఆయా మండలాలులో తహశీల్దార్ కార్యాలయాలు శనిఆదివారం లుపనిచేస్తాయని ఆదివారం సాయంత్రం 5గంటల వరకు పట్టభద్రుల ఓటర్లు నమోదికిచివరి అవకాశం మ ని తెలిపారు. సామూహికంగా వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవన్నా రు. ఫిబ్రవరి 17వతేదీ కొత్త నమోదన ఓటర్లుకి ఎం క్వరి జరుగుతుందన్నా రు. రెండుజిల్లాలో పట్టభద్రుల ఓటర్లు 2లక్షలు 8వేలు 248 మందిఉన్నారన్నా రు. 166పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసామన్నా రు. బిజెపి నుండి మాలకొండయ్య, టిడిపి నుంచి గదులసాయిబాబు, రావూరి వెంకటేశ్వరరావు, దువ్వాశేషుబాబ్జి తదితరులుపాల్గొన్నారు.

సెల్ ఫోన్లపై స్వీయనియంత్రణ అవసరం

కాకినాడసిటీప్రభన్యూస్ : నేడు స్మార్ట్ ఫోన్లు మ నిషి జీవితంలో ఒకముఖ్యమైన భాగమయి జీవన శైలిని దెబ్బ తీస్తున్నందున వాటి వినియోగంలో స్వీయ నియంత్రణ అవసరమ ని డా.గుబ్బల లక్ష్మణ్ ప్రసాద్ తెలిపారు. రమణయ్యపేట ఎన్ టిఆర్ నగర్ అంగన్ వాడీ కేంద్రంలో బోటుక్లబ్ వాకర్స్ సంఘంఆధ్వర్యంలో జరిగినఆరోగ్య అవగాహనా సదస్సులో ఆయనమాట్లాడుతూ నేడు చిన్న పిల్ల లనుండి పెద్దలవరకూ స్మార్ట్ ఫోన్లను బంధీ అయి అర్ధరాత్రి వరకూ బానిస కావడంతో నిద్ర కరువవుతుందన్నార ు. దీంతో కంటి సమస్యలు పెరుగుతున్నాయని కుటుంబ సభ్యుల మధ్య ఆప్యాయత కరువవుతుందన్నా రు. వ్యక్తిగత జీవితాలను అనర్థాలకు తావిస్తోందన్నా రు. కార్యక్రమంలో అడబాలరత్నప్రసాద్ రావు, భగవతి, త్రిమూర్తులు తదితరులుపాల్గొన్నారు.

అబద్ధాల బాబుకు చరమ గీతం పాడండి

పి. గన్నవరం, ప్రభన్యూస్ : బూటకపు హామీలతో ,అబద్ధపు మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నా చంద్రబాబు కు రాష్ట్ర



ప్రజలు చరమగీతం పాడాలని గన్నవరం వైసిపి నియోజకవర్గ కో ఆర్డినేటర్ కొండేటి చిట్టిబాబు,రాష్ట్ర కార్యదర్శి మిండగుడిటి మోహన్ లు పేర్కొన్నారు . బుధవారం మండలంలోని ముంగండపాలెం గ్రామంలో పార్టీ శ్రేణులు నిర్వహించిన నిన్ను నమ్మం బాబు కార్యక్రమంలో పాల్గొని గ్రామస్తులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాలుగున్నర ఏళ్ల పాలనలో జరిగిన అవినీతి ,అక్రమాలను ఇంటింటికి తిరిగి వివరించారు . ఈ క్రమంలోనే వైసీపీ పార్టీ అధినేత జగన్ రూపొందించిన ఎన్నికల మ్యానిఫెస్టో నవరత్నాలపై ప్రచారం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అడ్డగళ్ల సాయి రాం ,దొమ్మేటి శివరాం ,ఉలిశెట్టి బాబ్జి ,యన్నాబత్తుల ఆనంద్ ,కుడుపూడి నాగార్జున ,మట్టపర్తి శ్రీను ,సాధనాల రమేష్ ,పాటి చిట్టిబాబు ,కొర్లపాటి చిట్టబాబు ,కొప్పిశెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

కాకినాడకు ఎయిర్ పోర్టు ప్రగతి కల్పించాలి

..ల్యాండ్‌బ్యాంక్ లోటు సాకుతో నష్టపోతున్న తూర్పుతీరం!!



కాకినాడ కార్పొరేషన్, ప్రభన్యూస్ : అంతర్జాతీయ అభివృద్ధికి వుండాల్సిన ఎయిర్‌పోర్టు , ల్యాండ్‌బ్యాంక్ వెసులుబాటు లేక పోవడంవలన ఓడలరేవు కేంద్రంగా భాసిల్లుతున్న కాకినాడ బహుముఖప్రగతి సాధించడంలో తీవ్రంగా నష్టపోతోందని కాకినాడ ప్రజాసంక్షేమ సంఘం అధ్యక్షుడు సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు అన్నారు. చిత్తూరు జిల్లాలో రేణిగుంటతో బాటుగా కుప్పం మదనపల్లి ప్రాంతాలలో అదనపు ఎయిర్ పోర్టుల నిర్మాణానికి అనంతపురం జిల్లాలో పుట్ట పర్తి తో బాటుగా అనంతపురంలో మరో ఎయిర్ పోర్టు నిర్మాణానికి భూమిక వహించారని ఆరీతిగా కోస్తా తూర్పు సముద్రతీరంలో 7ల క్షల జనాభా 3 పోర్టు లు 22ఆధునిక భారీపరిశ్రమలు వున్న కాకినాడకు ఎయిర్ పోర్టు ఏర్పాటు లేకుండా తీవ్ర నిర్లక్ష్యం జరిగిందని రమణరాజు నిరశన వ్యక్తం చేశారు. ల్యాండ్ బ్యాంకు ఏర్పాటు కు శ్రద్ధ చేయకపోవడం వలన 200ఎకరాల భూమిలో ఏర్పా టుకావాల్సిన పెట్రో యూనివ ర్సిటీ 260ఎకరాల్లో నెలకొల్పా ల్సిన లాజిస్టిక్ యూనివర్సిటీ ఇతరజిల్లా లకు తరలిపోయా యని 150ఎకరాల భూమితో సిటీకి దగ్గరగా ఏర్పాటుకావా ల్సిన ట్రిపుల్ ఐ.టి సైతం తొండంగి దగ్గర ప్రతిపాదనకు మాత్రమే పరిమితమయ్యిందని ఇవన్నీ ల్యాండ్ బ్యాంక్ లేక పోవడం వలన అభివృద్ధిని చేజార్చుకుంటున్న దుస్థితిలో కాకినాడ కొట్టుమిట్టాడుతోం దన్నారు. తీర ప్రాంతం లోని పదివేల ఎకరాలభూమిని కాకినాడ సెజ్ లో జి ఎం ఆర్ కాకినాడ సెజ్ కి దారాదత్తం చేయడం వలననే ఈ దుస్థితి దాపురించిందన్నారు.నగరవిస్తరీకరణ పారిశ్రామికీకరణ లేకపోవడం వలన ప్రపంచ చిత్రపటంలో తూర్పుగోదావరి జిల్లా నేటికీ ఓ కుగ్రామం తరహాలోనే వుండిపోయిందని రాను న్న ప్రభుత్వాలయినా దృష్టి పెట్టాలని రమణరాజు కోరారు.ప్రధానంగా జిల్లా కేంద్రాన్ని గ్రేటర్ గా విస్త రించి ఎయిర్ పోర్టు ల్యాండ్ బ్యాంకు సమకూర్చాల్సివుందని అభిప్రాయపడ్డారు.

బడి రుణం తీర్చుకుందాం

..డిజిటల్ క్లాస్‌రూమ్‌ను పరిశీలించిన ఎన్ఆర్ఐ బృందం



తుని, ప్రభన్యూస్ : పుట్టిన ఊరు.. చదువుకున్న స్కూలు రుణం తీర్చుకునేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరాం పిలుపునిచ్చారు. జై రామ్ నేతృత్వంలో డిసిఆర్ క్లాస్‌రూమ్స్ రాష్ట్ర ఆర్డినేషన్ టీం బుధవారం తుని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ను సందర్శించి లెక్కల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డిజిటల్ క్లాస్ రూమ్ లో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ జైరాం మాట్లాడుతూ డిజిటల్ క్లాస్ రూమ్ ద్వారా విద్యార్థులు గుణాత్మక విద్యను అభ్యసించడం తో పాటు, తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి అన్నారు. లెక్కల ఫౌండేషన్ ద్వారా జిల్లాలో 18 డిజిటల్ క్లాస్ రూమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోగల 13 జిల్లాల్లో ఇరవై రోజుల పాటు సైకిల్ యాత్ర చేసి విద్యార్థులతో మమేకమై డిజిటల్ క్లాస్ రూమ్ ఆవశ్యకతను వివరిస్తామన్నారు. డిప్యూటీ డీఈవో కె.జయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి కోసం లెక్కల ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాసులు నిర్మించడం అభినందనీయమన్నారు. బాలికోన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ క్రీడల్లో రాణిస్తున్నారని వారిని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీం కోఆర్డినేటర్ కె ప్రదీప్,ఎంఈఓ గీతాదేవి, లెక్కల ఫౌండేషన్ ఉపాధ్యక్షులు రమేష్ ,సెక్రటరీ సత్యనారాయణ, ఎన్ఆర్ఐ జిల్లా కోఆర్డినేటర్ దుర్గాప్రసాద్, ఇన్ చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎస్ వెంకటేశ్వర్లు, వి ఎస్ ఆర్ ఆంజనేయ ప్రసాద్, ప్రసాద్, శ్రీదేవి, లోవ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్లకు టాబ్‌లు పంపిణీ

కాకినాడకా ర్పొరేషన్ ప్రభన్యూస్ : కాకినాడకార్పొరేషన్ కార్పొరేటర్లకు టాబ్ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నగరంలో 48డివిజన్ కార్పొరేటర్లుకు టాబ్ ఇచ్చేవిధంగా చర్యలుతీసుకున్నారు. ఒక్కొక్క రికి 1టాబ్ చొప్పున అందజేస్తారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధిపనులతోపాటు కార్పొరేషన్ అజెండా అంశాలు టాబ్ లో పొందుపరచడన జరుగుతుంది. అధునిక సాంకేతిక పరి జ్ఞానంతో నగరపాలకసంస్థ ముందుకు సాగుతుంది.

విద్యతోనే కీర్తి ప్రతిష్టలు

శంఖవరం ప్రభన్యూస్ : విద్యార్థులు ఉన్నతమైన విద్యను అభ్యసించడం ద్వారా సమాజంలో ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని దానితో కీర్తిప్రతిష్టలు లభించడంతోపాటు మీ తల్లితండ్రులకు గౌరవం పెరుగుతుందని తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు పర్వత జానకిదేవి అన్నారు. మండలంలోని పెదమల్లాపురం పంచాయితీ పరిధిలోని సిద్దివారిపాలెం గ్రామంలో గల మండలప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు బుధవారం జానకిదేవి కంచాలు పంపిణీ చేసారు. అనంతరం గ్రామంలో వృద్ధులకు, వికలాంగులకు , మహిళలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జానకీదేవి మాట్లాడుతూ సమాజంలో ప్రతీఒక్కరూ తమకు ఉన్నంతలో ఎదుటి వారి పట్ల సేవాదృక్పధం అలవరచుకోవాలని సూచించారు. గ్రామంలో మహిళలు జానకిదేవి చేపడుతున్న సేవా కార్యక్రమాల పట్ల ఆమె ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పర్వత వివేక్, పాకల రాజు, రేలంగి సూరిబాబు, కుసుమంచి రమేష్, గుండ్రాజు సత్తిబాబు, షేక్‌జిలాని తదితరులుపాల్గొన్నారు.

ఇంటి వద్దకే నిత్యావసరసరుకులు



కరపప్రభన్యూస్ : వికలాంగులకు,వృద్ధులకార్డుదారుల ఇళ్లకు వెళ్లి నిత్యావసర సరుకులపంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా పౌరసరఫరాలఅధికారి పీతలసురేష్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడారిగుంట ప్రాం తంలో వృద్దులు, వికలాంగులకు నిత్యఅవసర సరుకులను పంపిణీచేయడం జరిగిందన్నా రు. జిల్లాలోని రేషన్ షాపు డీలర్లు అందరువృద్ధులు ,వికలాంగులకు రేషన్ డిపో కివచ్చిన ప్పుడు వారి వేలుముద్రలు ఫెయిల్యూర్ అయితే ఐరిస్ ద్వారా జాగ్రత్తగా ఓపిగా ఆధారేషన్ చేసి సరుకులను పంపిణి చేయాలనితెలిపారు. పింగడ్ ప్రింట్ , ఐరిష్ ఏవిధమైన ఇబ్బందిలేకుండా నిత్యవసర సరుకులు ఒకేసారి పూర్తి తుకాముతో కార్డుదారులకు సరఫరా చేయాలని తెలిపారు.

కేంద్ర బడ్జెట్‌లో రూ. 5వేలు కోట్లని న్యాయవాదులకు కేటాయించాలి

కాకినాడ కలెక్టరేట్ ప్రభన్యూస్ : కేంద్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్ లో న్యాయ వాదులు సంక్షేమానికి రూ. 5వేలు కోట్లు కేటాయించాలని కాకినాడ బార్ కౌన్సిల్ అధ్యక్షులు కుటికులపూడి శ్రీనివాసు డిమాండ్ చేసారు. బుధవారం బార్ కౌన్సిల్ కార్యాలయంలో విలేఖర్లు సమావేశం లో ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం న్యాయవాదులు పట్టు నిర్లక్ష్యం చూపిందన్నా రు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వివిధ దశలలో ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. ఈనెల11 వతేదీ న ఆల్‌ఇండియా స్థాయిలో అన్ని రాష్ట్రాలలో కలెక్టర్ కార్యాలయం వద్ద న్యాయవాదులు డిమాండ్లు తోకూడిన వినతి పత్రాలు అందజేసి ప్రభుత్వానికి తెలియపరుచుతామన్నా రు. పలుడిమాండ్ న్యాయవాదులు తెలియపర్చారు. ఈసమావేశంలో న్యాయ వాదులు నరహరిశెట్టి రవికృష్ణ పద్మావతి, బాలసుబ్రహ్మణ్యం ,దయా నందరాజు తదితరులుపాల్గొన్నారు.



పెద్దాపురం

పెద్దాపురం, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి, అన్నవరం, సామర్లకోట కోటనందూరు, తొండంగి, జగ్గంపేట, తుని

పది విద్యార్థులకు అల్పాహారం అందజేత

రౌతులపూడి, ప్రభన్యూస్ : రౌతులపూడి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో పదోవ తరగతి విద్యార్థులకు స్టడీఅవర్ టైమ్‌లో విద్యార్థులకు ప్రత్తిపాడు నియోజక వర్గ బిజెపి కన్వినర్ చిలుకూరి రామ్‌కుమార్ 223 మంది విద్యార్థులకు అల్పాహారం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోతరగతి పరిక్షలకు విద్యార్థులు అందరూ పట్టుదలతో చదవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు గాడి కొండబాబు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి ప్రారంభం



గండేపల్లి, ప్రభన్యూస్ : నీలాద్రి రావు పేట గ్రామ శివారులో శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి బ్రాంచ్‌ను బుధ వారం ప్రారంభించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా జడ్‌పి చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ పాల్గొని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కిరణ్ కంటి ఆసుపత్రి ప్రపంచస్థాయి నాణ్య మైన కంటి వైద్యం అందిస్తోంద న్నారు. సమాజంలో అంధత్వ నిర్మూలనే ప్రధాన ధ్యేయంగా కలిగిన శ్రీ కిరణ్ పని చేస్తోందన్నారు. సంకురాత్రి ఫౌండేషన్ అధినేత చంద్రశేఖర్ మాట్లాడుతూ జగ్గంపేట బ్రాంచ్ ద్వారా పరిసర ప్రాంత ప్రజలకు నాణ్యమైన కంటి వైద్యం అంద జేస్తామన్నారు. పరీక్షల్తో పాటు ఈ ఆసుపత్రిలో శస్త్రచికిత్సలకవసరమైన సదుపాయాల్ని కూడా కల్పించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బాదం బాలకృష్ణ, శర్మ, కోడూరు రంగారావు ,మారిశెట్టి భద్రం, వినోద్, రామ్‌ప్రకాష్ ,కంటి వైద్య నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థికి ఆర్థిక సాయం



పెదపూడి, ప్రభన్యూస్ : పెదపూడి మండలం. కరకుదురు గ్రామానికి చెందిన ఇది నిరుపేద విద్యార్థిని అడబాల ధరణి మహాలక్ష్మికి అనపర్తి నియోజకవర్గ వైకాపా కోఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, సతీమణి పార్టీ నాయకురాలు సత్తి ఆదిలక్ష్మి బుధవారం 10వేల రూపాయల ఆర్థిక సాయాన్నందించారు. కరకుదురు పార్టీ నాయకుడు యెండ్రు సుబ్బారావు,యెండ్రు ఆంజనేయ చౌదరి బ్రదర్స్ ఏర్పాటుచేసిన ఈ ఆర్థిక సహాయం ను బుధవారం సత్తి ఆదిలక్ష్మి తమ నివాసంలో అందించారు.. ఈ సందర్భంగా ఆదిలక్ష్మి మాట్లాడుతూ ఒక మహిళ చదువు ఆగిపోకూడదు అని స్త్రీ విద్యకు ఆర్థిక సహకారం అందించిన సుబ్బారావుకు మహిళా లోకం తరపున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అని ఆదిలక్ష్మి అన్నారు.. ఈ కార్యక్రమంలో కరకుదురు వేద ఋషి పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు వాసంశెట్టి వెంకటరమణ పార్టీ నాయకులు ఉండ్రు సత్యనారాయణ రామచంద్రపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు నల్లమిల్లి జనార్ధనరెడ్డి లు పాల్గొన్నారు

ఇకపై ఇంటి వివరాలు బార్‌కోడ్‌లోనే...



ఏలేశ్వరం, ప్రభన్యూస్ : ఏలేశ్వరం నగరపంచాయితీ పరిధిలోగల నివాసగృహా లన్నింటికి బార్‌కోడ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు నగరకమీషనర్ సిహెచ్ వెంకటేశ్వరరావు వెల్లడించారు.బుధవారం 8 వార్డు అప్పనపాలెం గ్రామంలో నగరచైర్ ఎర్సన్ కొప్పాడ పార్వతి,వైస్ చైర్మెన్ పైల సత్యనారాయణలచే ప్రయోగాత్మకంగా ప్రారంభించారు.ఈసంధర్భంగా కమీషనర్ మాట్లాడుతూ కమీషనర్ ఆఫ్ డైరెక్టర్ ప్రవేశ పెట్టిన జిఐఎస్ సర్వే నిమిత్తం ప్రతీ ఇంటికి డోర్ నెంబర్ డిజిటల్ ప్లేట్లు అమర్చడం జరుగుతుందన్నారు.దీనిలో ఉన్న బార్ కోడ్‌లో ఆయా ఇంటికి సంబందించిన వివరాలతో పాటు వార్డు నెంబర్ తదితర అంశాలు అందులో పొందుపర్చడం జరిగిందన్నారు.అలాగే ఆఇంటికి సంబందించిన చాయాచిత్రం డిజిటల్ డోర్ ప్లేట్‌లో ఉంటాయన్నారు.దీనితో ఇంటి చిరునామా త్వరగా తెలుసుకునే వీలు కలుగుతుందని కమీషనర్ వివరించారు.ఈ కార్యక్రమంలో నగరపంచాయితీ 8 వార్డు కౌన్సిలర్ సుంకర సుబ్బారావు,మేనేజర్ ప్రసాద్ పట్నాయకుల,ఆర్ ప్రభాకా చౌదరి,ఆంజనేయులు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా ఇచ్చే వరకు ఉద్యమం ఆగదు

..తునిలో టిడిపి భారీ బైక్ ర్యాలీ



తుని, ప్రభన్యూస్ : రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చేవరకు ఉద్యమాన్ని ఆపేది లేదని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యనమల కృష్ణుడు స్పష్టం చేశారు. నవ్యాంధ్ర ప్రదేశ్ కు ప్రత్యేక హెూదా కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం తుని పట్టణంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక శ్రీనివాస థియేటర్ సెంటర్లో యనమల క ష్ణుడు పార్టీ పతాకాన్ని ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఫ్లైఓవర్ మీదుగా రైల్వే స్టేషన్,తాసిల్దార్ కార్యాలయం ,రామ థియేటర్ సెంటర్ మీదుగా ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా యనమల మాట్లాడుతూ విభజన హామీలు అన్నింటిని అమలు జరపడం తో పాటు, రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమం లో అభివృద్ధి కమిటీ చైర్మన్ పోల్నాటి శేష గిరి రావు,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి యనమల శివరామకృష్ణన్, లోవ దేవస్థానం చైర్మన్ గాడి రాజబాబు, మండల టిడిపి అధ్యక్షుడు వంగలపూడి బుజ్జి, ఎస్ జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పి.చామవరం గ్రామంలో కంటి వైద్యశిబిరం



రౌతులపూడి, ప్రభన్యూస్ : మండలంలో పి.చామవరం గ్రామంలో వరుపుల తమ్మా రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఎంపిపి ఇ.సూర్యభాస్కరబాబు ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో రాజమండ్రి గౌతమి నేత్రాలయానికి చెందిన వైద్యులు 192 మందికి కంటి పరిక్షలు నిర్వహించారు. వీరిలో 39 మందికి శుక్లాలు ఉన్నట్టు గుర్తించి ఆపరేషన్ కొరకు గౌతమీ నేత్రాలయానికి తరలించారు. 115 మందికి పది రోజుల్లో ఉచితంగా కళ్ళజోళ్లు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి పెదబాబు, కోసూరి కృష్ణ వర్మ , నందమూరి రాజా , తదితరులు పాల్గొన్నారు.

సమాచార శాఖ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డిడి ఫ్రాన్సిస్



పెద్దాపురం, ప్రభన్యూస్ : :పెద్దాపురం అదనపు పౌర సంబంధాధికారి కార్యాలయాన్ని బుధవారం సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటి డైరెక్టర్ ఎం.ఫ్రాన్సిస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో కార్యాలయ సిబ్బంది హాజరుపట్టిక, కార్యాలయ పరిశుభ్రత, సమాచార కేంద్రంలోని పత్రికా పేపర్ల రిజిస్టర్‌ను పరిశీలించడం జరగింది. కార్యాలయం శిథిలావస్థలో ఉండడం గమనించి, కార్యాలయం రిపేరు చేయించవలసినదిగా మున్సిపల్ కమిషనర్‌కు లేఖ ద్వారా తెలియజేయాలని, కార్యాలయ టైపిస్ట్ ఎస్.సూర్యనారాయణను ఆదేశించారు. కార్యాలయ పత్రికా ప్రకటనలు, డివిజన్‌లోని పత్రికా విలేఖరుల రిజిస్టరును డిప్యూటీ డైరెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ రెండేళ్ళుగా పెద్దాపురం పిఆర్‌ఓ పోస్టు ఖాళీగా ఉందని, ఈ విషయం సమాచార శాఖ కమీషనర్ కు లేఖ ద్వారా తెలియజేశామని తెలిపారు. త్వరలో ఖాళీగా ఉన్న పి.ఆర్.ఓ. పోస్టులో ప్రమోషన్ ఇచ్చి, పోస్టు భర్తీ చేస్తామని ఆయన తెలిపారు. అక్రిడేషన్ మార్చ్‌తో గడువు ముగియడం జరుగుతుందని, గడువు పొడిగించమని, లెటర్ పెట్టామని తెలిపారు. ఈయన వెంట కార్యాలయ సిబ్బంది పబ్లిసిటి అసిస్టెంట్ సి.హెచ్.రాంబాబు, ఆఫీస్ సబార్డినేట్ జె.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు

వరుపుల రాజా పిలుపు మేరకు బైక్ ర్యాలీ

ప్రత్తిపాడు, ప్రభన్యూస్ : ప్రత్యేక హెూదా ఆంధ్రుల హక్కు నినాదంతో ప్రత్యేక హెూదా సాధనకై బుధవారం ప్రత్తిపాడులో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వరుపుల రాజా పిలుపు మేరకు తెలుగుదేశం కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి బయలుదేరి కొత్తపేట వీధి, మునసుబు వీధి రామాలయం, మెయిన్‌రోడ్ మీదుగా గ్రామ పుర వీధులలో సాగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ యాళ్ళ విశ్వేశ్వరరావు, యువ నాయకుడు దాలే



నవీన్ మాట్లాడుతూ ప్రత్యేక హెూదా కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు రాజా లాంటి యువకుడు రాజకీయాల్లోకి రావడం తోపాటు ఆయన నేతృత్వంలో పనిచేయడం చాలా సంతోషించ తగిన విషయం అన్నారు ఈకార్యక్రమంలో జంకల ఫకీరు, శెట్టిబత్తుల వీరబాబు, ఎస్.జి.వి సుబ్బరాజు,బుద్ధ ఈశ్వరరావు,బుద్ధ ప్రకాశరావు, వట్టికోళ్ల కృష్ణ,శెట్టి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పరగూడెం అభివృద్ధికి రూ 7 కోట్లు మంజూరు

... మౌలిక వసతుల కల్పనకే ప్రాధాన్యత

తుని, ప్రభన్యూస్ : మున్సిపాలిటీ పరిధిలో గల ఉప్పరగూడెం ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యనమల కృష్ణుడు భరోసా ఇచ్చారు. ఉప్పరగూడెం లో ఏర్పాటు చేసిన ఎల్ఈడి వీధిలైట్లను మంగళవారం సాయంత్రం ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా యనమల మాట్లాడుతూ ఉప్పరగూడెం లో వేలాది కుటుంబాలు నివాసం ఉంటున్నందున మౌలిక వసతులు కల్పించే ందుకు నిధులు మంజూరు చేశామన్నారు. సిసి రోడ్లు డ్రైనేజిలను నిర్మిస్తా మన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న చంద్ర బాబుకు ప్రజల మద్దతు తెలపాలని కోరారు. మున్సిపల్ చైర్మెన్ ఇనుగంటి సత్యనారాయణ మాట్లాడుతూ ఉప్పరగూడెం కాలనీని సుందరంగా తీర్చి దిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటా మన్నారు. ఇక్కడ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఏడు కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయన్నారు. ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడం తమ బాధ్యతని, ప్రతి కుటుంబానికి తెలుగుదేశం ప్రభుత్వం ఆసరాగా నిలిచిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు



మేలు చేస్తున్న తెలుగుదేశం పార్టీకి తిరిగి పట్టం కట్టాలని ఆయన పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ ఎ. వెంకటరావు, వెంకటే శ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కె బాలాజీ, కౌన్సిలర్లు సిద్ధాంతం సత్తిబాబు, జల్లు వాసు, మళ్ల గణేష్, ఎస్ జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం పార్లమెంట్ వైసిపి కార్యాలయం ప్రారంభం



అమలాపురం, (ప్రభ న్యూస్ ప్రతినిధి) : అమలాపురం పట్టణం నల్లవంతెన వద్ద అమలాపురం పార్లమెంటరీ పార్టీ వైసిపి కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. పార్లమెంట్ కో-ఆర్డినేటర్ చింతా అనురాధ తమ కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన కార్యాలయంలోకి ప్రవేశించారు. ఈ కార్యక్రమానికి అసెంబ్లీ కో-ఆర్డినేటర్ పినిపే విశ్వరూప్, చెల్లుబోయిన వేణు, పొన్నాడ సతీష్‌కుమార్, కొండేటి చిట్టిబాబు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరై అనురాధను అభినందించారు.



ఏజెన్సీ

రంపచోడవరం, ఎ.గంగవరం, దేవీపట్నం, మారేడుమిల్లి, రాజవోమ్మంగి, అడ్డతీగల, వై.రామవరం, ఏలేశ్వరం, చింతూరు, కూనవరం, విఆర్ పురం, ఏటపాక


మన్నించు మహాత్మ

...గాంధీ విగ్రహానికి పాలాభిషేకం



అడ్డతీగల, ప్రభన్యూస్ : ఈ నెల ఒకటవ తేదీన ఉత్తరప్రదేశ్లో బిజెపి ఇతర సంఘాలు ఆధ్వర్యంలో కొంతమంది మహాత్మాగాంధీ చిత్రపటాన్ని తగలబెట్టడం కాకుండా మహాత్ముని పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తూ గాడ్సే జిందాబాద్ అంటూ నినాదాలు చేయడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ మండల కేంద్రమైన అడ్డతీగల లో బుధవారం కాంగ్రెస్ నాయకులు మహాత్ముని విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. భారత దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన జాతిపిత మహాత్మా గాంధీని అవమానించడం క్షమించరాని నేరమని అందుకు మమ్మల్ని మన్నించు మహాత్మా అంటూ అడ్డతీగల సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దంగేటి సత్తిబాబు ఏపీ సి సి ఎస్ టి విభాగం అధ్యక్షులు కట్టు సుధాకర్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు వాసవి ఆర్య వైశ్య సంఘం సభ్యులు మహాత్ముని విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఉత్తరప్రదేశ్లో జరిగిన ఈ సంఘటన క్షమించరానిదని కారకులైన బాధ్యులను అక్కడి ప్రభుత్వం వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. మహాత్ముని పట్ల అనుచిత వ్యాఖ్యలు దురదృష్టకర సంఘటనలు చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి ఆర్యవైశ్య సంఘం సభ్యులు కాళ్ల లక్ష్మణ్ కలువ గణేష్ శ్రీరామ్ దేవత గురుమూర్తి కట్టా సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

జెఇఇ మైన్స్‌లో ముగ్గురు విద్యార్థుల ప్రతిభ





రంపచోడవరం, ప్రభన్యూస్: రంపచోడవరం స్థానిక ఎపిటిడబ్ల్యుఆర్ జూనియర్ బాలుర కళాశాలలో ఇంటర్మీడియట్ బైపిసి రెండవ సంత్సరం చదువుతున్న కోసూరి దుర్గాప్రసాద్ రెడ్డి, పలాసి రాజుకుమార్, వేమ గణేష్‌లు గత నెలలో జరిగిన జెఇఇ మైన్స్‌లో ప్రతిభ చాటినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా॥ఎన్.జి.కిషోర్‌బాబు తెలిపారు.

ఆదివాసీ సమస్యల పరిష్కారానికి లాంగ్ మార్చ్

చింతూరు, (ప్రభ న్యూస్): మన్యంలో ఆదివాసీలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి ఈ నెల 20 వ తేదిన నిర్వహించ తలపెట్టిన లాంగ్ మార్చ్‌ను జయప్రదం చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సున్నం వెంకటరమణ పిలుపునిచ్చారు. బుధవారం నాడు చింతూరులో జరిగిన ఆ సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 5 వ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీలకు తరతరాలుగా పాలకుల వలన తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు వలన తీవ్ర నష్టం వాటిల్లి ఆదివాసీలు జలసమాధి కానున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మైదాన ప్రాంత కులాలను బోయ, వాల్మికిలను గిరిజనలలో కలపడం వలన ఆదివాసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి తలపెట్టిన లాంగ్‌మార్చ్‌ను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు సోడె మురళి, కట్టం మల్లేష్, బొక్కిలి ప్రసాద్, మడివి కన్నయ్య, పోదయ్య తదితరులు పాల్గొన్నారు

ఆర్టీసీ బస్సు బైక్ ఢీ

రంపచోడవరం, ప్రభన్యూస్ : రంపచోడవరం మండలం చీమగండి సమీపంలో ద్విచక్రవాహనం ఆర్‌టిసి బస్సుఢీ ముగ్గురికి గాయాలు. మారేడుమిల్లి మండలం చావడికోట గ్రామానికి చెందిన బైక్‌పై ప్రయాణిస్తున్న గురుజుల కోటేశ్వరరావు, గురుజుల సారమ్మ, కత్తుల రేవతమ్మలకు గాయాలు కావడంతో వైద్య సేవల నిమిత్తం రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు. కోటేశ్వరరావు పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యసేవల నిమిత్తం కాకినాడ తరలించారు.

పట్టుచీర ఆదివాసీలకు న్యాయం చేయాలి


- ఐటీడీఏ ఎదుట ధర్నా



చింతూరు, (ప్రభ న్యూస్): చింతూరు మన్యంలోని ఎటపాక మండలంలో గల పట్టుచీర గ్రామ ఆదివాసీలకి న్యాయం చేయాలని కోరుతూ స్థానిక ఐటీడీఏ కార్యాలయం ముందు ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం నాడు నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆ సంఘ జిల్లా అధ్యక్షులు జల్లి నరేష్ మాట్లాడుతూ తాత ముత్తాల కాలం నుండి పట్టుచీర గ్రామ ఆదివాసీలు భూములను సాగు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఆదివాసీలు సాగు చేసుకుంటున్న భూములను ఎటపాక తహాసీల్దార్ ప్రభుత్వ భూములను సైతం గిరిజనేతరులకు తోత్తులుగా మారి దారదత్తం చేస్తున్నారని విమర్శించారు. మన్యంలో 1/70 చట్టం అమలులో ఉన్న రెవిన్యూ అధికారులు దొంగ రికార్డులను సృష్టించి ఆదివాసీలకు చెందవలసిన భూములను ఆదివాసీయేతరలకు కట్టుబెడుతున్నారని ఆరోపించారు. ఈ విషయంలో ఐటీడీఏ పీవో జోక్యం చేసుకొని ఆదివాసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ భూముల విషయాన్ని ఐటీడీఏ పీవో అభిషిక్త్ కిషోర్ దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తీగల బాబురావు, కణితి మధు, పాయం భాస్కర్ రావు, తెల్లం సత్యం, సారయ్య, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీల అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- చింతూరు ఐటీడీఏ పీవో అభిషిక్త్ కిషోర్



చింతూరు, (ప్రభ న్యూస్): ఆదివాసీలు ప్రజా దర్బార్‌లో ఇచ్చిన అర్జీలను అధికారులు సత్వరమే పరిష్కరించాలనీ చింతూరు ఐటీడీఏ పీవో అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు స్థానిక ఐటీడీఏ సమావేశపు మందిరంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాలను నుండి పలు సమస్యలపై వచ్చిన అర్జీదారుల నుండి ఆయన వినతులను స్వీకరించారు. ప్రజా దర్బార్ లో మొత్తం 57 మంది అర్జీ దారులు తమ సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పీవో అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలు పెట్టుకున్న అర్జీలను అధికారులు పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఒకసారి ప్రజా దర్బార్‌లో వచ్చిన అర్జీ మరోసారి తిరిగి రాకుండా చేసే బాధ్యత అధికారులదేనని దానికణుగుణంగా అధికారులు ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలని చూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వెంకటేశ్వరరావు, వివిధ ప్రభుత్వ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, తహాసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి ఏపీవోపై పీవోకి ఫిర్యాదు

చింతూరు, (ప్రభ న్యూస్): చింతూరు ఉపాధి హామి పథకం ఏపీవోపై చింతూరు ఐటీడీఏ పీవో అభిషిక్త్ కిషోర్‌కి ఉపాధి హామి పథకం సిబ్బంది బుధవారం నాడు ఫిర్యాదు చేస్తూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామి పథకం సిబ్బంది మాకు వచ్చే జీతాలను హాజరు తగ్గించి నెలకు రూ 12 వేలు వచ్చే జీతాన్ని నెలకు రూ 4 వేల నుండి వచ్చేలా ఏపీవో చేస్తున్నారని పీవో దృష్టికి తీసుకెళ్ళారు. ఈ విషయంలో మా జీతాలు మాకు పూర్తిగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని సిబ్బంది పీవోని కోరారు.

పలువురికి పరామర్శ

ముమ్మిడివరం, ప్రభ న్యూస్ : ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను జనసేన పార్టీ ముమ్మిడివరం నియోజకవర్గ అభ్యర్థి పితాని బాలకృష్ణ బుధవారం పరామర్శించి పలువురికి ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని సిహెచ్ గున్నేపల్లి గ్రామంలో శీలం లక్ష్మీకాంతం ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అలాగే అదే గ్రామానికి చెందిన శీలం ఈశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ.4వేలు ఆర్థిక సాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన శీలం సూర్యారావు కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ఓదార్చి రూ.2వేలు ఆర్థిక సాయం



అందజేశారు. అలాగే కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఇళ్ళు కాలిపోయిన బాధితులను పరామర్శించి వారికి రూ.3వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోదాశి పుండరీష్, గొలకోటి వెంకన్నబాబు, శీలం వెంకన్నబాబు, యాళ్ళ చంటి, బొక్కా శ్రీనివాసరావు, మట్టపర్తి శంకరం, శీలం సురేష్, మట్టా సురేష్, దాసరి రమణ, ఎన్ సురేష్, జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అత్యంత ఘనంగా మహాశివరాత్రి మహోత్సవాలు

మార్చి 4 వతేదీ నుంచి 8వతేదీ వరుకూ

ఐ.పోలవరంప్రభన్యూస్ : నిత్యకల్యాణం పచ్చ తోరణంగా విరాజల్లే మురమళ్ల శ్రీభద్రకాళి సమేత శ్రీ వీరేశ్వరస్వామి వారిఆలయంలో మార్చి 4 వతేదీ నుంచి 8వతేదీ వరుకూ 5రోజులు పాటుజరిగే మహాశివరాత్రి మహోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించాలని ఆలయ చైర్మన్ జంప భీమరాజు ఆలయ ఇఓ బొక్కా వీరవెంకటేశ్వరరావు గ్రామ కమిటీ లునిర్ణయించారు. ఆలయఇఓ బొక్కా వీరవెంకటేశ్వరరావు అద్యక్షతన మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు సమీక్షా సమావేశం జరిగింది. మార్చి 4వతేదీ మహాశివరాత్రి పర్వదినంను శ్రీవీరేశ్వర స్వామివారికి బారతదేశంలో పవిత్ర 12 పుణ్య పుష్కరనది జలాలు చే అభిషేకం అత్యంత పవిత్రంగా జరిపించాలని ఆరోజు ప్రతి భక్తులు శ్రీస్వామి అమ్మవార్లు దర్శనం సంతృప్తి కరంగా చేసుకునే వెసులు బాటు ఏర్పాటు చేయాలని కమిటి ఇఓ ను కోరింది. దీనిపై స్పందిస్తూ అందరికీ సర్వ దర్శనం ఏర్పాట్లు చేద్దా మని ఈఓ హమి ఇచ్చారు. మహాశివరాత్రికి వచ్చే భక్తులు సౌకర్యార్ధం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తా మ ని సూపరిండింట్ కఠారి శ్రీనివాసరాజు తెలిపారు. . మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా 5 వరోజు పవిత్ర వృద్ధగౌతమి పుష్కర్ ఘాట్ వద్ద కాశీ తరహాలో పంచ హారతిలు ,శ్రీస్వామి అమ్మవార్లు తెప్పోత్సవం వైభవంగా జరపాలని సమావేశం పలువురుకోరారు. మహాశివరాత్రి రోజున తెల్లవారు జామున 4గంటలనుంచి శ్రీస్వామి వారికి అభిషేకాలు, దర్శనాలు ప్రారంభంమవుతాయని ఇఓ వివరించారు. శ్రీస్వామి,అమ్మ వార్లుకు 150 రూపాయలు ప్రధమ అభిషేకం , పంచామృత అబిషేకం ,20 రూపాయులు అభిషేకాలు టిక్కెట్లు విక్రయించడం జరుగుతుందన్నా రు. ఈసమావేశంలో గ్రామస్తులు గాదిరాజు మన్యం రాజు, దంతులూరి శ్రీనుబాబు, చెయ్యేటి శ్రీనుబాబు ,విత్తనాల రామకృష్ణ, కోకవరపు మల్లిబాబు, తోరం వాసు, బాబు, తోకల లక్ష్మణ్ ,వెంకట్రాజు , సుబ్బారావు తదితరులుపాల్గొన్నారు.

నిత్యఅన్నదానం ట్రస్ట్ కి భక్తులు 20232 రూపాయిలు విరాళాలు గాఇచ్చారు. భక్తులు ముమ్మిడివరం నకు చెందిన యేడిద శ్రీనివాసరావు దంపతులు 10స116 రూపాయులు , రావులపాలెం కు చెందిన ఎన్ విఎన్ రామరాజు దంపతులు నడింపల్లి సీతారామరాజులు 10,116 రూపాయలు నిత్యం జరిగే అన్న దానం నకు విరాళాలు ఇచ్చారు. విరాళాలు ఇచ్చిన దాతలును. ఆలయ గ్రైడ్ -1 ఈఓ మేపూరి సత్యనారాయణ ,సూపిరిం డెంట్ కఠారి శ్రీనివాసరాజు, జూనియర్ అసిస్టెంట్ జగతా పుల్లయ్య నాయుడు దాతలును ఆలయ మర్యాదలుతో సత్కరించారు. శ్రీస్వామి వారి చిత్ర పఠం , ప్రసాదం, కండువా రవికులు గుడ్డల అందజేసి అభినందించారు



మండపేట

మండపేట, ఆలమూరు, కడియం, అనపర్తి, బిక్కవోలు, రావులపాలెం, రామచంద్రపురం, ద్రాక్షారామ, పామర్రు, ఆత్రేయపురం

ఆహారపదార్థాలపై అవగాహన

అనపర్తి, ప్రభ న్యూస్ : చదువుతోపాటు ఆహార పదార్థాల్లోని పోషక విలువలపై అవ గాహన కల్పించేందుకు ఈవెంట్ కార్య క్రమం నిర్వహి స్తున్నామని నారాయణ స్కూల్ ప్రైమరీ ఇన్‌చా ర్జ్ కే.భువనేశ్వరీ పేర్కొన్నారు. నారాయణ స్కూల్‌లో బుధవారం మాస్టర్ చెప్ కార్యక్ర మం నిర్వహించారు. వివిధ రకాల ఆహారప దార్థా లను తద్వారా పోషకవి లువల గురించి విద్యార్థు లు వివరించారు. డీజీఎం రాఘవేం ద్రరావు, ఎగ్జిక్యూటివ్ డీన్ మూర్తి, ఏఓ సురేష్‌రెడ్డి, వైస్‌ప్రిన్సిపల్ సుధా కర్‌రెడ్డి పాల్గొన్నారు.



పామర్రు కమ్యూనిటీహాల్‌కు భూమిపూజ



కమ్యూనిటీహాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే తోట

పామర్రు, ప్రభ న్యూస్ : కే.గంగవరం మండలం పామర్రు ఎస్‌సిపేటలో కమ్యూనిటీహాల్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు భూమిపూజ చేసారు. అన్ని కులాలకు కమ్యూనిటీహాళ్ళ నిర్మాణాలకు తనవంతు సాయంచేసి నిధులు మంజూరుచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి వెంకటేశ్వరరావు, మరివాడ సూరిబాబు, సత్యానందం, ఎం.చిట్టిరాజు, ఇసుకపల్లి రమణ, పెన్నాడ త్రిమూర్తులు, పామర్రు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థినీకి ఆర్థిక చేయూత



విద్యార్థికి నగదు అందిస్తున్న సత్తి ఆదిలక్ష్మీ

అనపర్తి, ప్రభ న్యూస్ : పెదపూడి మండలం కడకుదురుకు చెందిన అడబాల ధరణిమహాలక్ష్మీకి వేంద్ర సుబ్బారావు ఆర్థికసౌజన్యంతో సమకూర్చిన రూ.10వేలును వైకాపా నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి సతీమణి ఇన్నర్‌వీల్ వ్యవస్థాపకురాలు సత్తి ఆదిలక్ష్మి చేతులమీదుగా అందజేసారు. బుధవారం అనపర్తిలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సమాజ సేవాకార్యక్రమాల్లో పార్టీశ్రేణులు తమవంతు సహకారం అందించి మానవతా ధృక్పదం చాటుకోవడం అభినందనీయ మన్నారు. మహిళా విద్యను ఆగకుండా ప్రోత్సహిస్తున్నందుకు సుబ్బారావు బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం చాంబర్ ఆఫ్‌కామర్స్ అధ్యక్షులు నల్లమిల్లి జనార్ధనరెడ్డి(చంటిరెడ్డి) మాట్లాడుతూ రాజన్న రాజ్యం కావాలంటే వైకాపా అధికారంలోకి రావాలన్నారు. నవరత్నాలులో పేదల విద్యకు అధిక ప్రాధాన్యతనిచ్చారన్నారు. ఆంజనేయులుచౌదరి, వాసంశెట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌ఓ డైరీల ఆవిష్కరణ



పామర్రు, ప్రభ న్యూస్ : రామచంద్రపురం 2019 వీఆర్‌ఓల డైరీలను ఆర్‌డిఓ రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ డైరీలో రెవెన్యూ వ్యవస్థ వీఆర్‌ఓల రోజువారీ పనివిధానం, అనేక జీవోలును పొందుపర్చారని రెవెన్యూ ఉద్యోగులకు ఇది ఒక కరదీపిక అని ఆర్‌డిఓ పేర్కొన్నారు. జిల్లా వీఆర్‌ఓలసంఘ అధ్యక్షులు మద్దాల బాపూజీ, జేఏసీ చైర్మన్ మాధవరపు వెంకటేశ్వర్లు, వీఆర్‌ఓల డివిజన్ అధ్యక్షులు వాడ్రేవు రామచంద్రరావు, డివిజన్ కార్యదర్శి పి.సత్యనారాయణ మూర్తి, కార్యాలయ ఏఓ రామ్మూర్తి, పలువురు వీఆర్‌ఓలు పాల్గొన్నారు. అనంతరం ఈనెల 8, 9 తేదీల్లో సెలవు దినాలైనప్పటికీ వీఆర్‌ఓలు కే.గం గవరం హైస్కూల్‌వద్ద శాసనమండలి ఓట్లకోసం ధరఖాస్తు చేసుకోవడానికి చివరి అవకాశం కల్పించామని వీటిని సద్వినియోగం చేసుకోవాలని డీటీ శశిధర్ పేర్కొన్నారు.

జాతీయస్థాయికి ఎంపిఎస్ ప్రాజెక్టు ఎంపిక

- మెరిసిన విద్యార్థులు కృష్ణవేణి, కిరణ్‌సురేంద్ర - ఆటోమేటిక్ ఫైర్ పరికరానికి గుర్తింపు
- ఈనెల 13న ఢిల్లీలో ప్రదర్శన



విజేతలకు అభినందనలు



ఖుషీని అభినందిస్తున్న స్కూల్ డైరెక్టర్ సుభాషిణి



జాతీయస్థాయికి ఎంపికైన ప్రాజెక్టు

మండపేట, ప్రభ న్యూస్ : అత్యుత్తమ విద్యాబోధనతో ఎల్లలు దాటిన గుర్తింపు పొంది ఎన్నో మైలురాళ్ళను అధిగమించిన మండపేట పబ్లిక్‌స్కూల్ మరోసారి తన సత్తా చాటింది. జాతీయస్థాయిలో ఎంపిఎస్ విద్యార్థులు వల్లూరి కృష్ణవేణి(ఖుషీ), నందికోళ్ళ కిరణ్ సురేంద్రలు మెరిసారు. వీరు రూపొందించిన ఆటోమేటిక్ అగ్నిమాపక పరికరం ఈ పోటీల్లో గెలుపొంది.

ప్రతిభకు గుర్తింపు : జాతీయస్థాయిలో ఢిల్లీలో నిర్వహించే ప్రదర్శనకు ఎంపికైంది. కేంద్రప్రభుత్వం విద్యార్థుల్లో అంతర్లీనంగా ఉన్న ప్రతిభాపాట వాలను వెలికి తీసేందుకు ప్రతీఏటా ఇన్‌స్పైర్ ఎక్సిబిట్స్ ప్రాజెక్టు పేరిట పోటీలు నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా ఈ ఏడాది జిల్లాస్థాయిలో రాజమహేంద్రవరంలో నిర్వహించిన ప్రదర్శనలో ఆటోమేటిక్ ఫైర్‌ప్రాజెక్టును రూపొందించి విద్యార్థులు ప్రదర్శించారు. దీంతో వీరు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.



విద్యార్థినీ కృష్ణవేణి



విద్యార్థి కిరణ్

జిల్లాస్థాయి నుండి.. ఈనెల 3, 4, 5 తేదీల్లో విశాఖపట్టణంలోని ఎస్‌ఎఫ్‌ఎస్ స్కూల్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ మనక్‌పోటీల్లో ఈ ప్రాజెక్టును ప్రదర్శించారు. దీంతో అత్యుత్తమ ప్రాజెక్టుగా జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రం తరుపున ఈ విద్యార్థులు ప్రాతినిధ్యం వహించనున్నారు. ప్రాజెక్టు రూపకల్పన తదితర అంశాల్లో సూచనలు అందజేసిన సైన్స్ ఉపాధ్యాయుని పుట్టా హేమాంబిక విద్యార్థులకు దిక్సూచిగా నిలిచారు. ఎంపిఎస్‌లో 8వ తరగతి చదువుతున్న కృష్ణవేణి, 9వ తరగతి విద్యార్థి కిరణ్‌సురేంద్రలు ఈ ప్రాజెక్టుకోసం నిరంతరం శ్రమించి కొత్త ఆలోచనతో ఆవిష్కరణ చేసారు. దీంతో జాతీయస్థాయిలో మండపేట పేరును ప్రముఖంగా నిలిపారు.

విజేతలకు సత్కారం : ఈసందర్భంగా జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థుల అభినందన సభ బుధవారం స్థానిక ఎంపిఎస్ విద్యాసంస్థల్లో నిర్వహించారు. విద్యార్థులను స్కూల్ అండ్ కాలేజ్ కరస్పాండెంట్ సెక్రటరీ వల్లూరి చిన్నారావు, డైరెక్టర్‌లు గజ్జరపు సుభాషిణి, వల్లూరి సింధులు అభినం దించారు. అలాగే విజయానికి తోడ్పాటునందించిన ఉపాధ్యాయురాలు హేమను ప్రశంసించారు.

దార్శినికాలోచనలకు బీజం : పాఠశాల ప్రిన్సిపల్ సతీష్‌బాబు మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల్లో పదికి పది పాయింట్లు సాధనలో అన్ని పాఠశాలలకంటే మెరుగైన ఫలితాలు సాధిస్తూ తమ సంస్థ మెరుగైన ఫలితాలు సాధిస్తూ తమ సంస్థ ముందంజలో ఉందన్నారు. అలాగే దార్శినిక ఆలోచనలకు చిన్ననాటినుంచే బీజం వేయాలన్న తమ కృషి ఫలితంగా జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రదర్శనకు ప్రాజెక్టు ఎంపిక కావడం నిదర్శనంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ కృష్ణారావు, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు. కాగా ప్రాజెక్టు విజేతల్లో ఒకరైన కృష్ణవేణి సంస్థ కరస్పాండెంట్ వల్లూరి చిన్నారావు కుమార్తె కావడం విశేషం.

వెంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్‌గా.. సంకా శ్రీనివాసరంగా

మండపేట, ప్రభ న్యూస్ : జిల్లాలోనే అత్యద్భుతంగా ఆలయాన్ని తీర్చిదిద్ది మండపేట శ్రీవెంకటేశ్వరస్వామివారి ఆలయానికి గుర్తింపు తీసుకువచ్చిన చైర్మన్ సంకా శ్రీనివాసరంగారావు తిరిగి ఆ ఆలయానికి చైర్మన్‌గా నియమితులయ్యారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో ప్రమాణస్వీకారం చేసారు. చైర్మన్‌గా సంకా శ్రీనివాసరంగా, ధర్మకర్తలుగా వంక సత్తిబాబు, లంగోజు గోవిందురాజు, బోనగిరి వెంకటస్వామి, కొమ్మోజు శ్రీనివాసరావు, పోతంశెట్టి వీరవెంకటసత్యనారాయణ, దర్శి దుర్గ, ఎక్స్‌అఫిషియో సభ్యులుగా ఆచార్యులు ప్రమాణస్వీకారం చేసారు. దాతల సహకారంతో ఆలయాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దడంతోపాటు ప్రతీ శనివారం విశేష సంఖ్యలో స్వామివారిని భక్తులు దర్శించుకునేలా ఏర్పాట్లు చేయడంలో ఈ కమిటీ పట్టణ ప్రజల ప్రశంసలను అందుకుంది. దీంతో తిరిగి ఇదే ప్యానెల్‌ను నియమించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు వి.సాయికుమార్‌బాబు పాల్గొని ప్రసంగించారు. అలాగే శ్రీకోదండరామా వీరాంజనేయస్వామి దేవస్థానం చైర్మన్‌గా మచ్చా నాగబాబు, సభ్యులుగా గోమాడ శ్రీనివాసరావు, కురసా భాస్కరరావు, చుండ్రు రామకృష్ణ తాతపూడి నాగమణి, జొన్నపల్లి సత్యనారాయణ, కాళ్ళ ఆనందరావులు ప్రమాణస్వీకారం చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీదేవీ, సిబ్బంది పాల్గొన్నారు.



దేవస్థానం సభ్యుల ప్రమాణస్వీకారం

ఒంటరి పోరుతో ముందుకు

ఆకివీడు, ప్రభ న్యూస్ : రాష్ట్రంలో అన్ని స్థానాలకు ఒంటిరిగా పోటీ చేస్తామని జనసేన పార్టీ నర్సాపురం పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ యర్రా నవీన్ అన్నారు. జనంలోకి జనబాట కార్యక్రమంలో భాగంగా అజ్జిమూరు హరిజనవాడలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వామపక్షాల పొత్తు విషయంలో ఈ నెలఖారులోపు స్పష్టత వస్తుందన్నారు. పార్టీలో సమతుల్యత పాటిస్తున్నామని చెప్పారు. పార్లమెంటు స్థాయిలో కమిటీలు పూర్తి అయిన వెంటనే అసెంబ్లీ, మండల కమిటీలు పూర్తి చేస్తామని చెప్పారు. నిరుద్యోగ భృతి విషయంలో నిరుద్యోగులను మోసం చేసారన్నారు. బడ్జెట్ ఎలక్షన్ స్పంట్ అని అన్నారు. నర్సాపురం పార్లమెంటరీ ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు గవర లక్ష్మీ మాట్లాడుతూ జనబాటలో మహిళల ఆదరణ బాగుదన్నారు. ఈ కార్యక్రమంలో తోట వాసు, ఆముదాల నాని, రాట్నాల వెంకటేశ్వర, బొల్లం సత్యనారాయణ, వడ్డి రాజశేఖర్, కోపెల్ల హనుమ, గవర అనిల్, జక్కు నరేష్, సాయి, ప్రసాదు, లక్ష్మణరావు, చంటి, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఇన్‌స్పైర్‌కు జొన్నాడ ఎంపిక



ఆలమూరు, ప్రభన్యూస్ : ఢిల్లీ ఐఐటీలో జరిగే నేషనల్ లెవెల్ ఇన్స్‌స్పేర్ వైజ్ఞానిక ప్రదర్శనకు మండలంలోని జొన్నాడ హైస్కూల్ లో 9వ తరగతి విద్యార్థి తానింకి ఫణి కుమార్ ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు వై.ఆర్.కె.శాస్త్రి బుధవారం అన్నారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 3,4,5 లలో రాష్ట్రస్థాయిలో విశాఖపట్నంలో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనలో ఆటోమేటిక్ క్రాప్ ప్రొటెక్టర్ ఫ్రం రైన్ అనే ప్రోజెక్టు ను ఫణికుమార్ తయారుచేసి ప్రదర్శించడం జరిగింది. ఇందుకు ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి గైడ్ గా వ్యవహరించగా ప్రాజెక్టు నందు ఉత్తమ ప్రతిభా పాఠవాలు కనబర్చి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించాడు. దీంతో జాతీయ స్థాయిలో జొన్నాడ హైస్కూల్ గుర్తింపు పొందిందని విద్యార్థులనుద్దేశించి అన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం గ్రామ ప్రముఖులు సమక్షంలో విద్యార్థి ఫణికుమార్ ను ఘనంగా సత్కరించి అభినందించారు. మాజీ సర్పంచ్ ద్వారంపూడి అప్పారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ తాడి శ్రీనివాసరెడ్డి, నాయకులు తాడి ఆదిత్య రెడ్డి, నల్లమిల్లి రామారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు పేరవరంలో హెూప్ ఫౌండేషన్ ప్రారంభం

ఆత్రేయపురం, ప్రభన్యూస్ : నిరుపేదలకు, వితంతువులకు, వృద్ధులకు, అనాధలకు,పేదరోగులకు సేవ చేయాలనే దృక్పదంతో హెూప్ ఫౌండేషన్‌ను ఈ నెల 7న ప్రారంభిస్తున్నామని ఫౌండేషన్ చైర్మన్ ఎలిపే సుహాసినీ తెలిపారు. ఆత్రేయపురం మండలం,పేరవరంలో ఉదయం 10 గంటలకు ఫౌండేషన్ ప్రారంభిస్తున్నామని సుహాసినీ తెలిపారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సామాజిక కార్యకర్తలు,వివిధ సంఘాల నాయకులు హజరౌతారని సుహాసినీ పేర్కొన్నారు.ప్రారంభోత్సవం రోజున కొంతమంది పేదవారికి ఉచితంగా దుప్పట్లు,చీరలు పంపిణీ చేస్తామని,తరలివచ్చిన వారందరికీ భోజన,వసతి కల్పించామని తెలిపారు.ప్రతీ ఒక్కరూ తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆమె కోరారు.

స్కాలర్‌షిప్‌కు ఎంపికైన

అర్తమూరు విద్యార్థులు

మండపేట రూరల్, ప్రభ న్యూస్ :

విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి విద్యాభివృద్ధి సాధించాలని జిల్లా గ్రంధాలయసంస్థ చైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి పేర్కొన్నారు. మండపేట మండలం అర్తమూరులో సత్యభాస్కర జెడ్పి ఉన్నతపాఠశాలకు చెందిన విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌లకు ఎంపిక కాగా వారిని అభినందించారు. జాతీయ మిన్స్, మెరిట్ స్కాలర్‌షిప్‌లకు 8వ తరగతి విద్యార్థులు ఎంపిక కావడంపట్ల ఆయన హర్షం వ్యక్తంచేసారు. మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడు నుంచి మావుళ్ళమ్మకు

అష్టలక్ష్మి అలంకరణలు

భీమవరం, ప్రభ న్యూస్ :

శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి 55వ వార్షిక మహోత్సవంలో భాగంగా నేడు నుంచి 15వ తేదీ వరకు అష్టలక్ష్మీ అలంకరణలు చేయనున్నారు. 7న ఆదిలక్ష్మీ, 8న ధాన్యలక్ష్మీ, 9న ధైర్యలక్ష్మీ, 10న గజలక్ష్మీ, 11న సంతానలక్ష్మీ, 12న విజయలక్ష్మీ, 13న విద్యాలక్ష్మీ, 14న ధనలక్ష్మీ, 15న అన్నపూర్ణదేవిగా అలంకరణ చేస్తున్నామని ఆలయ ఈవో నల్లం చక్రధరరావు తెలిపారు. భక్తులందరూ అమ్మవారి అష్టలక్ష్మీ అలంకరణలను దర్శించుకోవాలని కోరారు.

నిడారంబరం..నిస్వార్థ సేవాగుణం

సాధారణ కార్యకర్తనుంచి.. శాసనమండలి చైర్మన్ వరకు ప్రస్థానం - ఎం.ఎ.షరీఫ్‌తో జిల్లాకు అనుబంధం

మండపేట, ప్రభ న్యూస్ :



సాదాసీదా జీవనం గడిపే ఓ వ్యక్తి శాసనమండలి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడం సాధారణ విషయం కాదు. అదీ ముస్లీంమైనార్టీలనుంచి నాయకుడిగా ఎదిగి ఉన్నతస్థితికి చేరడం వెనుక కఠోరదీక్ష తపస్సు దాగుంటాయి. దీనికి ఎంఎల్‌సి ఎం.ఎ.షరీఫ్ ఉదాహరణగా చెప్పవచ్చు. ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చైర్మన్‌గా గురువారం ఆయన బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో ఆయనతో జిల్లాకు అనుబంధమిది.

నరసాపురం నుండి రాజకీయ ఓనమాలు : ఎం.ఎ.షరీఫ్(నలీమ్) పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో జన్మించారు. అక్కడే విద్యాభ్యాసం జరిగింది. ఉన్నత చదువు అభ్యసించిన ఆయన ఎన్‌టిఆర్ అంటే అమితంగా ఇష్టపడేవారు. టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగారు. మైనార్టీ నాయకుడుగా అంచెలంచెలుగా ఎదిగారు. ఈ క్రమంలో 1985-86 సమయంలో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు వచ్చాయి. ఆ ఎన్నికల్లో ఓ రెండువార్డులకు ఇన్‌చార్జ్‌గా నరసాపురం నుండి షరీఫ్‌ను నియమించారు. అక్కడ మజ్లీస్ పార్టీని ఢీకొట్టి రెండువార్డుల్లోనూ టీడీపీ కార్పొరేటర్‌లు ఎన్నికయ్యేలా వ్యూహం చేసి ఎన్‌టిఆర్ దృష్టిలో పడ్డారు. స్వయంగా ఎన్టీఆర్ ఆయనను పిలిపించుకుని అభినందించడం అప్పట్లో సంచలనమే. అనంతరం పార్టీ కార్యక్రమాల నిర్వహణకు షరీఫ్‌ను ఉపయోగించుకునేవారు. ప్రతీ కార్యక్రమాన్ని ఎంతో కార్యదక్షతతో నిర్వహించి ప్రశంసలు పొందేవారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండే నైజంతో పనిచేసేవారు. నిస్వార్థ సేవలందించడంలో ఆయనకు ఆయనే సాటి. బంధుప్రీతి లేకపోవడం, పైరవీలు చేయకపోవడం, అనుక్షణం పార్టీ ప్రగతే లక్ష్యంగా పనిచేయడం ఆయనకున్న ప్లస్‌పాయింట్‌లు. దీంతో తక్కువ కాలంలోనే పార్టీలో ఎదిగారు. 1994లో ఆయన రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఎన్‌టిఆర్ తర్వాత చంద్రబాబుకు అత్యంత సన్నిహితునిగా మారిపోయారు. ఎన్‌టిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో షరీఫ్ పార్టీకి సంబంధించిన నిర్ణయాత్మక అంశాలను రూపొందించడం, అధినేత చంద్రబాబుకు అన్ని అంశాల్లోనూ సహాయకారిగా ఉండడంతో కార్యాలయాలకు సంబంధించిన నిర్వహణ బాధ్యతలన్నీ ఆయనపైనే ఉండేవి. ఈ క్రమంలో టీడీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం పశ్చిమగోదావరి జిల్లానుండి ఎంఎల్‌సిగా ఎం.ఎ.షరీఫ్‌ను నియమించారు.

జిల్లాతో ఉన్న అనుబంధం : షరీఫ్ అమ్మమ్మవారి ఇల్లు మండపేటలోని గాంధీనగర్ 2వ వీధిలో ఉండేది. అప్పట్లో ఆయన తాత పోలీసుశాఖలో పనిచేస్తూ మండపేటలో నివసించేవారు. ఈయన మేనమామ సుల్తాన్‌మొహిద్దీన్‌ఖాన్ మండపేటనుండే సిటీబస్‌ల యజమానిగా జీవితాన్ని ప్రారంభించి కాకినాడ వెళ్ళి స్థిరపడ్డారు. అమ్మమ్మవారి ఇంటికి వస్తూ షరీఫ్ ఇక్కడే గడిపేవారు. ఆయన టీడీపీలో మైనార్టీనేతగా ఎదిగిన అనంతరం కూడా మండపేటతో అనుబంధం పెంచుకున్నారు. ఇక్కడ ఇప్పటికీ బంధువులు, సన్నిహితులు ఉన్నారు. మరికొందరు కాకినాడ, పిఠాపురంలలో నివసిస్తున్నారు. హజ్ కమిటీ సభ్యునిగా పనిచేసిన సల్మాన్‌హస్సేన్ ఈయనకు అత్యంత సన్నిహితులు. వీరి కుటుంబం మండపేటలో ఉండేది. ఇలా ఇక్కడ చాలామందితో ఆయనకు అనుబంధం ఉంది. మండపేట హస్రీఅహలేసున్నత్‌జామియా మసీదుకు తరచూ వస్తుంటారు. ఈ క్రమంలో ఆయన ఎంఎల్‌సి నుండి శాసనమండలి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడంతో మండపేటలో ఉన్న ఆయన సన్నిహితులు, బంధువులు హర్షం వ్యక్తంచేసారు. నిడారంబర జీవితాన్ని గడుపుతూ పదిమందికీ సాయపడే షరీఫ్ ఉన్నతస్థానంలో ఉండడం తమకెంతో ఆనందం కల్గిస్తుందని తెలిపారు. ఆయనతో తమకున్న పరిచయాలు వివరించారు.

కోటిపల్లిలో పసుపు కుంకుమ చెక్కులు పంపిణీ

పామర్రు, ప్రభ న్యూస్ : కే.గంగవరం మండలం కోటిపల్లి పంచాయతీవద్ద పసుపుకుంకుమ చెక్కులను 36గ్రూపులకు ఒకేసారి గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ పప్పుల శ్రీనుబాబు(రేవుశ్రీను), కర్రి చిట్టిబాబు, ఎంపిడిఓ జి.భీమారావులు పంపిణీ చేసారు. ప్రతీ గ్రూపుకు మూడు చెక్కులు చొప్పున అందజేసి ఆ చెక్కులను ఏ మహిళా సభ్యులకు పంపిణీ చేయాలో శాంక్షన్‌పత్రం మంజూరై వచ్చిందని దాన్ని తీసుకుని ఆ గ్రామ యానిమేటర్, పంచాయతీ కార్యదర్శి, మహిళాగ్రూపు అధ్యక్షురాలు సక్రమంగా పంపిణీ చేసి తమవంతు సేవలందించాలని రేవుశ్రీను పేర్కొన్నారు. మండల ఏపిఎం అరుణ ద్వారా



ప్రభుత్వం మంజూరుచేసిన మహిళా వివరాలతో కూడిన పత్రాలను త్వరితంగా అన్ని గ్రూపులకు అందజేసి ఇంకా ఎవరికైనా సొమ్ములు రాకపోతే వారి వివరాలను మహిళా సమాఖ్య కార్యాలయానికి తెలియపర్చాలని సూచించారు. మండలానికి రాని 19గ్రూపులకు నివేదికను ఏపిఎం అరుణ వెలుగు కార్యాలయానికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో అన్నందేవుల చంటి, కార్యదర్శి ఆర్.ఈశ్వరరావు, వెంటూరి వీరరాఘవులచౌదరి, అయినవిల్లి సూరిబాబు, మానే సాయిబాబు, నేమాని వెంకట్రామారావుచౌదరి, భమిడిపాటి వీరభద్రరావు, రేవు అమ్మాజీరావు, యానిమేటర్‌లు ఏ.రత్నం, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

మోడీ రాష్ట్రానికి

తీరని అన్యాయం చేసారు..

అనపర్తి, ప్రభ న్యూస్ : ప్రధాని మోడీ పాలనలో రాష్ట్రానికి తీరని అన్యాయం చేసారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తనయుడు యువనాయకులు మనోజ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 10న ప్రధాని మోడీ రాష్ట్రంలో పర్యటిస్తున్నందుకు



నిరసనగా బుధవారం మనోజ్‌రెడ్డి ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. తొలుత పార్టీ కార్యాలయంనుండి వివేకానందా సెంటర్, ఫ్లైఓవర్‌తోపాటు గ్రామంలోని పలు ప్రాంతాల్లో బైక్‌ర్యాలీ నిర్వహించి మోడీ గోబ్యాక్ అంటూ నినాదాలు చేసారు. గత ఎన్నికల్లో మోడీ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని రాష్ట్రానికి నిధులు రాకపోవడమే కాకుండా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీచైర్మన్ సిరసపల్లి నాగేశ్వరరావు, అన్నవరం దేవస్థానం సభ్యులు సత్తి దేవదానరెడ్డి, వైస్‌ఎంపిపి వైజాగ్‌శ్రీను, ఎంపిటిసి ఓగిరెడ్డి రాధతోపాటు అధికసంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైకాపా పాదయాత్రపై సదస్సు

పామర్రు, ప్రభ న్యూస్ : కే.గంగవరంలో ఎంపిపి పెట్టా శ్రీనివాస్ వైకాపా కార్యక్రమాలపై కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈనెల 8నుండి ఆరురోజులపాటు నిన్ను నమ్మం బాబు ప్రోగ్రామ్, వైకాపా నాయకుల పాదయాత్ర గ్రామాల్లో నిర్వహిస్తామని ఎంపిపి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు తొలిరోజు కూళ్ళ, సుందరపల్లి గ్రామాల్లో ఎంఎల్‌సి పిల్లి సుభాష్‌చంద్రబోస్, అమలాపురం ఎంపి అభ్యర్థి అనురాధ, నియోజకవర్గ వైకాపా కోఆర్డినేటర్ చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణలు హజరవుతారని ఆయన తెలిపారు. ప్రతీరోజు మూడుగ్రామాల చొప్పున ఈ కార్యక్రమాలు నిర్వహిస్తామని వైకాపా నాయకులు పేర్కొన్నారు.



వైకాపా పాదయాత్రపై సదస్సు

బాదంకు సతీవియోగం



కాకినాడ సిటీ, ప్రభన్యూస్ : ప్రముఖ దాత బాదం మాధవ రావు సతీమణి చంద్రప్రభ బుధ వారం మృతిచెందారు. సాఫ్ట్‌వేర్, ఇతర వ్యాపార రంగాల్లో బాదం విజయం వెనుక ఆమె కీలకంగా ఉండేవారు. మాధవరావు తమ్ముళ్ళు 9మంది ని ఆమె పెంచి ప్రయోజకులుగా తీర్చిదిద్దారు. వదినగా కాకుండా ఓ తల్లిగా వార్ని సాకారు. మాధవరావు కష్టనష్టాలు, సుఖదుఖాల్లోనూ ఆమె దృడంగా ఉండేవారు. మాధవ రావు ఆర్ధిక స్థితి మెరుగయ్యాక పలు విద్య, సామాజిక సేవా సంస్థలకు విరివిగా విరాళాలిస్తున్నా ఆమె ఏనాడూ అడ్డుచెప్పలేదు. పైగా కష్టపడి సంపాదించిన సొమ్మును సద్వినియోగం చేస్తున్నారంటూ ప్రోత్సహించే వారు. సంపదకంటే బంధాలు, అనుబంధాలకే ఆమె ఎక్కువ ప్రాధాన్యత నిచ్చేవారు. తన జీవితంలో చంద్రప్రభ సగం కాదు.. అంతకంటే చాలా ఎక్కువ భాగమంటూ మాధవరావు పలు సందర్భాల్లో పేర్కొనేవారు. ఆమె ఆకస్మిక మృతి పట్ల జిల్లా వ్యాప్తంగా పలువురు ప్రముఖులు తమ సంతాపం వ్యక్తం చేశారు. ట్రస్ట్ హాస్పిటల్ డైరెక్టర్ ఎస్ రామకృష్ణ, రోటరీ క్లబ్ గోల్డెన్ జూబ్లీ అధ్యక్షులు డాక్టర్ ముత్తా నవీన్ కృష్ణ తదితరులు ఆయన్ను కలసి ప్రగాడ సానుభూతి తెలిపారు.

మరోసారి మీరే రావాలి

ముత్తాకు వైశ్యుల సంఘీభావం



కాకినాడ, ప్రభన్యూస్ ప్రతినిధి : మరోసారి మీరే కాకినాడ ఎమ్మెల్యే కావాలంటూ నగరంలోని వైశ్య ప్రముఖులు జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు ముత్తా గోపాలకృష్ణకు తమ సంఘీభావం ప్రకటించారు. బుధవారం వాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మాహుతి దినాన్ని పురస్కరించుకుని కాకినాడలోని ఆలయంలో పెద్దెత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నగరంలోని వైశ్యులంతా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరు ముత్తాను ప్రత్యేకంగా సన్మానించారు. ఆయన హయాంలో కాకినాడ అభివృద్ధిపై సింహావలోకనం చేసుకున్నారు. తిరిగి నగరానికి అలాంటి రోజులు రావాలని ఆకాంక్షించారు. ముత్తా ఎమ్మెల్యే కావడం ద్వారానే అది సాధ్యమని ఏకగ్రీవంగా పేర్కొన్నారు. తన కుటుంబం రాజకీయాల్లోనే కొనసాగుతుందని ఈ సందర్భంగా ముత్తా వారికి హామీనిచ్చారు. తన కుటుంబం నుంచి ఎవరు పోటీ చేసినా ఇదే విధమైన ప్రోత్సాహం, సహకారమందించాలని కోరారు.

మూడోరోజు కానరాని చిరుత

కొనసాగుతున్న గాలింపు చర్యలు

బెంబేలెత్తుతున్న రైతులు, గ్రామస్తులు



(ఆత్రేయపురం, ప్రభన్యూస్) అటవీ ప్రాంతంనుంచి దారితప్పి వచ్చిన చిరుతపులి ఆత్రేయపురం మండలంలో అందరినీ బెంబేలెత్తిస్తోంది. మూడోరోజైన బుధవారం కూడా ఆ చిరుత ఆచూకీ తెలియలేదు. రెవెన్యూ, పోలీసు, అటవీశాఖ అధికారులే కాక అంకంపాలెం, ర్యాలి గ్రామస్తులు ఈ చిరుతకోసం ముమ్మర గాలింపు చర్యలు చేపడుతున్నారు. సోమవారం నలుగురిని తీవ్రంగా గాయపర్చిన ఈ చిరుత ఎప్పుడు ఎవరికి నష్టం చేకూరుస్తుందనేది అంతుపట్టడంలేదు. ఈ చిరుతను పట్టుకునేందుకు అధికారులు చేసే ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడంలేదు. అంకంపాలెం కొబ్బరిచెట్టునుంచి సోమవారం అర్ధరాత్రి మాయమైన ఈ చిరుత జాడ ఎక్కడుందనేది అంతుపట్టడంలేదు. కానీ అక్కడుంది ఇక్కడుందంటూ సోషల్‌మీడియాల్లో కొందరు హడావుడి సృష్టించడంవల్ల అనేక ప్రాంతాల ప్రజలు కంటిమీద కునుకు లేకుండా బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. పచ్చని పంటపొలాలమధ్య స్వేచ్ఛగా జీవించే ప్రజలు, రైతులు నలుగురైదుగురు తోడుంటే కానీ ఇంటినుండి బయటకు వెళ్ళలేని పరిస్థితి. గ్రామ సరిహద్దుల్లో కర్రలు పట్టుకుని గుంపుగుంపులుగా పహారా కాస్తున్నారు. పోలీసులు, అటవీశాఖ అధికారులు కూడా అదే పనిచేస్తున్నారు. పలానా ప్రాంతంలో చిరుత ఉందంటే అక్కడే దాన్ని పట్టుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేపట్టవచ్చు. కానీ ఈ చిరుత ఎక్కడుందనేది ఎవరికీ అంతుపట్టడంలేదు. ఏజెన్సీ ప్రాంతంలో ఈ చిరుతలు సంచరించడం సర్వసాధారణం. కానీ ప్రశాంతతకు, ప్రకృతి సోయగాలకు పేరెన్నికగన్న కోనసీమలో చిరుతపులి సంచరించడమంటే ఎవరికి మాత్రం కుదురుగా నిద్రపడుతుంది? మరి అలాంటి చిరుతను పట్టుకోవడంలో అధికారులు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవడంలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. చిరుత జాడ కనుగొని పట్టుకునేందుకు ప్రత్యేక నిపుణుల బృందాన్ని తీసుకురావాలని స్థానికులు ఎంత చెబుతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదు. కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఈ చిరుతపులిని ఇలా ప్రజలమధ్య వదిలేసి అధికార యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపట్టడంలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు. ఆ చిరుతవల్ల కలిగే నష్టాన్ని పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత వహించి దాడికి గురైనవారికి మెరుగైన వైద్యచికిత్సతోపాటు ఇతర నష్టాలన్నింటినీ ప్రభుత్వం భరించాలని డిమాండ్ చేసారు. నిత్యం జనసంచారం ఉండే ప్రాంతంలో ఈ చిరుత సంచరిస్తుంటే అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తంచేసారు.

జనబాట పట్టిన జనసేన



కరప,ప్రభన్యూస్: మండల కేంద్రం కరపలో బుధవారం జనసేన జనబాట కార్యక్రమం నిర్వహించింది. జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ గుర్తు వారందరికీ తెలియచేసేందుకు ఈకార్యక్రమం నిర్వహించారు. తొలుత భారత రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలుల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామం అంతా తిరిగి పార్టీ మేనిఫెస్టోతో కూడిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేసారు. పవన్ కల్యాణ్ ఆశయాలు, ఆయన రాష్ట్రం,యువత,మహిళలు,నిరుద్యోగులకోసం చేసిన ప్రకటనలు వివరించారు. పవన్‌తో మార్పుసాధ్యం అన్నారు. నీతి నిజాయితీలు గలిగి, అవినీతి లేని పాలన కోసం, కుల, మత, వర్గ, వర్ణ విబేధాలు లేని మంచి సమాజం కోసం జనసేనను బలపరచాలని వారు కోరారు. పార్టీ గుర్తు గాజు గ్లాస్‌లను ప్రజలకు చూపించి వచ్చే ఎన్నికల్లో గాజుగ్లాస్‌కు ఓటు వేయడం ద్వారా పవన్‌కల్యాణ్‌ను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి జనం నుంచి మంచి స్పందన వచ్చింది. మహిళలు జై కొట్టారు. పార్టీ నాయకులు ముద్రగడ రమేష్, మేడిశెట్టి వీరచక్రం, లకమన సురేష్, నక్కా అంజిబాబు, పేకేటి దుర్గాప్రసాద్, సైనవరపు శంకర్, సూరి, మణికంఠ, సతీష్ పాల్గొన్నారు.

గోపాలుని ఆలయానికి పంచలోహ విగ్రహాలు

టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుని సమర్పణ



(పిఠాపురం,ప్రభన్యూస్) పిఠాపురం మండలం భోగాపురానికి చెందిన టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లుమల్లు విజయకుమార్ దంపతులు బుధవారం రాజానగరం మండలం మలంపూడి గ్రామములో వేంచేసి ఉన్న శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామివారి ఆలయానికి పంచలోహవిగ్రహాలు అందజేశారు. వేణుగోపాలుడు, రుక్మిణీ, సత్యభామల ఉత్సవ విగ్రహాలను అందజేశారు. వీటిని తిరుమల తిరుపతి దేవస్థానం సహకారంతోచేయించినట్లు విజయకుమార్ తెలిపారు. విగ్రహాలకు సంప్రోక్షణాది క్రతువులను శాస్త్రోక్తంగా వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ తణుకు సిద్ధాంతి శ్రీకాంత్ శర్మ బృందం నిర్వహించారు. విగ్రహాల విలువ సుమారు రూ.లక్ష వుంటుందని విజయకుమార్ తెలిపారు.

ఉపయుక్తంగా పురసేవ

మున్సిపల్ సమస్యలపై ఇంటినుంచే ఫిర్యాదు

సిఎం కార్యాలయందాకా..

కాకినాడ కార్పొరేషన్ ప్రభన్యూస్ :వీధి దీపాలు వెలగడంలేదా.. కాల్వలో పూడిక తీయలేదా.నీటి సరఫరా సరిగా జరగడంలేదా..అనుమతి లేకుండా ఆడ్డదిడ్డంగా భవనాలు కట్టేస్తున్నా రా.. మున్సిపల్ సమస్యలపై ఏదైనా పిర్యాదు చేయాలంటే కార్యాలయం చుట్టూ కాళ్లంగేలాతిర గాల్సి వస్తోందా.. ఇకపై మీకుఆశ్రమ తప్పపోయినట్టే మీ స్మార్ట్ పోన్ నుంచే మీరు సంబందిత ఆదికారులకు పిర్యాదు చేయవచ్చు ఇందుకు మీరు చేయాల్సిందల్లా ఓ చిన్న యాప్ ను మీస్మార్ట్ ఫోన్ లోడౌన్ లోడ్ చేసుకుని రిజిస్టర్ చేసుకోవడమే..

పురప్రజలకోసం పురసేవ

పౌరులెవరైనా తమ స్మార్ట్ పోన్ నుంచే వివిధ సమస్యలను అదికారులకు నివేదించి ఆయా సేవలు పొందగలిగే ఉపయుక్త వేదిక పురసేవ, ప్రతి చిన్న పనికీ పుర,నగరపాలక సంస్థ కార్యాలయాలచుట్టూ తిరగేపని లేకుండా ప్రజలు నేరుగా తమ సమస్యలను ఆదికారులదృష్టికి తీసుకెళ్లిందుకు వీలుకల్పించేందుకు పురసేవ యాప్‌ను ప్రభుత్వం ఆందుబాటులోకి తీసుకువచ్చింది.మున్సిపల్ ఆడ్మినిస్టేషన్ డిపార్టమెంట్ ఆప్ ఎగ్జిక్యూటివ్ పౌండేషన్ ఈస్మార్ట్ ఆప్లికేషన్‌ను రూపొందించి అభివృద్ధిచేసింది.ప్లేస్టోర్ నుంచి ఈయాప్‌ను డౌన్‌లోడ్‌చేసుకుని ముందుగా రిజిస్టేషన్ ప్రక్రియ పూర్తిచేయాలి.దీనిద్వారా పబ్లిక్‌హెల్త్ శానిటేషన్,టౌన్‌ప్లానింగ్ ఆస్తిపన్ను, ఖాళీస్థలాల పన్ను నీటిపన్ను బిల్డింగ్ ప్లాన్స్, ఆనుమతులు, బిపిఎస్ స్కీమ్ విభాగాలకు మనం పిర్యాదులుచేయవచ్చు. ఈ యాప్ ద్వారా ఏకంగా పలు పౌర సేవలను పట్టణ, నగరా ప్రాంతాల ప్రజలు పొందవచ్చు.

చాలా ప్రత్యేకం..

పిర్యాదు చేయవలల్సిన విబాగాన్ని ఎంచుకున్న వెంటనే మనకు గ్రీవెన్స్ నంబరు వస్తుంది.యాప్‌లోని గ్రీవెన్స్ విబాగంలోనివెళ్లి సమస్యలను టైప్‌చేసి సబ్‌మిట్‌చేయాలి.పిర్యాదుదారుడు జీపీఎస్ ఆదారంగా క్షేత్రస్థాయినుంచికూడా పిర్యాదుచేయవచ్చు.ఈవిధానంలో మొబైల్‌పోన్ జీపీఎస్ ఆన్‌చేసి సమస్యను సంబందించిన ఫోటో ఆప్‌లోడ్‌చేయాలి.ఆనంతరం మెసేజ్‌బాక్స్‌లో పిర్యాదును టైప్‌చేసి సబ్‌మిట్‌చేయాలి.తాగునీరు సక్రమంగా సరఫరాకాకపోవడం,పైపులైన్లు లీకేజీ, కలుషిత జలాలుసరఫరా,రహదారులమీదు గోతులు,చెత్త తొలగించకపోవడంలాంటి సమస్యలతో పాటు నాశిరకంపనులు,ఆక్రమకట్టడాలు,ప్రభుత్వస్థలాలుపుట్‌పాత్ లఆక్రమణ,నిబందన లకువిరుద్ధంగా ప్రకటన బోర్డులుఏర్పాటుచేయడం వీదిలైట్లు వెలగకపోవడం కుక్కల బెడద పార్కులు క్రీడామైదానాలనిర్వహణ తదితర సమస్యలపై ఈయాప్ ద్వారా పిర్యాదు చేయెచ్చు . పోటోతో సహా మీరు పంపిన సమస్యను పరిష్కరించి పరిష్కరించిన విషయాన్నితిరిగి పోటో తో సహా మీకు యాప్ ద్వారా తెలియజేసి వీలుండడం ఆందులో ప్రత్యేకత.

సీఎం కార్యాలయం దాకా..

యాప్ ద్వారా పంపేన ఫిర్యాదులు ఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్ యాప్‌కు చేరుతాయి.వీటినిఉద్యోగులు పరిశీలించి సంబంధిత విబాగాలకు పంపిస్తారు.ఇలా చేరిన పిర్యాదులనుసంబందిత విభాగాలవారు నిర్దిష్ట గడుపులోగా పరిష్కరించాలి. ఆలా పరిష్కారంకాకుంటే ఆపిర్యాదు తదుపరిస్థాయిలో కమిషనర్‌కు వెళ్తుంది. కమిషనర్‌కూడా గడుపు ఉంటుంది.ఆగడుపులోగా కమిషనర్‌కూడా పరిష్కరించకపోతే ఆపైన ఉన్నత అదికారుకు సమస్యపంపడం జరుగుతుంది. ఇలా ఒకసమస్య ముఖ్యమంత్రివరకూ వెళ్తుంది.సమస్యను పరిష్కరించకపోవడానకి సరైన కారణాన్ని సంబందిత ఆదికారి సిబ్బంది చూపించకలేకపోతే వారిపై చర్యలుతప్పువు.